VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd No. H/VJ/47

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు 7-50	రు. 8-10
3 నెలలకు	22-50	24-30
6 నెలలకు	44-00	47-60
సంవత్సరమునకు	88-00	95-20

ఆదివారంతో సహా దినపత్రిక 25 పైసలు

విశాలాంధ్ర

704554

నమ్మకమైన ఆయుర్వేద ఔషధములు
[illegible] నరముల బలవర్ధక టానిక్
[illegible] ఆరోగ్యమును వృద్ధిపరచును
మా స్టాకిస్టులుగా ఉండుట మీకిష్టమేనా

సంపుటి 25 సంచిక 84 | విజయవాడ 9—7—75 బుధవారం | 6 పేజీలు 25 పైసలు

దేశవ్యాపితంగా ఆర్.యస్.యస్ ఆనంద్‌మార్గ్ కార్యాలయాలపై దాడి

అమెరికా గుర్తులుగల తూటాలతోసహా మారణాయుధాల స్వాధీనం

న్యూఢిల్లీ, జూలై 8

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్.యస్.యస్.) ఉత్తర మండల ప్రధాన కార్యాలయంలో అమెరికా గుర్తులుగల తూటాలతో అనేక మారణాయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ఝండేవాలాన్ వద్దగల ఈ కార్యాలయంలో [illegible] 7 గంటలు [illegible] జరిగింది.

నిషేధం విధించిన వెంటనే ఆర్.యస్.యస్. ప్రధాన కార్యాలయంలో [illegible] ప్రారంభమైన సోదా నిన్న ముగిసిందని డిప్యూటీ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ పి. యస్. బిందర్ నిన్న అక్కడ విలేకరులకు తెలిపారు.

ఈ కార్యాలయం నుండి యింకా మూడు చిన్నకత్తులు, ఒక బాకు, 300 తూటాలు, పెద్ద మొత్తంలో యూనిఫారంలను పోలీసులు పట్టుకొన్నారు.

ఈ కార్యాలయానికి పోలీసు సీలు వేశారు. కార్యాలయం వద్ద పోలీసులు గస్తీ తిరుగుతున్నారు.

వివిధ ప్రాంతాలను తెలియచేసే కొన్ని [illegible] మ్యాప్‌లు, ఒక టేప్ రికార్డర్, సౌండ్ ప్రాజెక్టరు కూడ పట్టుకున్నారు. గాలింపు యింకా కొనసాగుతుంది.

నిషేధించబడిన యితర సంస్థల కార్యాలయాలను కూడ సోదా చేయటం కొనసాగుతుంది. ప్రస్తుత దశలో యితర కార్యాలయాల సోదా వివరాలను తెలపలేనని శ్రీ బిందర్ అన్నారు.

చండీఘర్‌లో

చండీఘర్‌లో పోలీసులు స్థానిక ఆనంద్ మార్గ్ కార్యాలయంపై దాడిచేసి మూడు పుర్రెలను స్వాధీనం చేసుకున్నారు.

పోలీసులు ఈ కార్యాలయంనుండి కొన్ని పేపర్లను, టేప్ రికార్డర్లను, ఆయుధాలను యితర డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు.

కర్నాటకలో ఆనంద్ మార్గ్ కార్యాలయంలో పుర్రెలు, కత్తులు

బెంగుళూరు, జూలై 8

దార్వార్‌లోని ఆనంద్ మార్గ్ కార్యా

(మిగతా 2 వ పేజీలో)

ఈజిప్ట్‌తో శాంతి ఒప్పందంపై చర్చల్లో పురోగతి

టెల్ అవీవ్, జూలై 7

ఈజిప్టుతో తాత్కాలిక శాంతి ఒప్పందం సాధించే దిశగా కొంత పురోగతి సాధించబడిందని ఇజ్రాయిల్ విదేశాంగశాఖ ప్రతినిధి నేడు తెలిపారు.

తుది ఒప్పందం కుదిరినట్లు బి బి సి. ప్రసారంచేసిన వార్తను ఆయన ఖండించారు.

మందకొడిగా సాగుతున్న కరీంనగర్ ప్రాజెక్టు

న్యూఢిల్లీ, జూలై 8

విజ్ఞానశాస్త్ర పరిశ్రమల పరిశోధన మండలి కరీంనగర్‌లో నిర్వహించే "ప్రజల చేరువకు విజ్ఞానశాస్త్ర" అనే ప్రాజెక్టు నెమ్మదిగా అభివృద్ధిని సాధిస్తున్నదని మండలి అధ్యక్షులు డాక్టర్ వై. నాయుడమ్మ యిక్కడ తెలిపారు.

ఆంధ్రప్రదేశ్‌లోని వెనుకబడిన జిల్లాల్లో 3 సంవత్సరాల క్రితం ప్రారంభమైన ఈ ప్రాజెక్టు ఇంతవరకు కరీంనగర్‌లో చెప్పుకోతగ్గ మార్పులు తేలేక పోయిందని ఒక ఇంటర్వ్యూలో ఆయన అన్నారు.

విజ్ఞాన శాస్త్ర పరిశ్రమల పరిశోధన మండలికి చెందిన ఆరు యూనిట్లు కరీంనగర్ జిల్లాలో పని చేస్తున్నాయని, ఇవి మండలి అనేక సంవత్సరాలుగా జరిపిన సాంకేతిక జ్ఞానాన్ని ప్రజలకందిస్తున్నాయని తెలిపారు.

ఈ ప్రాజెక్టుల మరొక సంవత్సరం వ్యవధి ఇవ్వబడుతుందని, ఈలోపల చెప్పుకోతగ్గ మార్పులు కరీంనగర్‌లో జరుగుతాయని ఆశిస్తున్నానని అన్నారు.

ఈ ప్రాజెక్టువల్ల పాదరక్షలు తయారుచేసే వ్యక్తి 5 రెట్లు ఎక్కువగా చేయగలుగుతున్నాడని, లోహపు [illegible] బదులుగా [illegible] మాగల కాలం తగ్గి 1½ శాతం ఎక్కువ బియ్యాన్ని మిల్లరు ఉత్పత్తి చేయగలుగుతున్నారని తెలిపారు.

కరీంనగర్‌లో ఒక గ్రామంలో గాలి యంత్రంతో ఉత్పత్తి అయిన విద్యుత్ ద్వారా టాంకులో నీరు నింపడం జరిగి, మొత్తం గ్రామ ప్రజలు ఆ నీరు వాడుకొనే అవకాశం ఏర్పడిందని తెలిపారు.

పాఠశాలలు, గృహాలు, వీటివరకు [illegible], రోడు ఇంకా ఈ ప్రాజెక్టు క్రిందకు రావాల్సివున్నాయి. జిల్లాకు సంబంధించిన పనుల సర్వే పూర్తి చేయబడి రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు సిఫార్సులు అందచేయబడ్డాయని తెలిపారు.

ఆశించిన విధంగా త్వరితగతిని అభివృద్ధిని సాధించలేకపోయామని చెబుతూ ఇటువంటి ప్రాజెక్టులకు శాస్త్రవేత్తలు, పట్టుదలతో కృషి చేయాల్సి వుంటుందని అన్నారు.

ఈ ప్రాజెక్టులో పనిచేస్తున్న శాస్త్రవేత్తలకు విజ్ఞానశాస్త్ర పరిశ్రమల పరిశోధనమండలి శాస్త్రజ్ఞులు పొందుతున్న సౌకర్యాలన్నీ ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు.

ఈ ప్రాజెక్టు పనిని వేగిరపరచడానికి పరిశోధకులు చేర్చుకోబడతారని ఆయన అన్నారు.

ఉద్యోగాల భర్తీపై ప్రభుత్వ ఆదేశాలు

హైద్రాబాద్, జూలై 8

రు. 500 లు అంతకన్నా తక్కువ వేతనం వున్న ఉద్యోగాలకు సంబంధించి అభ్యర్థులు లేరనే సర్టిఫికేట్ లభించేవరకు వార్తా పత్రికలలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగ పరిశ్రమలు అడ్వర్టయిజ్‌మెంట్లు చేయరాదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశించింది.

ఒక ఉద్యోగానికి నలుగురు అభ్యర్థులకు మించి పంపించరాదనే పరిమితినికూడా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన ఉత్తర్వులో విధించింది. అభ్యర్థులను సిఫార్సు చేసేటప్పుడు ఖచ్చితంగా నిర్ణీత [illegible] ఎంప్లాయిమెంట్ అధికారులను ప్రభుత్వం కోరింది. అభ్యర్థులను పంపించేటప్పుడు ఎంప్లాయిమెంట్ అధికారులు ప్రస్తుతం ఉపయోగిస్తున్న విచక్షణాధికారాన్నికూడా తొలగించారు.

ఉద్యోగాలిచ్చే సంస్థలు ఎంప్లాయిమెంట్ ఎక్ఛేంజ్‌ల నుండి అభ్యర్థులను కోరుతూనే పత్రికలలో ఉద్యోగాలకోసం ప్రకటనలు చేస్తున్నట్లు కనుగొనటం జరిగిందని ఉత్తర్వులో పేర్కొన్నారు. స్వల్పకాల ఖాళీలను పూర్తి చేసేందుకు అభ్యర్థులు కావాల్సి వచ్చినప్పుడు ఆయా ఎక్ఛేంజ్‌ల వద్ద వున్న అభ్యర్థుల జాబితాను సంప్రదించే పద్ధతిని రద్దు చేశారు.

కొందరు యజమానులు ఖాళీలను స్వల్పకాలమైనవాటిగా చూపిస్తూ తమ అభ్యర్థులు మాత్రమే ఇంటర్వ్యూలకు హాజరయ్యేంత వరకు ఆ వ్యవధిని పెంచుకున్నారని వచ్చిన అనేక ఫిర్యాదుల దృష్ట్యా యీ చర్య తీసుకున్నారు.

ఎక్ఛేంజ్ యిచ్చే ప్రతి కార్డుపైనా అభ్యర్థి ఫోటో వుండాలని ప్రభుత్వం కోరింది.

రాష్ట్ర రైతు సంఘం కార్యవర్గ సమావేశం హైద్రాబాద్‌లో జూలై 12న

హైద్రాబాదు, జూలై 8

రాష్ట్ర రైతుసంఘం కార్యవర్గ సమావేశం యీ నెల 12 వ తేదీ ఉదయం 9 గంటలకు హైద్రాబాదులో స్టేట్ బ్యాంకు ఆఫ్ హైద్రాబాదు వద్దనున్న సర్వాశా హాల్లో జరుగుతుంది.

సభ్యులందరు సకాలంలో తప్పకవచ్చేయవలసిందిగా ప్రధాన కార్యదర్శి శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు కోరారు.

ఎజెండా : అత్యవసర పరిస్థితులు, రైతు కర్తవ్యం, రైతు లోకం.

ప్రధాని అప్పీలు రికార్డులు సుప్రీమ్ కోర్టుకు అందజేత

న్యూఢిల్లీ, జూలై 8

అలహాబాద్ హైకోర్టు జూన్ 12 న యిచ్చిన తీర్పు, ఉత్తర్వులపై సుప్రీమ్ కోర్టులో ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి అప్పీలుకు సంబంధించిన రికార్డులనన్నింటినీ ఆమె న్యాయవాది నేడు సుప్రీమ్ కోర్టు రిజిస్ట్రీకి అందజేశారు.

రికార్డులన్నింటిని రికార్డు టైమ్‌లో పూర్తి చేయటం జరిగింది. నాలుగు సంపుటాలుగా మొత్తం 1,553 పేజీలు వున్నాయి.

సుప్రీంకోర్టు వెకేషన్ న్యాయమూర్తి శ్రీ కృష్ణయ్యర్ జూలై 10 లోగా రికార్డులను అందజేయాలని జూన్ 24 న ప్రధాని వేసిన అప్లికేషన్‌పై యిచ్చిన ఉత్తర్వులో పేర్కొన్నారు.

రాజ్‌నారాయణ్ చే క్రాస్ అప్పీల్ దాఖలు

ప్రధాని ఎన్నికల కేసుకు సంబంధించి శ్రీ రాజ్‌నారాయణ్ తరపున ఆయన న్యాయవాది నేడు సుప్రీంకోర్టులో క్రాస్ అప్పీలు దాఖలు చేశారు.

అలహాబాద్ హైకోర్టు తీర్పు తనకు వ్యతిరేకంగా నిర్ణయించబడ్డ అంశాలపై ఆయన ఈ అప్పీలు దాఖలు చేశారు.

ఎన్నికల ప్రచారంలో ఐ ఎ ఎఫ్ విమానాలు, హెలికాప్టర్ వాడకం ఆవుదూడ చిహ్నం, లంచగొండితనం మొదలైన ఆరోపణలను న్యాయమూర్తి శ్రీ సిన్హా తోసిపుచ్చారు. దీనిపై తిరిగి విచారణ జరపాలని క్రాస్ అప్పీల్‌లో కోరారు. ప్రధాని అప్పీలు రాజనారాయణ్ క్రాస్ అప్పీలు పైన సుప్రీమ్ కోర్టు ఒకేసారి జూలై 14 న విచారణకు తీసుకోవచ్చునని తెలుస్తున్నది.

త్వరలో కృష్ణానది జలాల ట్రిబ్యునల్ వివరణలు

బెంగుళూరు జూలై 7

కృష్ణానదీ జలాల ట్రిబ్యునల్ ఇంతకు ముందు యిచ్చిన తీర్పుపై అందుకు సంబంధించిన రాష్ట్రాలు అడిగిన వివరణలపై తుది నిర్ణయాన్ని ట్రిబ్యునల్ త్వరలో ప్రకటించనున్నట్లు తెలియవచ్చింది.

ఆ వివరణలపై వాదనలను ఇంతకు ముందే విన్న ట్రిబ్యునల్ తుది విచారణను జూలై 10, 11 తేదీలుగా నిర్ణయించింది. జూలై నెలాఖరుకు ట్రిబ్యునల్ తుది నిర్ణయము కేంద్రప్రభుత్వం ముందుకు రాగలదని మహారాష్ట్ర ప్రభుత్వం ఆశిస్తున్నది.

ఆ తరువాత గోదావరీ నదీ జలాలపై ట్రిబ్యునల్ విచారణ ప్రారంభిస్తుంది.

గోదావరి జలాలను కృష్ణానదిలోకి మళ్ళించే విషయమై కర్నాటక ఎక్కువ ప్రాధాన్యత నిస్తున్నది.

కృష్ణానదిలోకి గోదావరినది జలాల మళ్ళింపు విషయంలో సాంకేతికపరమైన అవకాశాలు ఇంతకు ముందే విచారణ జరిగాయి. ఈ మళ్ళింపు అవకాశాలపై గల నివేదికలో ఇందుకు మూడు స్థలాలను సూచించడం కూడా జరిగింది.

కృష్ణానదికి రెట్టింపుగావుండే 4 వేల క్యూసెక్కులు పైగా నీరు ప్రవహించే గోదావరిజలాలలో కొంతభాగమే ఇరిగేషన్‌కు వాడుకోవడం జరుగుతున్నది.

గోదావరినదీ జలాలను కృష్ణానదిలోకి మళ్ళించే పక్షంలో కర్నాటకలోని రైతులకు కృష్ణానది జలాల ట్రిబ్యునల్ కేటాయించిన 695 టి యం. సి ల నీరు వలన ఏర్పడిన అనిశ్చిత పరిస్థితి తొలగిపోగలదని వాదించడం జరుగుతున్నది.

బీహార్, అస్సాం రాష్ట్రాల్లో నదులన్నిటికీ ఉధృతంగా వరదలు

నిర్వాసితులైన లక్షలాది ప్రజల దీనావస్థ

న్యూఢిల్లీ జూలై 8

బీహార్, అస్సాంలలోని అన్ని నదులకు ఉధృతంగా వరదలొచ్చి వేలాది ఎకరాల పంటభూములు నీట మునగటంతో పాటు, వందలాది కుటుంబాలు నిర్వాసితులైనట్లు యిక్కడ అందిన సమాచారం తెలుపుతున్నది.

బీహార్‌లో గంగా, గోగ్రా కోసి, బుర్హి గండక్ నదులతో సహా పెద్ద నదులన్నీ తీవ్రంగా ప్రవహిస్తున్నాయి, కొన్ని ప్రమాదస్థాయిని కూడా దాటుతున్నట్లు పాట్నాకు చేరిన అధికార సమాచారం బట్టి తెలుస్తున్నది.

బక్సర్ వద్ద నిలకడగావున్న గంగానది ప్రవాహం రాష్ట్రంలోని యితర అన్ని పాయింట్లలో వరుసగా నాల్గవ రోజు తీవ్రంగా పెరిగింది. గోగ్రానది గంగ్పూర్ సివ్వాన్ వద్ద ప్రమాద స్థాయిని మించగా, దారేలి వద్ద ప్రమాద స్థాయికి 22 సెం మీ. తక్కువలో వుంది.

బుర్హి గండక్ నది అనేకచోట్ల ప్రమాద స్థాయిని మించి ప్రవహిస్తున్నది. అనేక చోట్ల ప్రవాహవేగం పెరిగిన కోసి బసువా వద్ద ప్రమాదస్థాయికి 40 సెం మీ తక్కువ

(మిగతా 2 వ పేజీలో)

గోదావరి వరదలకు ముందు జాగ్రత్త చర్యలు

ఖమ్మం జిల్లాలో

ఖమ్మం జూలై 7

ఈ సంవత్సరంలో వచ్చిన గోదావరి వరద సందర్భంగా ముందు జాగ్రత్త చర్యలు సహాయక కార్యక్రమాలు చేపట్టేందుకు ముసాయిదా పథకాన్ని రూపొందించడానికి గాను ఖమ్మంజిల్లా కలెక్టర్ పి. వి. ఆర్. కె. ప్రసాద్ జిల్లాలోని అధికారులు, అనధికారుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

అత్యవసర పరిస్థితి ఏర్పడిన పక్షంలో ప్రజల్ని తరలించేందుకు అవసరమైన పడవలు లాంచీలను సిద్ధంగా వుంచాలని, పరిస్థితిని ఎదుర్కొనేందుకు అవసరమైన ఆహారధాన్యాలు, మందులను నిల్వగా వుంచుకోవాలని నిర్ణయించారు.

కలెక్టరు అధ్యక్షులుగా జిల్లా వరదల సలహాకమిటీ ఏర్పడింది.

వాతావరణం

మద్రాసు జూలై 8

కోస్తా ఆంధ్రప్రదేశ్‌లో [illegible] పవనాలు తీవ్రంగా వీస్తున్నాయని యిక్కడి ప్రాంతీయ వాతావరణ పరిశోధనా కేంద్రం తెలియజేసింది. తెలంగాణా రాయలసీమల సమాచారం తెలియచేసు గత 24 గంటలలో బందరులో 3 సెంటీమీటర్లు, విశాఖపట్నంలో 2 సెంటీమీటర్లు వర్షం పడినట్లు రికార్డు అయినది.

వచ్చే గురువారం ఉదయంలోగా ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ తెలంగాణాలలో విస్తృతంగా వర్షాలుపడే అవకాశం వుందని తెలిసింది.

కోటి పాఠ్యగ్రంథాల ముద్రణకు కార్యక్రమం రాష్ట్రప్రభుత్వం చే

హైద్రాబాదు, జూలై 8

రానున్న విద్యా సంవత్సరం 75-76 కు గాను ఆంధ్రప్రదేశ్‌లో కోటి పాఠ్యగ్రంథాలను ముద్రించడానికి కార్యక్రమం చేపట్టారు. గత సంవత్సర పుస్తక కార్యక్రమానికి యిది సరాసరి 40 శాతం ఎక్కువ.

అప్పుడే రాష్ట్రంలోని పదకొండు ప్రాంతీయ అమ్మకపు డిపోలవద్ద 80 లక్షల పాఠ్యగ్రంథాలు అమ్మకానికి సిద్ధంగా వున్నాయి. అమ్మకాలు కూడా మొదలయ్యాయని యిక్కడ ముద్రణచేసిన ఒక అధికార ప్రకటన తెలియజేసింది.

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు అవసరమగు 20 లక్షల పుస్తకాలను దశలవారీగా ఆ యా డిపోలకు పంపుతారు. ప్రస్తుతం మొత్తం 189 శీర్షికల అమ్మకం పూర్తైనాయి. 75-76 సంవత్సరానికి గాను యింకా 15 శీర్షికల అమ్మకానికి విడుదలచేస్తారు.

వివిధ కేంద్రాలలో పుస్తకాల అమ్మకం, పంపిణీ, రవాణా సక్రమంగా జరిగే విధంగా పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తుంటారని ఆ ప్రకటన తెలియజేసింది.

ఎగుమతిదార్లకు ప్రధాని విజ్ఞప్తి

న్యూఢిల్లీ జూలై 8

లాభార్జన కంటే జాతీయ అవసరాలను ప్రధానంగా దృష్టిలో పెట్టుకోవాలని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ఎగుమతి దార్లకు నేడు విజ్ఞప్తి చేశారు.

భారత ఎగుమతిదార్ల సమాఖ్య ప్రతినిధివర్గం నేడు ప్రధాన మంత్రిని కలుసుకున్నది. ఎగుమతి వస్తువుల నాణ్యత, ధరలకు అధిక ప్రాధాన్యత యివ్వాలని ప్రధాని చెప్పారు. ఒకరిద్దరి నిర్లక్ష్యం మొత్తం ఎగుమతిదార్లకు చెడ్డ పేరు వస్తుందని అన్నారు.

సమాఖ్య ఆమోదించిన తీర్మానాన్ని ప్రతినిధివర్గం ప్రధానికి అందజేసింది. ఎగుమతులను సంవత్సరానికి అదనంగా 10 నుండి 12 శాతం పెంచటానికి కృషి చేయగలమని తీర్మానంలో వారు పేర్కొన్నారు, దీనివల్ల విదేశీ వాణిజ్యంలోగల రు 1130 కోట్ల లోటును పూడ్చవచ్చునని తెలిపారు.

ఎరువుల నూతన ధరల విధానం : కేంద్ర వ్యవసాయ శాఖ పరిశీలన

న్యూఢిల్లీ, జూలై 8

ఎరువుల నూతన ధరల విధానం ప్రస్తుతం కేంద్ర వ్యవసాయ, ఇరిగేషన్ మంత్రిత్వశాఖ పరిశీలనలో వున్నది.

ఎరువుల వినియోగంలో తగ్గుదలను అరికట్టేందుకు, వివిధ పంటలకు తగినంతగా ఎరువులు వేయటాన్ని ప్రోత్సహించేందుకు ఈ చర్య ఉద్దేశించబడింది. వ్యవసాయ ప్రయోగాల ఫలితాలకు అనుగుణంగా నూతన ఎరువుల ధరల విధానాన్ని రూపొందించాలని ఇటీవల వ్యవసాయ మంత్రిత్వశాఖకు సంబంధించి పరిశోధన, అభివృద్ధి సమన్వయ కమిటీ సూచించింది.

వివిధ రకాల ఎరువుల ధరల పెంపుదలలో ఒక క్రమపద్ధతంటూలేదు. నైట్రోజన్ లేక పొటాషియంలకన్న ఫాస్పేట్ ఎరువుల వ్యయం చాల ఎక్కువగా వున్నది.

ప్రస్తుతం ఒక కిలో నైట్రోజన్ ఖరీదు రు. 4 50 లు కాగా, ఒక కిలో ఫాస్పేట్ ఖరీదు రు. 6.80 వున్నది. డై అమ్మోనియం ఫాస్పేట్ కిలో ఖరీదు రు.5.20లువున్నది.

ఎరువులపై ఖర్చుచేసే ప్రతిరూపాయికి రెండు రూపాయలు వస్తేనే ఎరువుల వినియోగం గిట్టుబాటుగా వుంటుంది. ఈ అంచనా ప్రాతిపదికపై ప్రతి కిలో నైట్రోజన్ వినియోగించిన ప్రతి ఒక్కరికి, రు 9 ల పంట పండవలసి వుంటుంది. అంటే ఉత్పత్తి సుమారుగా గోధుమ అయితే 16 కిలోలు ధాన్యమయితే 18 కిలోలు ఎక్కువగా పండవలసివుంటుంది.

ఫాస్పేట్ ఉపయోగిస్తే 14 కిలోల గోధుమ లేక 17 కిలోల ధాన్యం ఎక్కువ దిగుబడి రావలసి వుంటుంది.

ఫాస్పేట్ వినియోగంవల మొత్తం మీద ఫలితాలు తక్కువగా వుంటున్నాయని పరిశోధనలు తెలియచేస్తున్నాయి. ఫాస్ఫరస్ తక్కువగా వున్న కర్నాటక, మధ్యప్రదేశ్ లలో ఫలితం మరింత తక్కువగా వుంటుంది.

ధరలలో వున్న యీ అసమానత ఫలితంగాను, ఫాస్పేట్ ఖరీదు ఎక్కువగా వుండటం మూలంగాను చాలమంది రైతులు ఫాస్పేట్ వినియోగాన్ని వదలివేశారు. రెండు, మూడు సీజన్ల వరకు ఫాస్పేట్ ఉపయోగించకపోయినట్లయితే నైట్రోజన్ వల్ల కూడ దిగుబడి తగ్గుతుంది. ఈ అసమానతలన్నింటిని సవరించేందుకు నూతన ధరల విధానం ప్రయత్నిస్తుంది.

ప్రముఖంగా భోజనాల రేట్లు కేంద్ర మంత్రిత్వశాఖ ఉత్తర్వు

న్యూఢిల్లీ, జూలై 8

ఫైవ్ స్టార్ హోటళ్ళు మినహా హోటళ్ళు, భోజనశాలలు భోజనం రేటును కూడా ప్రముఖంగా ప్రకటించాలని కేంద్ర పరిశ్రమల పౌర సరఫరాల మంత్రిత్వశాఖ నేడు ప్రకటించింది.

ఈ విషయమై తక్షణ ఉత్తర్వులు విడుదల చేయాల్సిందిగా మంత్రిత్వశాఖ అన్ని రాష్ట్రాలకు సూచించింది.

లక్ష అంతకు పైగా జనాభావున్న పట్టణాలలోని అన్ని హోటళ్ళకు, భోజనశాలలకు ఈ ఉత్తర్వు వర్తిస్తుంది.

పట్టణాలవారీగా వర్తింపజేయవలసిన రేట్ల వివరాలు ప్రకటించాల్సిందిగా కూడా రాష్ట్రప్రభుత్వాలను కోరటం జరిగింది.

ప్రకటించిన వస్తువులపై కంట్రోలు లేనప్పుడు వాటిపై గరిష్ట రేటు వుండరాదని, అయితే అవి మార్కెటు పరిస్థితుల కనుగుణంగా తగ్గించాలని కేంద్ర ఉత్తర్వు స్పష్టం చేసింది.

107 మంది స్మగ్లర్ల ఆస్తుల స్వాధీనానికి చర్యలు ప్రారంభం

కేంద్ర ఆర్థికశాఖ స్టేట్ మంత్రి వెల్లడి

కలకత్తా, జూలై 8

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ప్రకటించిన నూతన ఆర్థిక కార్యక్రమం అనంతర చర్యగా స్మగ్లింగ్ కార్యకలాపాల నిరోధానికి, యితర ఆర్థిక నేరాలను అరికట్టేందుకు తీవ్రమైన చర్యలు తీసుకుంటామని ఆర్థికశాఖ స్టేట్‌మంత్రి శ్రీ ప్రణాబ్‌కుమార్ ముఖర్జీ నేడిక్కడ తెలియజేశారు.

డిటెన్షన్ ఉత్తర్వులు జారీ చేయబడిన స్మగ్లర్లలో 243 మంది తప్పించుకు తిరుగుతున్నారని వీరిలో 107 మంది ఆస్తుల స్వాధీనానికి చర్యలు ప్రారంభమయ్యాయని చెప్పారు.

స్మగ్లింగ్ నిరోధక చర్యలను తీవ్రతరం చేయటం జరుగుతుందని ఈదిశగా స్మగ్లింగ్ కేంద్రాలైన దేశంలోని అనేక ప్రాంతాలలో త్వరలో ఉన్నతాధికారుల సమావేశాలను ఏర్పాటుచేస్తామని అన్నారు. కలకత్తా, బొంబాయి, మద్రాసు, అహమదాబాదు, కొచ్చిన్‌లలో ఈ సమావేశాలు జరుగగలవని అన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉన్నతాధికారుల సమావేశం జూలై 14, 15 తేదీలలో కలకత్తాలో జరుగుతుందని అన్నారు. ఆర్థిక నేరాలను అరికట్టేందుకు ఇప్పటికే అనేక చర్యలను [illegible] అన్నారు. వాస్తవంగా [illegible] చెప్పారు.

ఆఫ్ఘాన్ మంత్రితో జగ్జీవన్‌రాం చర్చలు

న్యూఢిల్లీ జూలై 8

ఆఫ్ఘనిస్థాన్‌లో బియ్యం యితర పంటల ఉత్పత్తిని అధికం చేసేందుకు తీసుకొనే చర్యలపై కేంద్ర వ్యవసాయ, నీటి పారుదల శాఖా మంత్రి శ్రీ జగ్జీవన్‌రాం నేడు [illegible] ఆహార వ్యవసాయ శాఖ మంత్రి [illegible] చర్చలు జరిపారు.

చర్చల సందర్భంలో యింకా కేంద్ర వ్యవసాయశాఖ స్టేట్ మంత్రి ఎ. పి. షిండే, ప్రణాళికా కమిషన్ సభ్యుడు (వ్యవసాయం) శ్రీ బి. శివరామన్ యితర రాష్ట్రప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

భారత ఉక్కుసంస్థ అధ్యక్షునితో సోవియట్ ప్రతినిధివర్గం చర్చలు

న్యూఢిల్లీ, జూలై 8

సోవియట్ ఆర్థిక వ్యవహారాల కమిటీ డిప్యూటీ ఛైర్మన్ ఎ. ఐ. అలిఖనోవ్ నాయకత్వాన సోవియట్ ప్రతినిధివర్గం నేడిక్కడ ఉక్కుశాఖ కార్యదర్శి, భారత ఉక్కుసంస్థ అధ్యక్షులు యం.ఎ. వాడూద ఖాన్‌తో ప్రాథమిక చర్చలు జరిపారు.

వారం రోజులపాటు వుండే ఈ ప్రతినిధివర్గం ఆర్థికవ్యవహారాలపై విస్తృత స్థాయిలో చర్చలు జరుపుతారు.

భిలాయ్ ఉక్కు కర్మాగార విస్తరణలో సోవియట్ యూనియన్ భారతదేశానికి సహకరిస్తున్నది. మొదట 4 మిలియన టన్నుల శక్తితో ప్రారంభమై క్రమంగా పది మిలియన్ల టన్నులకు పెరిగే బొకారో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణంలోకూడా వీరు సహకరిస్తున్నారు.

ఇంటా, బయటాగల ప్రతీఘాత శక్తుల మధ్య "బ్రహ్మముడి" తెంచేందుకు ప్రభుత్వ కృషి

బొంబాయి నుండి వెలువడే వారపత్రికకు యిచ్చిన ఇంటర్వ్యూలో ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, జూలై 8

భారతదేశం లోపలవున్న అభివృద్ధి నిరోధకులకు, వెలుపల వున్న [illegible] సంబంధాలను తెంచివేసేందుకు ప్రభుత్వం కృషిచేస్తుందని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి అన్నారు.

బొంబాయి వారపత్రిక కిచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ దేశభక్తిగల వ్యక్తులు అటువంటి సంబంధాలు వుండవని భావిస్తున్నాము. ఒకవేళ యటువంటివి వున్న పక్షంలో వాటిని తెంచివేసేందుకు చేతనైనంత చేయటం జరుగుతుంది అని ప్రకటించారు.

భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని మీరు అంతం చేశారని దేశంలోని అభివృద్ధి నిరోధకులు, విదేశాలలోని వారి మిత్రులు చేస్తున్న ప్రకటనలపై వ్యాఖ్యానించవలసిందిగా కోరగా భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని పటిష్టపరచటం చేసేందుకు వారు కృషి చేశారని తాను భావించటం లేదన్నారు. "ఈ రోజు మమ్మల్ని విమర్శిస్తున్నవారు లేక నిందిస్తున్న వారు 1971 లో యాహ్యాఖాన్‌ను బలపరిచిన వారే. అయితే వారిప్పుడు దానిని నిజమైన ప్రజాస్వామ్యమని అంటారని నేను భావించటం లేదు" అని చెప్పారు.

20 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని కొంతమంది ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయకుండా అమలు చేయవచ్చుననే వాదనను విలేకరి ఆమె దృష్టికి తీసుకురాగా, శ్రీమతి గాంధి యిలా అన్నారు:

"మంచిది. అవును, అయితే మన ప్రజాతంత్ర పద్ధతులకు స్వస్తిచెప్పి, ప్రత్యక్ష మార్గాల ద్వారా అధికారాన్ని హస్తగతం చేసుకునే కార్యక్రమానికి యీ ప్రతిపక్ష గ్రూపులన్నీ రూపకల్పన చేస్తున్నాయి. అహింస పట్ల విశ్వాసంగల వారు వారిలో కొందరున్నారు. అయితే దానిపట్ల విశ్వాసం లేనివారు కూడా వున్నారు. హింసను రెచ్చగొట్టటమే వారి ప్రయత్నం కాబట్టి ఎటువంటి సమస్య ఉత్పన్నం కాకుండా నివారించేందుకు ఇది అవసరం. వారెట్లైనా చేస్తే అది మంచి పరిస్థితిని సృష్టించదు. అందువల్ల ఇది శాంతిని కాపాడేందుకు ఎక్కువగా ఉద్దేశించబడింది."

ప్రశ్న : దానిని చాలాకాలం వుంచుతారా?

శ్రీమతి గాంధి : ఆ విషయాన్ని అసలు నేను చెప్పలేను.

[illegible] విధానం విఫలమైందని తాను చెప్పలేనని కూడా మరో ప్రశ్నకు సమాధానమిస్తూ చెప్పారు. అయితే యీ నాయకులలో ఒక రకమైన నిస్పృహ వాతావరణం ఆవరించి వున్నదని, అందుకే ఏ విధంగానైనా అధికారం హస్తగతం చేసుకోవాలనే అభిప్రాయంవచ్చిందన్నారు.

ప్రశ్న : ఈ పార్టీలను ఏమి చేయాలి.

సమాధానం : మరింత ప్రజాస్వామ్యయుతంగా పని చేయటం ఎలాగో చూడాలి. మన ప్రజాస్వామ్యం కొంత పట్టాలు తప్పినట్లు భావిస్తున్నాము. అంటే అతి స్వల్పమైన మైనారిటీ వర్గం మెజారిటీని అణగద్రొక్కాలని ప్రయత్నిస్తున్నది.

అత్యవసర పరిస్థితి ఎత్తివేసిన తర్వాత అటువంటి ధోరణులు ప్రబలకుండా నిరోధించేందుకు ఏమి చేస్తారని ప్రశ్నించగా "వారు ఉపయోగించుకునే పరిస్థితులను మనం ప్రయత్నించి నిరోధించాలి" అని అన్నారు.

ప్రభుత్వ సర్వీసులలోకి, యితర ప్రభుత్వరంగ సంస్థలలోకి ఆర్. యస్ యస్ చొరబాటు సమస్యను పరిశీలిస్తానని చెప్పారు.

ఖరీఫ్ సీజన్‌లో పంటల ఉత్పత్తి పెంపుకు చర్యలు

శ్రీ జగ్జీవన్‌రామ్ పిలుపు

న్యూఢిల్లీ, జూలై 8

రాబోవు ఖరీఫ్ సీజన్‌లో బియ్యం ఇతర పంటల ఉత్పత్తిని పెంపుచేసేందుకు అన్ని చర్యలు తీసుకోవలసిందిగా కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్ నేడు పిలుపిచ్చారు.

యు.పి. ముఖ్యమంత్రి శ్రీ బహుగుణ, ఒరిస్సా వ్యవసాయశాఖ మంత్రి శ్రీ లక్ష్మణ్ మల్లిక్‌లతో ఆయన విడివిడిగా చర్చలు జరిపారు. వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాలను అమలుపరుచుటలో కొంత పురోగతి వున్నప్పటికి ఉత్పత్తిని పెంపుచేసే మార్గాలను గురించి అన్ని రాష్ట్రాలు ఆలోచించాలని శ్రీ జగ్జీవన్‌రామ్ కోరారు.

ఖరీఫ్ సీజన్‌లో ఉత్పత్తిని పెంపుచేసేందుకు అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు లేదా వ్యవసాయశాఖ మంత్రులతో శ్రీ జగ్జీవన్‌రామ్ చర్చలు జరుపుతున్నారు. ఇందులో భాగంగానే నేటి చర్చలు ప్రారంభమయ్యాయి.

రేపు రాజస్థాన్, మహారాష్ట్ర ముఖ్యమంత్రులతో ఆయన చర్చలు జరుపుతారు.

నేటి చర్చలలో ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు శ్రీ పి.ఎన్. హక్సర్, పెట్రోలియం, రసాయనాలశాఖ మంత్రి శ్రీ కె.డి. మాలవియా, విద్యుత్ శాఖమంత్రి శ్రీ కె.సి. పంత్, పెట్రోలియం, రసాయనాలశాఖ సహాయమంత్రి శ్రీ కె. ఆర్. గణేష్, వ్యవసాయశాఖ సహాయమంత్రి శ్రీ ఎ. పి. షిండే పాల్గొన్నారు.

ఖరీఫ్ పంటలు ఇంతవరకు ప్రధానంగా వర్షాధారమైనవని, అదనపు ఇరిగేషన్ సౌకర్యాలు కల్పించటం ద్వారా పంటల విధానాన్ని మార్చివేయాలని ఆయనన్నారు.

కొన్ని దేశాలలోలాగ భారత్‌లో ఎక్కువ దిగుబడినిచ్చే వంగడాలు వున్నాయని, వీటిని [illegible] ఇంకా అభివృద్ధి పరచాలని ఆయన కోరారు.

విజయవాడలో నిషేధాజ్ఞల అమలు పొడిగింపు

విజయవాడ జూలై [illegible]

విజయవాడలో ప్రస్తుతం అమలులో వున్న నిషేధాజ్ఞలను జూలై 16 వరకు పొడిగిస్తూ [illegible] శ్రీ వి. రామచంద్రుడు నేడు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రదర్శనలు, సభలు నిర్వహించదలచినవారు ముందు అనుమతి పొందవలసివుంటుంది.

జిల్లా కలెక్టర్లకు ఆర్థిక అధికారాలు

కేరళ ప్రభుత్వం చర్య

తిరువనంతపురం జూలై [illegible]

రాష్ట్రంలో శాంతి భద్రతల [illegible] అత్యవసర పరిస్థితిలో జిల్లా కలెక్టరు అనుసరించవలసిన [illegible] ఆదేశాలను ఇచ్చింది.

జిల్లా కలెక్టరుకు వున్న అధికారాల ప్రకారం [illegible] ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమీనన్ తెలియజేశారు.

వేడుకగా జరిగిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో [illegible] అత్యవసర పరిస్థితి [illegible] సమావేశానికి పోలీసు ఉన్నతాధికారులు కూడా హాజరైనారు.

ప్రధాని ప్రకటించిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమంపై చర్చలు జరుపుతూ [illegible] కార్యక్రమం [illegible] సమావేశం [illegible]

ముఖ్యమంత్రి హెచ్చరిక

అత్యవసర పరిస్థితి ప్రకటన వ్యతిరేకంగా రాజకీయపార్టీలు [illegible] ప్రదర్శనలు చేస్తే [illegible] సహించబోమని ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమీనన్ హెచ్చరించారు.

కొన్ని రాజకీయ పార్టీలు ఆందోళన ప్రారంభించాలని పిలుపివ్వగా ప్రభుత్వానికి సహాయం అందించి [illegible] పరిస్థితి [illegible] అయినా [illegible]

కొద్దిమంది విద్యార్థులు తరగతులను బహిష్కరించడం జరిగితే, విద్యాసంస్థలను మూసివేయవలసిన అవసరం ఏర్పడుతుందని అవసరమైతే జిల్లా కలెక్టర్ల సహాయం తీసుకోవాల్సింది [illegible]

[illegible] ఆందోళన [illegible] కార్మికులు, వ్యాపారులు అందరు సహకరించాలని అచ్యుతమీనన్ విజ్ఞప్తి చేశారు.

భారత్ ఇంజనీరింగ్ వస్తువులకు గిరాకీ

న్యూఢిల్లీ, జూలై 7

ఆసియా [illegible] దేశాల్లో భారత్ ఇంజనీరింగ్ వస్తువులకు మంచి గిరాకీ ఉంది.

1973-74 [illegible] వివిధ దేశాలకు రు. 416 కోట్ల విలువగల ఇంజనీరింగ్ వస్తువులను ఎగుమతి చేసింది.

ఆగ్నేయాసియా, బంగ్లాదేశ్, మలేషియాలు భారత్‌నుంచి ఎక్కువగా కొనుగోలు చేస్తున్నాయి.

వినిమయ వస్తువుల పై దర్యాప్తు

గుత్త పెట్టుబడుల నిరోధక కమిషన్ చే

న్యూఢిల్లీ, జూలై 8

పేపర్ ఉత్పత్తులు, టాయిలెట్ వస్తువులు, కాస్మెటిక్స్, ఆటోమోబైల్ భాగాలు, వైర్లు, వైద్య సామగ్రి [illegible] ప్రాధాన్యత ప్రాతిపదికపై గుత్తపెట్టుబడుల నిరోధక కమిషన్ దర్యాప్తును ప్రారంభించింది.

కేంద్ర పరిశ్రమల సంబంధించి కమిషన్ సమర్పించిన పలు నివేదికలను, అవసరమైన చర్యలు తీసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

ఈ విషయాన్ని కంపెనీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీమతి సరోజినీ మహిషి తెలియజేశారు.

మహారాష్ట్ర మంత్రి పై నేరారోపణ త్రోసివేత

బొంబాయి జూలై 8

మహారాష్ట్ర భవనాల, కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ ఎ. ఆర్. అంతులే అధికార దుర్వినియోగం చేశారన్న నేరారోపణలో నిజంలేదని లోకాయుక్త శ్రీ ఎస్. పి. కొత్వాల్ కొట్టివేశారు.

ఇద్దరు శ్రీ అలీ యావర్ జంగ్‌కు సమర్పించిన 40 పేజీల అభిప్రాయాన్ని వారికి తెలిపి, మంత్రి ప్రవర్తన తటస్థంగానే వున్నదని, వైతికంగా కూడా సమర్థనీయంగా వున్నదని లోకాయుక్త పేర్కొన్నారు.

మెజారిటీ యూనియన్‌గా హెచ్.ఎం.టి. ఎంప్లాయీస్ అసోసియేషన్

బెంగుళూరు హెచ్.ఎం.టి. [illegible]

బెంగుళూరు జూలై 8

బెంగుళూరు హెచ్.ఎం.టి. కర్మాగారంలో రహస్య బాలెట్ పద్ధతి ద్వారా జరిగిన ఎన్నికలో మెజారిటీ యూనియన్‌గా హెచ్.ఎం.టి. ఎంప్లాయీస్ అసోసియేషన్‌కు ఓట్లు వేశారు.

ఎన్నికల అధికారిగా కర్నాటక ప్రభుత్వం నియమించిన లేబర్ కమీషనర్ శ్రీ సిద్ధయ్య పురాణిక్ ఈ ఎన్నికను నిర్వహించారు.

ఈ ఎన్నిక రహస్య బాలెట్ ద్వారా [illegible] కావటం ఇదే మొదటిసారి.

మొత్తం 4026 ఓట్లు పోలుకాగా, ఎన్నికైన అసోసియేషన్‌కు 2176 ఓట్లు హెచ్.ఎం.టి. కార్మిక సంఘ్‌కు 1415 ఓట్లు పోలైనాయి. 23 ఓట్లతో [illegible]

ప్రప్రథమంగా రైతుల సహకార సంఘం ఏర్పాటు

చిత్తూరు తాలూకాలో

తిరుపతి జూలై 7

చిత్తూరు తాలూకాలో రైతుల సహకార సంఘం ఏర్పాటు చేశారు. సహకార సంఘాల రిజిస్ట్రార్ కూడా దీనిని [illegible] రాష్ట్రంలో ఇటువంటి సహకార సంఘం ఏర్పాటు చేయడం ఇదే ప్రథమం.

భూస్వామ్య విలువైనటువంటి మెరుగుపర [illegible] సహకారం. నీటి పారుదల సౌకర్యాలు [illegible] విషయాలలో ఈ సంఘం [illegible] రైతులకు ఋణసౌకర్యం నిమిత్తం ఈ సంఘం వ్యవసాయ పరికరాలను కొనుగోలు చేస్తుంది.

తాడేపల్లిగూడెం డిప్యూటీ కమర్షియల్ టాక్సు ఆఫీసరుకు ఏడాది జైలుశిక్ష

హైదరాబాద్ జూలై 8

పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం డిప్యూటీ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ శ్రీ కె. వెంకటేశ్వరరావుకు అవినీతి నిరోధక చట్టం కింద హైదరాబాద్ ఎస్.పి.ఇ. స్పెషల్ జడ్జి శ్రీ కె. ఆర్. వ్యాయమూర్తి జూన్ 30న ఒక సంవత్సరం సాధారణ జైలుశిక్ష విధించారు.

తాడేపల్లిగూడెం న్యూ మోహన్ రైస్ మిల్లింగ్ పార్టనరు శ్రీ పి. హనుమంతరావు నుండి 200 రూపాయలు కోరి, అంగీకరించిన సందర్భంగా రాష్ట్ర అవినీతి నిరోధకశాఖ అధికారులు పట్టుకొని కేసు పెట్టారు.

రఘునాథరెడ్డిచే త్రైపాక్షిక సమావేశం

న్యూఢిల్లీ జూలై 7

నూతన పరిస్థితుల దృష్ట్యా పారిశ్రామిక శాంతి నిర్వహణ సమస్యపై చర్చలు జరిపేందుకు కేంద్ర కార్మికశాఖ మంత్రి శ్రీ రఘునాథరెడ్డి ఈ నెల 10న త్రైపాక్షిక సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నారు.

సమావేశానికి యజమానుల తరపున ఆలిండియా ఆర్గనైజేషన్ ఆఫ్ ఎంప్లాయర్స్, ఇండియన్ కాటన్ మిల్స్ ఫెడరేషన్, నేషనల్ టెక్స్‌టైల్ కార్పొరేషన్ ప్రతినిధులు హాజరవుతారు. కార్మికుల తరపున ఎ.ఐ.టి.యు.సి., ఐ.ఎన్.టి.యు.సి., హెచ్.ఎం.ఎస్. ప్రతినిధులు హాజరవుతారు.

కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ పాయ్, వాణిజ్యమంత్రి శ్రీ చటోపాధ్యాయ కూడా సమావేశానికి హాజరవుతారని తెలుస్తున్నది.

పౌరసరఫరాల శాఖకు ఉన్నత కమిటీ

న్యూఢిల్లీ జూలై [illegible]

అధిక వినిమయ వస్తువుల ఉత్పత్తిని సాధ్యమైనంత మేరకు పెంపుచేయుటకు వాటికి ధరలు తగ్గించడంలో పౌరసరఫరాల శాఖకు [illegible] సలహా కమిటీని నెలకొల్పాలని ప్రభుత్వం నిర్ణయించింది.

సంఘటిత రంగం, అధిక వినిమయం గల వస్తువుల ఉత్పత్తితో సంబంధంగల మంత్రిత్వశాఖల ప్రతినిధులు ఈ కమిటీలో వుంటారు.

కేంద్ర పరిశ్రమల శాఖ నరసింహా కార్యదర్శి [illegible] నేతృత్వం [illegible] మంత్రిత్వశాఖల ప్రతినిధులతో కూడిన పున్నతాధికార సమావేశంలో పై నిర్ణయం తీసుకోబడింది.

అత్యవసర వస్తువుల ఉత్పత్తిని పెంపుచేసి, వాటి పంపిణీని పటిష్ఠవంతం చేసేందుకు, ప్రత్యేకించి హాస్టళ్ళలో నివసించే విద్యార్థులకు [illegible] విద్యార్థులతోపాటు [illegible] సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవలసిందిగా కోరింది.

కలకత్తాలో గ్యాలరీ కూలి బాలుని మృతి

300 మందికి గాయాలు

కలకత్తా జూలై 7

నేటి సాయంత్రం మహమ్మడన్ స్పోర్టింగ్ గ్రౌండ్‌లోని ఆటస్థలం గ్యాలరీ కూలి 13 ఏళ్ళ బాలుడు మరణించాడు. మరో 300 మందికి గాయాలు తగిలాయి.

ఆటచూస్తున్న ప్రేక్షకుల సంతోషంతో [illegible] గ్యాలరీ కూలిందని తెలుస్తున్నది.

మందుల కొరత నివారణకు చర్యలు

న్యూఢిల్లీ జూలై 7

గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువ దేశంలోని అన్ని ప్రాంతాల్లోను మందుల కొరతను నివారించేందుకు పెట్రోలియం రసాయనాల మంత్రిత్వశాఖ చర్యలు తీసుకోవడం ప్రారంభించింది.

కొరతకు సంబంధించిన వివరాలను ప్రతి నెల వివేకరూపంలో కేంద్రానికి పంపవలసిందిగా రాష్ట్రాలలోని డ్రగ్ కంట్రోలర్లను ఆదేశించారు.

మందుల సరఫరా పరిస్థితిపై ప్రతినెలా ఢిల్లీలో ఉత్పత్తి యూనిట్ల ప్రతినిధులతో చర్చలు జరుపుతారు.

ఎక్కడైనా మందుల కొరత ఉన్నట్లు తెలియగానే డ్రగ్ కంట్రోలర్లు టెలిగ్రామ్ ద్వారా కేంద్ర మంత్రిత్వశాఖకు సమాచారం తెలియజేస్తారు. కేంద్ర మంత్రిత్వశాఖ వెంటనే తగు చర్యలు తీసుకుంటుంది.

పెట్రోలియం, రసాయనాల శాఖ మంత్రి శ్రీ [illegible] ఇటీవల [illegible] ప్రైవేటు రంగంలోని మందుల ఉత్పత్తిదారులతో చర్చలు జరిపారు. ఆయన ఈ సందర్భంగా ఏబిక్ [illegible] ఇండియన్ డ్రగ్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్ అధ్యక్షుల ప్రతినిధులతో చర్చించారు.

ప్రాణరక్షణ మందులను గ్రామీణ ప్రాంతాలకు తీసుకెళ్ళవలసిందిగా వారిని కోరారు.

గ్రామీణ ప్రాంతాలలో మందుల పంపిణీకి సహకార సంఘాలు, మార్కెటింగ్ ఫెడరేషన్ల వంటి సంస్థల ద్వారా వాటిని మౌలికంగా మార్చవలసిన అవసరం వున్నదని [illegible] చర్చలలో ప్రత్యేకంగా తన అభిప్రాయాన్ని వెల్లడించారు.

లారీప్రమాదంలో 6 గురు మృతి

[illegible] వద్ద

హైదరాబాద్ జూలై [illegible]

గుంటూరు-[illegible] రోడ్డులోని [illegible] గ్రామంవద్ద నిన్న జరిగిన లారీ ప్రమాదంలో ఆరుగురు మరణించారు. మరో ఎనిమిది మందికి గాయాలు తగిలాయి.

మరణించినవారిలో డ్రైవర్ కూడా వున్నాడు.

మొదట లారీ ఒక మనిషిని గుద్దుకున్నది. తర్వాత చెట్టుకు ఢీ కొని బోల్తాపడిందని తెలుస్తున్నది.

దాడి

(1వ పేజీ తరువాయి)

ఆయనుంచి రెండు పుస్తకాలు, రెండు కత్తులను స్వాధీనం చేసుకున్నారు. ఆర్.ఎస్.ఎస్. కార్యాలయం నుండి 100 లాఠీలు, 18 కత్తులు, నాలుగు బాంబులను పోలీసులు గత రెండు రోజుల దాడుల సందర్భంగా పట్టుకున్నారు.

రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలోగల నిషేధించబడిన సంస్థల కార్యాలయాలపై పోలీసులు దాడులు చేశారు. ఈ కార్యాలయాలను పోలీసులు సీల్ చేయటం కొనసాగుతున్నది.

కేరళ దాడులలో మారణాయుధాల స్వాధీనం

కేరళలోని కొట్టాయం, తిరువాన్కూర్, వెరుప్పాలలోని ఆర్.ఎస్.ఎస్. కార్యాలయాలపై పోలీసులు దాడిచేసి కత్తులు, ఈ దెబ్బతో కొన్ని మారణాయుధాలను స్వాధీనం చేసుకొన్నారు.

పవతలో చుట్టి రెండు పుర్రెలు

అహమ్మదాబాద్‌లో ఆనందమార్గ్ సాంఘిక కార్యాలయంలో పెట్టెలో చుట్టివున్న రెండు పుర్రెలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

అస్సాంలో

అస్సాంలోని గోల్పారా జిల్లా బొంగాయిగాన్ వద్దగల ఆనందమార్గ్ స్కూలులోని విద్యార్థుల అవసరాల ఇంటినుండి నాలుగు పుర్రెలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

జమ్మూలో

నిషేధించబడిన ఆనందమార్గ్ అమ్మూ కార్యాలయం నుండి ఎమ్మెల్యే రెండు పుర్రెలను స్వాధీనం చేసుకోవటం జరిగింది.

యు.పి.లో

ఉత్తరప్రదేశ్‌లో పోలీసులు ఆర్.ఎస్.ఎస్., ఆనందమార్గ్, జమాయత్-ఇ-ఇస్లామి కార్యాలయాలపై నిన్న దాడి చేసి రికార్డులను స్వాధీనం చేసుకున్నారు.

వీరి కార్యాలయాలకు పోలీసులు సీల్ కూడా వేశారు.

హిమాచల్ ప్రదేశ్

హిమాచల్‌ప్రదేశ్‌లో ఆనందమార్గ్ నిర్వహిస్తున్న ప్రాథమిక పాఠశాల ఆవరణ నుండి 10 పుర్రెలు, అటు ఈ పెట్టెలను పోలీసులు నిన్న స్వాధీనం చేసుకున్నారని అధికార ప్రతినిధి తెలియజేశారు.

ఇందుకు సంబంధించి ముగ్గురు ఆనంద్ మార్గ్ టీచర్లను అరెస్టు చేశారు. పాఠశాల - పోలీసులు సీలు వేశారు.

యోవత్మాల్‌లో సోదా

మహారాష్ట్రలోని యోవత్మాల్ జిల్లాలోని అనేక ప్రాంతాలలో నిషేధించబడిన ఆర్.ఎస్.ఎస్., జమాయత్-ఎ-ఇస్లామీ కార్యాలయాలపై పోలీసులు దాడిచేసి సీలు వేశారు.

ఈ సోదాల సందర్భంగా ఆ సంస్థల సాహిత్యం, వస్తువులు, లాఠీలు కత్తులు దొరకగా వీటిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

బొంబాయిలో 8 పుర్రెలు

ఉత్తర బొంబాయిలోని ఆనంద్ మార్గ్ కార్యాలయంపై దాడుల సందర్భంగా పోలీసులు 8 పుర్రెలను స్వాధీనం చేసుకొన్నారు.

ఈ పుర్రెలను మంత్రతంత్రాలకు ఉపయోగించి వుండవచ్చునని పోలీసులు అనుమానిస్తున్నారు.

బుక్ బ్యాంకులకు రు. 50 లక్షలు

న్యూఢిల్లీ జూలై 8

ప్రస్తుత సంవత్సరం బుక్ బ్యాంకుల నిర్వహణకు రు. 50 లక్షలను యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్ కేటాయిస్తుంది.

ఈ పథకం క్రింద విద్య సంవత్సరం కాలంలో అప్పుపై విద్యార్థులు పుస్తకాలు పొందేందుకు కాలేజీలలో బుక్ బ్యాంకులు అవకాశం కల్పిస్తాయి.

ఈ పథకంలో కనీసం 40 శాతం పాఠ్యగ్రంథాల కొనుగోలుకై ఉద్దేశించబడింది.

1974 నుండి 804 కళాశాలలు యూనివర్సిటీ నుండి ఈ [illegible] లాభం పొందాయి.

చేపల ఎగుమతికి ప్రత్యేక చర్యలు

మంత్రి శ్రీ మునిస్వామి వివరణ

కర్నూలు జూలై 8

కలకత్తాలో ఆంధ్ర చేపలకు మంచి గిరాకీవున్నదృష్ట్యా హైదరాబాద్ వరంగల్, గుడివాడ, విజయవాడ, ఏలూరు, రాజమండ్రి నుండి చేపల ఎగుమతికి ప్రత్యేక చర్యలు తీసుకొనబడినవని ఆంధ్రప్రదేశ్ పశుసంవర్ధక మంత్రి శ్రీ డి. మునిస్వామి నిన్న ఇక్కడ తెలియజేశారు.

చేపల ఎగుమతి మార్కెటింగ్ కార్యక్రమాలను విస్తృతం చేసేందుకై ఫిషరీస్ కార్పొరేషన్ హైదరాబాద్‌లో సెంటర్ కేంద్రాన్ని ఏర్పాటుచేసినట్లు ఆయన వ్యక్తం కలిగారికి చెప్పారు.

మత్స్యకారులకు కావలసిన వలలు [illegible] తయారీ యూనిట్ కాకినాడలో ప్రారంభించబడినట్లు ఆయన తెలిపారు.

రెండు మెస్సర్స్ ట్రాలర్ల నిమిత్తం కార్పొరేషన్ ఆర్డరు ఇచ్చినట్లు ఆయన చెప్పారు.

వ్యాపారంలో అవకతవకలు అరికట్టేందుకు శాసనం

ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు శ్రీ పాయ్ వెల్లడి

న్యూఢిల్లీ, జూలై 7

వినిమయదారుల ప్రయోజనాలను రక్షించేందుకు వ్యాపారంలో జరుగుతున్న అవకతవకలను అరికట్టేందుకు ఒక శాసనాన్ని తీసుకువచ్చే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

ఢిల్లీ ఆల్ ఇండియా రేడియో ఇంటర్వ్యూలో కేంద్ర పరిశ్రమలు, పౌరసరఫరాలశాఖ మంత్రి శ్రీ టి.ఎ. పాయ్ పూర్వప్రాయంగా పై విషయం తెలిపారు. అత్యవసర వస్తువులతోపాటు అత్యవసరమైన వస్తువుల పరిస్థితి [illegible] అన్నివర్గాల వారి పాత్ర వుంటుందన్నారు.

న్యాయమైన లాభాలతో సంతృప్తి పడటాన్ని వ్యాపారులు నేర్చుకోవాలని, వినిమయదారులను పిప్పి పిప్పి చేయకూడదని ఆయన అన్నారు.

వినిమయదారులు ఊపిరి పీల్చే వాతావరణాన్ని వ్యాపారులు కల్పించాలన్నారు.

"అందరికి అత్యవసర వస్తువులు" అనే అంశంపై జరిగిన చర్చలో పాల్గొంటూ శ్రీ పాయ్ కొరత వస్తువులు ఎగ్గొడుతున్న వ్యాపారస్తులను అత్యంత చౌకబారు పంపిణీ వ్యవస్థ ఈ దేశంలో వుందన్నారు.

ప్రభుత్వ పంపిణీ వ్యవస్థను రద్దు చేయకూడదు. వస్తువులు విరివిగా వున్నప్పుడు దీనిని ప్రవేశపెట్టాలి. వస్తువులు దొరకనప్పుడు ఎంపిక చేసే వ్యవస్థ ఉండాలి. ఆయా వస్తువులను ప్రైవేట్ లేదా ప్రభుత్వ పంపిణీ వ్యవస్థ ఆయా పంపిణీ వ్యవస్థల ద్వారా అందుబాటులో వుండాలని ఆయన అన్నారు.

ప్రభుత్వం [illegible] ప్రకటించిన ఆర్థిక కార్యక్రమాల వరకు అడుగుల అభివృద్ధితో దోపిడీ దారులకు చోటు వుండదు. మిత్రులారా, అధిక ధరలను పెరగకుండా చేయాలని అన్నారు.

మంచినీటి బావిలో పడి ఇద్దరు స్త్రీల మృతి

మరొకరి పరిస్థితి ప్రమాదం

ఖమ్మం, జూలై 8

ఖమ్మం తాలూకా కొణిజర్ల గ్రామంలో మంచినీటి కోసం వెళ్ళి, నలుగురు స్త్రీలు బావిలో నీళ్ళు తోడుతుండగా బావి పైన వున్న బండ విరిగినందున బావిలో పడి ఇద్దరు స్త్రీలు బావిలోనే మృతిచెందారు. మిగతా ఇద్దరిలో ఒకరి పరిస్థితి ప్రమాదకరంగా వున్నది.

ఈ గ్రామంలో మంచినీటి కరువువల్ల గ్రామంలో వున్న బావులన్నీ ఎండిపోయిన ఫలితంగా ఆ గ్రామంలో వున్న శ్రీ బొడ్డ పెద్దిరెడ్డయ్య ఇంటి వున్న ఒక పాత బావిలో వున్న కొద్దిపాటి నీళ్ళకోసం ప్రజలు ఎగబడి నడుస్తూ ఒకేసారి నీళ్ళు తోడుతుండటంవల్లనే ఈ దుర్ఘటన సంభవించిందని చెప్పుకుంటున్నారు.

బొగ్గుగనిలో కార్మికుడి మృతి

గోదావరిఖని, జూలై 7

సింగరేణి బొగ్గుగనిలో రెండవ ఇంక్లైన్ ప్రాంతంలో పనిచేస్తున్న కోల్ ఫిల్లర్ మోటుగుమల్లయ్య 60 అడుగుల ఎత్తునుండి బొగ్గు కూలి నిన్న మరణించాడు. అయిదుగురు రింటాల మజ్దూర్ [illegible] వేముల నారాయణ, కె. వీరాస్వామి, ఎస్. పొంటి [illegible] రావుల గాయపడ్డారు.

ప్రమాదం జరిగిన ప్రదేశానికి మేనేజింగ్ డైరెక్టరు, చైర్మన్ శ్రీ రామన్ అచ్చి చూశారు.

మల్లయ్య కుటుంబానికి తక్షణ సహాయం క్రింద 500 రూపాయలు ప్రకటించారు.

ఇది ఈ బొగ్గుగనిలో గత రెండు నెలల కాలంలో జరిగిన రెండవ ప్రమాదం.

ఆహార ధాన్యాల రవాణా స్మగ్లరు 9 మంది అరెస్టు

—నిజామాబాద్‌లో

నిజామాబాదు జూలై 8

ఆహార ధాన్యాల దొంగరవాణాచేసిన 9 మంది ప్రముఖ స్మగ్లర్లను నిజామాబాద్‌లో అంతర్గత భద్రతా చట్టం క్రింద అరెస్టు చేసినట్లు జిల్లా కలెక్టరు శ్రీ బి. కె. పెంటయ్య తెలిపారు.

అరెస్టు చేయబడినవారు ఆంధ్రప్రదేశ్ నుండి మహారాష్ట్రకు ఆహార ధాన్యాలు దొంగరవాణా చేస్తున్నట్లు ఆయన మొన్న ఇక్కడ చెప్పారు.

జిల్లాలో ఆహార ధాన్యాల ధరలు 20 నుండి 30 శాతానికి పడిపోయినట్లు ఆయన తెలియజేశారు.

ఒక లక్ష 20 వేల ఎకరాలకు నీటి సరఫరా

మంత్రి కృష్ణమూర్తి నాయుడు వెల్లడి

కాకినాడ, జూలై [illegible]

ఆర్థికాభివృద్ధికి ప్రధాన మంత్రి ప్రకటించిన నూతన కార్యక్రమం దృష్ట్యా రాష్ట్రంలో 4 పెద్ద ప్రాజెక్టుల క్రింద అదనంగా ఒకలక్ష 20 వేల హెక్టార్లకు నీటిపసరా కల్పించటం జరుగుతుందని నీటి పారుదల శాఖ మంత్రి శ్రీ బి. కృష్ణమూర్తి నాయుడు నేడిక్కడ విలేకరులకు చెప్పారు.

కేంద్రం ఆదేశాలను పురస్కరించుకొని నాగార్జునసాగర్, పోచంపాడు, వంశధార, తుంగభద్ర ప్రాజెక్టుల క్రింద వున్న భూములకు ఈ అదనపు నీటిపారుదల సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని చెప్పారు.

మొత్తం యంత్రాంగాన్ని ఇందుకు సన్నద్ధం చేయటం జరిగిందని కేంద్రం కేటాయింపులకు దుని చూస్తున్నామని ఆయన అన్నారు.

ఈ నూతన కార్యక్రమంలో భాగంగా దేశంలో 50 లక్షల హెక్టార్ల భూమిని సాగుచేయాలని జూలై ఒకటవ తేదీన ప్రధానమంత్రి పిలుపు ఇచ్చారని ఆయన తెలిపారు.

ఈ సంవత్సరమే ఈ పనిని చేపట్టాలని చీఫ్ ఇంజనీర్లకు ఆదేశాలు యిచ్చామని ఆయన తెలిపారు.

మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులను చేపట్టడంలో ఎలాంటి ఇబ్బంది వుండబోదని, షెడ్యూల్ ప్రకారం క్రింద ఆ ప్రాజెక్టులు పూర్తి సమకూర్చబడతాయని ఆయన అన్నారు.

కర్నూలు జిల్లాలోని వరదరాజస్వామి ప్రాజెక్టు ఈ నెలలో ప్రారంభం జరుగుతుందని, ఆదిలాబాద్ జిల్లాలోని సత్నాల ప్రాజెక్టు ఖమ్మం జిల్లాలోని తల్లిపేరు ప్రాజెక్టు కూడా చేపట్టబడతాయని అన్నారు.

కృష్ణానదిపై మహబూబ్‌నగర్ జిల్లాలో జూరాల ప్రాజెక్టుకు సంబంధించిన పరిశీలన కొనసాగుతున్నదని కూడా తెలిపారు.

పాం ట్రక్కుతో గూడ్సు ఢీ

4 గురు మృతి

బరోడా, జూలై 8

ఇక్కడకు 20 కిలోమీటర్లలో పశ్చిమ రైల్వేలోని దాహోద్, బేతపరి స్టేషన్ల మధ్య కాపలాలేని ఒక రైల్వే క్రాసింగ్ వద్ద ఒక గూడ్సు రైలు ఒక పాత ట్రక్కును ఎటువంటి ఉపయుక్తం ఢీకొనగా అక్కడికక్కడే 4 గురు మృతి చెందినట్లు మరో 4 గురు గాయపడినట్లు రైల్వే పోలీసువర్గాలు తెలిపాయి.

ఉత్పత్తి పెంపుకు తోడ్పడే పారిశ్రామిక వాతావరణం

పరిశ్రమాధిపతులకు ప్రధాని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూలై 7

కార్మికులు యాజమాన్యం పరస్పరం సహకరించుకొని ఉత్పత్తి పెంపు చేసేందుకు అనుకూలమైన పారిశ్రామిక వాతావరణాన్ని నెలకొల్పవలసిందిగా పారిశ్రామిక వేత్తలను నేడు ప్రధాని శ్రీమతి గాంధీ కోరారు.

పారిశ్రామిక వేత్తల సంస్థలైన ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ, అసోసియేషన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్, ఆలిండియా మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో శ్రీమతి గాంధీ నేడు 90 నిమిషాల పాటు చర్చలు జరిపారు.

పరిశ్రమలు ఎదుర్కొంటున్న న్యాయమైన ఇబ్బందులను ప్రభుత్వం పరిశీలించగలదని హామీఇస్తూ శ్రీమతి గాంధీ ఉత్పత్తి పెంపుకు ఏర్పాటుచేయగలిగినవారిపై ఆశించినట్లు తీసుకునేందుకు ప్రభుత్వం వెనుకాడబోదని అన్నారు.

లాకౌట్లు, లే ఆఫ్‌లు, రిట్రెంచ్‌మెంటులు పూనుకోవద్దని శ్రీమతి గాంధీ పారిశ్రామిక వేత్తలను కోరారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించవలసిందిగా కోరారు.

వివాదాస్పదమైన మేళ్ళ్కొని త్వరితంగాని ముందుకు పోయేందుకు అత్యవసర పరిస్థితి వల్ల కలిగిన అవకాశాలను వినియోగించుకోవాలి. అత్యవసర పరిస్థితి వుంటే ప్రతి కార్యక్రమము మామూలుగా వుంటుందని కాదు. అత్యవసర పరిస్థితి అంటే అత్యవసర భావంతో ప్రతి కార్యక్రమాన్ని మెరుగు పరిచేందుకు సాధ్యమైనదంతా చేయుటమే అని ఆమె అన్నారు.

అమెరికా నౌకాదళాధికారి తిరస్కృతి

లండన్ జూలై 7

రాజకీయ హంతకులను తయారుచేసిన వివిధ దేశాల్లో తను రాయబార కార్యాలయాల వారిని పంపుతున్నారని వచ్చిన వార్తను అమెరికా నౌకాదళాధికారి తిరస్కరించారు.

అమెరికా నౌకాదళం రాజకీయ హంతకులకు శిక్షణ ఇస్తున్నట్లు నేపుల్స్‌లోని అమెరికా నౌకాదళానికి చెందిన మానసిక శాస్త్రవేత్త థామస్ నాడెట్ లండన్ టైమ్స్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పిన విషయం సారాంశం తెలిసిందే.

నేపుల్స్‌లోని ఆ శాస్త్రవేత్తను లక్షణమే లండన్ రావలసిందిగా అమెరికా నౌకాదళ అధికారి శాఖ ఆదేశించారు. ఆయన ఇచ్చిన ఇంటర్వ్యూ లండన్ సండే టైమ్స్‌లో అచ్చయింది.

వర్షాలు

(1వ పేజీ తరువాయి)

లోనే వుంది.

అస్సాంలో

అస్సాంలోని లఖింపూర్ జిల్లా ధేమాజీ సబ్ డివిజన్ అనేక ప్రాంతాలు మెరుపు వరదలు తాకిడికి గురయ్యాయి. అనేక ప్రాంతాలలో రెండు నదులు అనేకచోట్ల పొంగి పొర్లి ప్రవహిస్తున్న కారణంగా ఏటి మునిగినట్లు నిన్న గౌహతికి అందిన అధికార సమాచారంవల్ల తెలుస్తున్నది.

సుబన్‌సిరి నది ఉధృతంగా ప్రవహించి రక్షితంగా కట్టలు తెంచుకొని ఆ ప్రాంతాన్ని ముంచెత్తింది. ప్రజలు ఎత్తైన ప్రాంతాలకు చేరుకున్నారు.

ఇంతవరకు ధేమాజీ సబ్ డివిజన్‌లో 66 గ్రామాలలో వెదికి 11 వేల మందికి పైగా వరదబాధితులయ్యారు. కరెంట్ స్తంభాలు పడిపోయి దిబ్రూగఢ్ వద్ద 2500 ఎకరాల పంటపొలాలను బ్రహ్మపుత్ర ముంచెత్తింది.

ముంపు గ్రామాలలో జిల్లా అధికారులు సహాయకార్యక్రమాలను చేపట్టారు.

ఈశాన్య ప్రాంతాలలోని తేయాకుతోటల కార్మికులకు [illegible] వేతనం అందలేదు. ఏ దుర్ఘటనలోను ప్రాణనష్టం జరుగలేదు. వంతెన కొట్టుకుపోయింది.

ధేమాజీ సబ్ డివిజన్‌లో అన్ని నదులు ప్రమాదస్థాయిని మించి ప్రవహిస్తున్నాయి. ఈ సబ్ డివిజన్‌కోటి మార్గాలు రోడ్డుమీద కమ్యూనికేషన్లు రద్దు చేయబడ్డాయి. నాగాలాండ్ గ్రామానికి వెంటనే సహాయం అందలేదు. గౌహతి బ్రహ్మపుత్ర డి. బూగర్ వద్ద ప్రమాదస్థాయిని మించి, జోర్హాట్ సమీపంలో నీమాటిఘాట్ వద్ద తీవ్రంగా ప్రవహిస్తున్నది.

అరుణాచల ప్రదేశ్‌లో తేంగాపాని నదికూడా తోలా వద్ద వేగంగా ప్రవహిస్తున్నది. నియాంగ్ కూడా వేగాన్నందుకున్నది.

ఎన్నోర్ థర్మల్ స్టేషన్‌లో ఉత్పత్తి

మద్రాసు జూలై 7

ఇక్కడకు దగ్గరలో 110 మెగావాట్ల శక్తితో అంతరవిద్యుత్ కేంద్రమైన ఎన్నోర్ థర్మల్ స్టేషన్ ఉత్పత్తిని ప్రారంభించినట్లు తమిళనాడు విద్యుచ్ఛక్తి బోర్డు అధ్యక్షుడు యం. జి. రాజారామ్ నేడు విలేకరులతో అన్నారు.

ఈ స్టేషన్ ప్రారంభోత్పత్తి శక్తి క్రమంగా 450 మెగావాట్లకు పెరుగుతుంది.

లారీలకు జాతీయ పర్మిట్

విజయవాడ, జూలై 8

దేశవ్యాప్తంగా ఏ రాష్ట్రంలోనైనా తిరగటానికి వీలుగా లారీలకు ఒకే జాతీయ పర్మిట్ ఇవ్వాలని కేంద్రం యోచిస్తున్నదని వారంరోజులలో ఒక కార్యక్రమం రానున్నదని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడిక్కడ ప్రకటించారు.

లారీ కంపెనీకి చెందిన నెక్స్ ఫార్వర్డ్ కంటైనర్ల ప్రారంభోత్సవ ఆయన విడుదల చేశారు. తర్వాత శ్రీ వాడి శేషగిరిరావు సన్స్ కార్యాలయంలో జరిగిన సభలో శ్రీ ఎ. బి. రాజు అధ్యక్షత వహించారు. మేనేజింగ్ డైరెక్టరు శ్రీ వాడి రామకృష్ణ స్వాగతం చెప్పారు. లారీ యజమానుల తరఫున శ్రీ పి. కేశవరావు ప్రసంగించారు.

ఇన్నర్‌వీల్ క్లబ్బులో

విద్యావసర వస్తువుల పంపిణీలో మహిళా సంస్థల సహకారాన్ని తీసుకొనాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు స్థానిక ఇన్నర్ వీల్ క్లబ్‌లో ప్రసంగిస్తూ చెప్పారు.

విజయవాడను అందంగా తీర్చటానికి ప్రభుత్వం కార్యక్రమాలు చేపట్టిందని సేవా సంస్థలు ఇందుకు సహకరించాలని కోరారు.

పదవీ విరమణ చేసిన క్లబ్ అధ్యక్షురాలు శ్రీమతి హెచ్. టి. రాధామురళీధర్ క్లబ్ నిర్వహించిన కార్యక్రమాలను తెలిపారు. కార్యదర్శి శ్రీమతి సూశరత్నం నివేదిక సమర్పించారు. ఈ సంవత్సరం పాఠశాలలో విలువ మంచినీటి వసతి కల్పించదలచినట్లు క్లబ్ నూతన అధ్యక్షురాలు శ్రీమతి కామేశ్వరి శంకర్ వెల్లడించారు.

గుంటూరు జిల్లాలో పాఠశాల భవనం ప్రారంభం

గుంటూరుపల్లిలో శ్రీ రామకృష్ణ సరస్వతి విలయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి నేడు ప్రారంభోత్సవం చేశారు.

నూతన భవనాన్ని రు. 170 వేలఖర్చుతో నిర్మించనున్నట్లు, రు. 149 వేలు విరాళంగా వచ్చాయని స్కూలు కమిటీ అధ్యక్షుడు శ్రీ చేమకూరి కొండయ్య తెలిపారు. శ్రీ పిన్నమనేని వెంకటసుబ్బయ్య ప్రసంగించారు. విద్యాభివృద్ధిని గురించి ఈ సమావేశం చర్చించింది.

హరిజన బాలిక దారుణహత్య

నెల్లూరు జిల్లాలో అగ్రవర్ణాలు సాగిస్తున్న హింసాకాండ

నెల్లూరు జూలై 8

— నెల్లూరు జిల్లాలో హరిజనులపై ఆధిపత్య వర్గాలు సాగిస్తున్న దారుణ హింసాకాండకు మరొక హరిజన బాలిక దారుణ హత్యతో మరింత భయానక పరిస్థితి నెలకొంది.

ఈ నెల 8వ తేదీన నారిపోగు చెంచమ్మ అనే యీ హరిజన బాలిక [illegible] కార్యక్రమంలో పాల్గొని మంచినీళ్ళకుగాను అగ్రవర్ణాలవారు అతనిని బెదిరించి, కత్తులు, కర్రలతో గుమిగూడి ఆందరూ చూస్తుండగా అతిదారుణంగా కొట్టి హింసించారు. తరవాత ఆ శవాన్ని ఎత్తుకుని వెడిసిన హరిజన పాలెంలో పడవేసి వెళ్ళారు. ఈ దారుణం జరుగుతుండగా హరిజనులు అందరు కదలకుండా [illegible] అంటూ రేకెత్తించారు.

అదే చెంచయ్య అనుకుని సీగిలం చిన్నయ్య అనే హరిజనుడుని కర్రలతో చేతులు విరిచి వేశారు. ప్రస్తుతం అతను జిల్లా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు.

ఈ విషయం తెలిసిన వెంటనే పోలీసులు హుటాహుటిన హత్యా స్థలానికి వెళ్ళి శవాన్ని జిల్లా హాస్పిటల్‌కు చేర్చి శవపరీక్ష చేయించారు.

హరిజనులు యీ భయానక పరిస్థితికి ప్రాణాలు పిడికిట్లో పెట్టుకొని బిక్కు బిక్కుమంటున్నారు.

కొత్త రూపాయి నాణెం

న్యూఢిల్లీ జూలై 8

రిజర్వు బ్యాంక్ ఆగస్టు 1వ తేదీ నుండి కొత్త రూపాయి నాణాన్ని విడుదల చేయనున్నది. రాగి, నికెల్‌తో తయారు చేసిన యీ నాణాలను కొత్తగా రెప్పీ నాణాలను విడుదలచేసే రిజర్వు బ్యాంకు ఆఫీసులు విడుదల చేస్తాయి. తరువాత రిజర్వు బ్యాంకు అన్ని ఏజన్సీలు, ప్రభుత్వ ట్రెజరీలు విడుదల చేస్తాయి.

గుండ్రంగావుండే ఈ నాణెం 28 మిల్లీమీటర్ల వ్యాసం కలిగివుంటుంది. చుట్టు 400 నొక్కులు వుంటాయి. 8 గ్రాముల బరువుగల ఈ నాణెంలో 75 శాతం రాగి, 25 శాతం నికెల్ వుంటుంది.

దేశంలో మరిన్ని "మండీ"ల ఏర్పాటు

న్యూఢిల్లీ, జూలై 8

రైతులు తమకు చేరువలో వున్న ప్రాంతాలలోనే ఉత్పత్తులను అమ్ముకునేందుకుగాను ఎక్కువ "మండి"లను ఏర్పాటు చేసే విషయాన్ని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నిన్న యిక్కడ చెప్పారు.

ఉత్తరప్రదేశ్, హర్యానా, పంజాబ్‌ల నుండి వచ్చిన కొంతమంది వ్యవసాయదారులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ, మంత్రులు ఎక్కువ "మండి"లు ఏర్పాటుచేసే విషయాన్ని ఆలోచిస్తున్నారని చెప్పారు.

లభించిన వనరులతోనే ఎక్కువగా ఉత్పత్తిచేయటం ద్వారా స్వావలంబనను సాధించవలసిన అవశ్యకతను శ్రీమతిగాంధి నొక్కి చెప్పారు.

ట్రాన్స్‌పోర్టు ఆపరేటర్ల హామీ

దేశంలో రవాణా చార్జీలు తగ్గించే పద్ధతులను రూపొందించగలమని ఆలిండియా మోటార్ ట్రాన్స్‌పోర్టు ఆపరేటర్ల కాంగ్రెసు ప్రతినిధివర్గం నిన్న ప్రధాన మంత్రిని కలుసుకుని హామీ యిచ్చింది.

త్వరితంగాద్వారా వస్తువుల రవాణాలో అడ్డంకులను తొలగించటం జరుగుతుందని ప్రధాన మంత్రి ప్రకటించినందుకు ప్రతినిధివర్గం హర్షం వ్యక్తం చేసింది.

అడ్డంకుల తొలగింపుకు వివిధ కమిటీలు చేసిన సిఫార్సులను అమలు జరపాలని ప్రతినిధివర్గం కోరింది.

షాపు ఎంప్లాయీస్ సెంట్రల్ కౌన్సిల్ సమావేశం వాయిదా

హైదరాబాద్, జూలై 8

పాలకొల్లులో ఈ నెల 13వ తేదీన జరగాల్సివున్న ఆంధ్ర ప్రదేశ్ ఆల్ షాప్సు ఎంప్లాయీస్ ఫెడరేషన్ సెంట్రల్ కౌన్సిల్ సమావేశం వాయిదా పడింది.

సమావేశం ఏ తేదీ జరిగేదీ తర్వాత తెలియపరచబడుతుందని ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ వాసుదేవ్ ఒక ప్రకటనలో తెలియచేశారు.

సభలు-సమావేశాలు

ఆంధ్రప్రదేశ్ ప్రత్తి ఉత్పత్తిదారుల సంఘం కార్యవర్గ సమావేశం - అధ్యక్షుని పిలుపుపై సమావేశం యీనెల 14వ తేదీన 10 గంటలకు హైదరాబాద్ [illegible] వద్దగల సర్వోదయ హౌసింగ్ సొసైటీ బాంకు ఆఫ్ హైదరాబాద్ వద్ద జరుగుతుంది

జులైలో యూరప్ భద్రతా మహాసభకై ఒత్తిడి

ఫ్రాన్సు ప్రతిపాదనకు కొన్ని పశ్చిమ దేశాల అడ్డంకులు

జెనీవా, జూలై 6

పాక్ పశ్చిమ దేశాలమధ్య మానవ సంబంధాలు, సమాచారం మార్పిడిపై గత రాత్రి యిక్కడ పూర్తి ఏకాభిప్రాయం కుదరడంతో యూరపు భద్రతామహాసభను యీ నెలాఖరుకు జరిపే తేదీ నిర్ణయానికై అనేక దేశాలు కోరాయి.

జూలై 28 న మహాసభ జరగాలని సోవియట్ ప్రతినిధి సూచించారు. ఈ నెలాఖరుకు హెల్సింకీలో మహాసభ జరిపేందుకు ఫిన్లాండ్ సిద్ధంగా వుందని ఇటాలియన్ ప్రతినిధి చెప్పారు.

బెల్జియం, జర్మనీలపై రెండవ ప్రపంచ యుద్ధ జేతల హక్కులు, రెండు నెలలుగా జరిగిన 35 దేశాల యూరప్ భద్రతా మహాసభ సమీక్షయే సంఘం (కార్యవర్గం) సమావేశంలో తేదీ నిర్ణయానికై గత రాత్రి ఫ్రాన్సు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని స్కాండినేవియా దేశాలు, సోషలిస్టుదేశాలు బలపరచగా అమెరికా, బ్రిటన్, పశ్చిమ జర్మనీ, హాలెండ్ వ్యతిరేకించాయి.

రెండేళ్లనుండి జరుగుతున్న యీ సమావేశం నిర్ణయాలు అమలుకు తదనంతర చర్యలపై గతరాత్రి మరో పురోగతి జరిగిందని అభిజ్ఞవర్గాలు తెలిపాయి. అయితే నైతిక విన్యాసాల గురించి ముందుగా సమాచారం తెలియపరిచే సమస్య పరిష్కారం కాలేదు. ఇలా సమాచారం తెలియపరచడమనే దీని స్వచ్ఛంద ప్రాతిపదికపై వుండాలని సోవియట్ సూచించింది. మొత్తంమీద విన్యాసాలకుపైన పట్టింపులు, పొరుగు దేశాలకు ఎంతదూరంలో అవి జరుగుతున్నాయన్న విషయాలు తెలియపరచడానికి అన్ని దేశాలూ అంగీకరించాయి. అయినప్పటికీ సమస్యలు ఇంకాపరిష్కారం కాలేదనీగనుక నెలాఖరుకుభద్రతామహాసభ సాధ్యం కాదని, అమెరికా, బ్రిటన్, పశ్చిమజర్మనీ, హాలెండ్‌లువాదిస్తున్నాయి.

తూర్పు, పశ్చిమదేశాల మధ్య ప్రజలు, సమాచారం, మార్పిడి స్వేచ్ఛగా సాగేందుకు జరిగిన ఒప్పందాలపట్ల అనేక పశ్చిమ దేశాలుసంతృప్తి ప్రకటించాయి. ఆ దేశాల ప్రతినిధులు ఆశాభావంతో వున్నారు.

ఇలా వుండగా బాన్ (పశ్చిమ జర్మనీ) లోని తీవ్ర మితవాద ప్రతిపక్షమైన క్రిష్టియన్ డెమోక్రాట్ల నాయకుడు వాన్ హాసెల్ (పార్లమెంటు ఉపాధ్యక్షుడు) మాట్లాడుతూ యింకా అపరిష్కృత సమస్యలున్నాయి గనక భద్రతా మహాసభ యీ దశలో జరపడం మంచిది కాదన్నారు.

అమెరికా నూనె కంపెనీల స్వాధీనంపై చర్చలు

జెనీవా, జూలై 6

అమెరికన్ అరాంకో ఆయిల్ కంపెనీని యీ నెల పూర్తిగా తమ ప్రభుత్వం స్వాధీనం చేసుకునే విషయమై సౌదీ అరేబియా నూనె శాఖామంత్రి, అహ్మద్ యమానీ రెండు రోజులుగా యిక్కడ చర్చలు జరిపారు.

మరో దశా చర్చలు సాగుతాయనీ కొన్ని న్యాయసంబంధమైన వ్యవహారాలు రూపొందిస్తున్నామని ఆయన అన్నారు.

హోచిమిన్ మార్గంలో విముక్తి పోరాటం

అమెరికాకు పనామా హెచ్చరిక

అక్సెలాగుటెరేజ్ (మెక్సికో), జులై 7

అమెరికన్ వలస పెత్తనాన్ని అంతం చేసేందుకు తమ ప్రజలు జాతీయ విముక్తి కోసం హోచిమిన్ మార్గంలో పోరాడగలరని పనామా అధ్యక్షుడు జనరల్ ఒమార్ టొర్రిజోస్ హెచ్చరించారు.

మెక్సికోలో అధికార పర్యటన జరుపుతూ విన్న ఆయన పత్రికాగోష్ఠిలో ప్రసంగించారు:

"శాంతియుత మార్గాలన్నీ విఫలం అయినట్లు ప్రజలకు కనిపిస్తే హోచిమిన్ చేసినట్లుగా విముక్తి పోరాట పంథాను వారు అనుసరించాల్సి వుంటుంది"

"వలస పెత్తనానికి కావలసిన దేశంలో (పనామా) వలసను కొనసాగించాలని అమెరికా మంకు పట్టు పడుతోంది" అన్నారు.

"మా ప్రజల గుండెల్లో గుచ్చుకున్న కత్తి బాధాన్ని" ప్రత్యక్షంగా చూపేందుకు వచ్చే ఏడాది లాటిన్ అమెరికా దేశాల అధ్యక్షులందరినీ పనామాను ఆహ్వానిస్తున్నామన్నారు

"మా సహనం నశిస్తోంది. ఏం చెయ్యాలి-వచ్చినా సరే చెయ్యడానికి మేం పనామియన్లమంతా కృత నిశ్చయంతో ఉన్నాం. మాకు మేమే విముక్తి కల్పించుకుంటాం" అని టొర్రిజోస్ స్పష్టం చేశారు.

చిరకాలంగా కొనసాగిన వలసాధిపత్యాన్ని అమెరికా తన ఆధీనంలో ఉంచుకుని ఆ దేశాన్ని అక్కడి ప్రజల్ని అణువులేనిపోపడి చేస్తున్న విషయం పాతకుంటుకు విదితమే.

ఢాకాతో బంగ్లా ప్రతినిధివర్గం చర్చలు

న్యూఢిల్లీ, జూలై 7

ముగ్గురు సభ్యులుగల బంగ్లాదేశ్ టెలివిజన్ ప్రతినిధివర్గం నేడిక్కడ రేడియో సమాచారమంత్రి శ్రీ విద్యాచరణ్ శుక్లాతో చర్చించింది.

టెలివిజన్ కార్యక్రమాల మార్పిడి పద్ధతిపై వారు చర్చలు జరిపారు.

అరబ్ రాజ్యాలలో శ్రీ ఖురేషి పర్యటన

బహరిన్, జూలై 7

భారత రైల్వేశాఖ స్టేట్‌మంత్రి మహమ్మద్ షఫీ ఖురేషి నిన్న బహరిన్ విదేశాంగ మంత్రి షేక్ మహ్మద్ బిన్ ముబారక్ అల్‌ఖలీఫాతో చర్చలు జరిపారు.

బహరిన్ రాజును కూడా శ్రీ ఖురేషి కలుసుకున్నారు.

అరబ్ దేశాలలో శ్రీ ఖురేషి రెండువారాల పర్యటన సౌహార్ద్ర పర్యటన కార్యక్రమంలో భాగమని భారత రాయబార కార్యాలయ ప్రతినిధి చెప్పారు.

శ్రీ ఖురేషి భారతదేశం తిరిగి వచ్చే ముందు ఇరాన్, సిరియాలలో కూడా పర్యటించి వస్తారు.

చైనా-బంగ్లాల మధ్య వాణిజ్యం

కలకత్తా జూలై 7

బంగ్లాదేశ్-చైనాల మధ్య కొంత వాణిజ్యం" జరుగుతుందని బంగ్లాదేశ్ విదేశాంగశాఖ కార్యదర్శి యస్. అహ్మద్ నిన్న డమ్‌డమ్ విమానాశ్రయంలో తెలిపారు.

జెద్దాలో ఇస్లామిక్ మహాసభలో పాల్గొనేందుకు వెళుతున్న అహ్మద్ ఇక్కడ కలిగిన సమయంలో విలేకరులతో మాట్లాడుతూ గత మేలో బంగ్లాదేశ్ అనధికార ప్రతినిధివర్గం పెకింగ్ వెళ్ళి వచ్చిందన్నారు.

ఇస్లామిక్ దేశాలమధ్య ఆర్థిక సహకారంపై జెద్దాలో విదేశాంగ మంత్రులు చర్చిస్తారని అహ్మద్ అన్నారు.

బంగ్లాదేశ్‌లోవున్న పాకిస్తాన్ జాతీయులు, ఆస్తుల పంపిణీకి సంబంధించి పాకిస్తాన్ నుండి యింతవరకు ఎటువంటి సమాధానం రాలేదన్నారు.

చైనాతో సంబంధాలు తగిన సమయంలో అభివృద్ధి చెందగలవనే అభిప్రాయంతో తమ దేశం వుందన్నారు. చైనా యింత వరకు ఎటువంటి ప్రతినిధివర్గాన్ని పంపించ లేదని తెలిపారు.

విధానాల అమలు అజమాయిషీకి పార్లమెంటరీ కమిటీలు

కేంద్ర సరఫరాలశాఖ స్టేట్‌మంత్రి శ్రీ ఖాడిల్కర్ సూచన

పూనా, జూలై 7

పార్లమెంటు రూపొందించే విధానాల అమలుపై పర్యవేక్షణకు అజమాయిషీకై పార్లమెంటరీ కమిటీలు ఏర్పాటుకావాలని కేంద్ర సరఫరాలశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఆర్. కె. ఖాడిల్కర్ నేడు సూచించారు

అమెరికాలోను, ఫ్రాన్సులోను వున్న యీ పద్ధతి పార్లమెంటు ఆమోదించిన కార్యక్రమాలను అమలు జరిపించటంలో ప్రభుత్వం పరిపాలనా యంత్రాంగాన్ని ప్రోత్సహిస్తున్నదని ఆయన యిక్కడ పత్రికలవారితో అన్నారు.

మన పార్లమెంటరీ పని విధానంలో ఆ విధమైన నిర్మాణాత్మక మార్పు ప్రజా ప్రాతినిధ్యాన్ని పటిష్ఠంచేసి జాతీయ ప్రయోజనాలను సమర్థవంతంగా నెరవేర్చగలదన్నారు.

పార్లమెంటు దాని వివిధ కమిటీలచే నిర్వహింపబడినట్లయితే అన్ని పార్టీల సభ్యుల సమైన నిర్ణయాలకు వచ్చి, దాని విధానాల అమలుకు కలిసి పనిచేయ వచ్చునన్నారు.

వివిధ కార్యక్రమాల అమలుపై అజమాయిషీకి యిది 'సహ బృందం'లాగా పనిచేస్తుందన్నారు

మారిన సాంఘిక, ఆర్థిక పరిస్థితిని ఎదుర్కొనేందుకు అనుగుణంగా ఎన్నికల పద్ధతులను సవరించాల్సిన అవసరాన్నికూడా శ్రీ ఖాడిల్కర్ నొక్కిచెప్పారు.

పారిశ్రామిక ఉత్పత్తి పెరుగుదల

న్యూఢిల్లీ జూలై 7

అనేకరాష్ట్రాల్లో విద్యుచ్ఛక్తిసరఫరాపై ఆంక్షల్ని సడలించినందువల్ల ముఖ్యమైన పారిశ్రామిక రంగాల్లో ఉత్పత్తి త్వరితగతిన పెరుగుతున్నదని అధికార వర్గాలద్వారా తెలియవచ్చింది

గత మే నెలలోని ఉత్పత్తిని సమీక్షిస్తే సిమెంటు, వాణిజ్య వాహనాలు, ఎరువులు, సనస్పతి, పంచదార, టైరు పరిశ్రమ రంగాల్లో ఉత్పత్తి పెరిగినట్లుగా తెలుస్తోంది.

గత సంవత్సరం మే నెలలో సిమెంటు ఉత్పత్తి 5.7 లక్షల టన్నులుండగా ఈ సంవత్సరం 63.10 లక్షల టన్నులకు పెరిగింది. ఇదే ప్రకారం గత సంవత్సరంలోని 8,430 టన్నుల ఉత్పత్తినుండి ఈ సంవత్సరం 10,391 టన్నులకు పెరిగింది

అల్యూమినియం, వ్యకటని, ఎరువులు, ఫాస్పేట్ ఎరువులు, అగ్గిపెట్టెలు, వాహనాలు, బ్లేడ్లు యంత్ర పరికరాల పరిశ్రమల్లో ఉత్పత్తి కూడా పెరిగింది.

గత సంవత్సరాలలో ఉత్పత్తి అయిన యాంత్రిక పరికరాల విలువ రు. కోట్లు కాగా తగ్గిపోయి ఉండగా అది యీ సంవత్సరానికి రు. 4? కోట్లకి పెరిగింది. అలాగే గత సంవత్సరం లోని అగ్గిపెట్టెల సంఖ్య 1065 మిలియన్ల నుండి ఈ సంవత్సరం 1400 మిలియన్లకి పెరిగింది

ఈ సంవత్సరం ఉత్పత్తి అయిన ట్రాక్టర్లు 4,697 వాణిజ్య వాహనాలు 17,821.

రూర్కెలా ఉక్కు ఫ్యాక్టరీ తన అన్ని యూనిట్లలో గత నెల ఉత్పత్తిని తీవ్రంగా పెంచింది.

గత నెలలో ఉత్పత్తయిన 58,307 టన్నుల అమ్మకానికి తయారైన ఉక్కుకంటే ఈ నెలలో మరో 6,083 టన్నుల ఉత్పత్తిని ఎక్కువగా పెంచారు అదేవిధంగా ఎరువుల ఉత్పత్తి 22,087 టన్నులకు చేరుకుంది.

ఈ ఫ్యాక్టరీ జూన్ మాసంలో 55,118 టన్నుల అమ్మకానికి తయారైన ఉక్కును 21,906 టన్నుల ఎరువుల్ని సరఫరా చేసింది.

ఉక్కు ఉత్పత్తి పెంపుకు చర్యలు

న్యూఢిల్లీ జూలై 7

ఉక్కు ఉత్పత్తి లక్ష్యాలను పెంచాలా లేదా అన్నది తనుగొనేందుకు ఆ అవకాశం త్వరితంగా పరిశీలించాల్సిందిగా ఉక్కు మంత్రిత్వశాఖను, అధికారులను కేంద్ర ఉక్కు గనుల శాఖ మంత్రి శ్రీ చంద్రజిత్ యాదవ్ ఆదేశించారు.

జాతీయ అత్యవసర పరిస్థితి లక్ష్యాలకను గుణంగా ఉక్కు పరిశ్రమను ఎంపిద్ధం చేసేందుకు మంత్రి తీసుకున్న చర్యలలో యిదొకటి

ప్రస్తుతం నిర్మాణంలో వున్న బొకారో ఉక్కు కర్మాగారం కొన్ని భాగాలనైనా ప్రారంభించేందుకు ప్రయత్నించాల్సిందిగా కర్మాగారం ప్రధాన నిర్వాహకులను శ్రీ యాదవ్ ఆదేశించారు

దాని పూర్తి శక్తి వినియోగం, ఉత్పత్తికి సంబంధించి ప్రస్తుత సంవత్సరం లక్ష్యాలను పునఃపరిశీలించవలసిందిగా వారికి సూచించారు.

ఉక్కుపరిశ్రమలోపనిచేస్తున్న దాదాపు 2.5 లక్షల మంది కార్మికులకు న్యాయమైన ధరలకు నిత్యావసర వస్తువుల సరఫరాపై ప్రభుత్వం పంపిణీ విధానాన్ని అమలుజరపటానికి తక్షణచర్యలు తీసుకోవలసిందిగా కూడా ఆయన వారికి ఆదేశాలిచ్చారు.

ఇతర రాష్ట్రాల నుండి ఎలాంటి అడ్డంకులు లేకుండా, యీ వస్తువుల సరఫరా చేయటంలో అవసరమైన పూర్తి సహకారం అందివ్వగలదని రాష్ట్ర ప్రభుత్వాలు హామీ యిచ్చాయని ఆయన హామీ యిచ్చారు.

పటిష్ఠవంతంగా కరస్పాండెన్సు కోర్సు

యూనివర్శిటీలకు యు. జి. సి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూలై 7

కరస్పాండెన్సు కోర్సును పటిష్ఠం చేయాల్సిందిగా యూనివర్శిటీ గ్రాంట్సు కమీషన్ యూనివర్శిటీలను కోరింది అందుకై కొన్ని ఆదేశక సూత్రాలను రూపొందించి కమీషన్ యూనివర్శిటీలకు పంపింది.

బి. ఏ. బికాం, ఎం. ఏ. ఎం. కాం. లకు 60 వేల మందికి ప్రస్తుతం 11 యూనివర్శిటీలు యీ కరెస్పాండెన్సు కోర్సు యిస్తున్నాయని ఒక అధికార ప్రకటన పేర్కొన్నది

గ్రాడుయేట్ ప్రతిపత్తి స్థాయిలో కరెస్పాండెన్సు కోర్సు రాష్ట్రంలో ఒక్క యూనివర్శిటీలోనే వుండాలని, అయితే కొత్త సబ్జెక్టులలో కోర్సు ప్రవేశపెట్టాలంటే మరో యూనివర్శిటీలో లేనట్లయితే యీ కోర్సు వున్న యూనివర్శిటీలో 10 వేల మందికి పెంగితే మరో యూనివర్శిటీ ప్రవేశ పెట్ట వచ్చునని కమీషనరు పేర్కొన్నారు.

'లోటస్' విజేతలు

మాస్కో జూలై 7

1975 సంవత్సరానికి 'లోటస్' పత్రిక యిచ్చే అంతర్జాతీయ సాహిత్యబహుమతులు పాకిస్తాన్‌కు చెందిన కవి ఫైజ్ అహమ్మద్ ఫైజ్‌కి, ఇరాక్‌కు చెందిన కవి మహమ్మద్ మహదీకి, నైజీరియాకుచెందిన రచయిత చిన్వాఅచెబికి లభించాయి.

దక్షిణ కొరియా కవి కిమ్ చిహాకు ఒక ప్రత్యేక బహుమతి ఇవ్వబడింది. ప్రస్తుతం మాస్కోలో జరుగుతున్న ఆసియా-ఆఫ్రికా రచయితల సంఘం శాశ్వత కమిటీ 15 వ సమావేశంలో యీ నిర్ణయాలు తీసుకొన్నారు. 'లోటస్' పత్రిక సారిగా యిచ్చే ఈ బహుమతులు ఆసియా - ఆఫ్రికా రచయితల సంఘం ఆశయాలకు, వివిధ దేశాల ప్రజల మధ్య శాంతి స్నేహాల పరిరక్షణ కొరకూ వివిధ దేశాల జాతీయ స్వాతంత్ర్యమూ, సర్వసత్తాధికారమూ కొరకు సాగే పోరాటానికి అనుగుణంగా వుండే రచనలకు ఇవ్వబడుతున్నాయి.

దక్షిణమధ్య రైల్వే వర్కర్సు యూనియన్ ప్రథమ మహాసభ

హైదరాబాద్ జూలై 7

దక్షిణ మధ్య రైల్వే వర్కర్సు యూనియన్ ప్రథమరాష్ట్ర మహాసభ ఈనెల 13, 14 తేదీలలో సికింద్రాబాద్‌లోని గ్రౌండ్స్ మర్చంట్సు ఛాంబరులో జరుగుతుంది.

ఇండియన్ రైల్వే వర్కర్సు ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంటు, పార్లమెంటు సభ్యులు శ్రీమతి పార్వతీకృష్ణన్ మహాసభను ప్రారంభిస్తారు.

ప్రధాన కార్యదర్శి శ్రీ పి. కె. కుమారన్ మహాసభకు అధ్యక్షత వహిస్తారు.

రైల్వే కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై ఈ మహాసభలో చర్చించి కార్యాచరణకు సంబంధించిన కార్యక్రమాన్ని రూపొందించడం జరుగుతుంది

డా॥ రాజబహదూర్ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటైన ఆహ్వాన సంఘం మహాసభకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నది.

శ్రీ నారాయణరావుకు వీడ్కోలు

విజయవాడ, జూలై 7

విజయవాడ పాండ్రు పశుగణాభివృద్ధి పథకం డిప్యూటీ డైరెక్టరు డా॥ వి నారాయణరావు హైదరాబాదుకు బదిలీ అయిన సందర్భంలో వారికి వీడ్కోలు, ఆయన స్థానే డిప్యూటీ డైరెక్టరుగా ప్రమోట్ అయిన డా॥ యస్. యస్ కృష్ణమూర్తికి స్వాగతం, కృష్ణాజిల్లా పశుసంవర్థక శాఖ సిబ్బంది సభా కార్యక్రమాలను నటరాజ్ హోటల్‌లో జూన్ 24 వ తేదీ సాయంత్రం ఏర్పాటు చేశారు.

సభకు డా॥ సత్యనారాయణ, (రిటైర్డు డిప్యూటీ డైరెక్టరు) అధ్యక్షత వహించారు శ్రీ శంకరం ఐజ్వంతరావు, శివరామ కృష్ణయ్య, వెంకటేశ్వరరావు ప్రభృతులు ఉపన్యాసంలో డా॥ నారాయణరావు సమర్థత అధికపాల ఉత్పత్తి కార్యక్రమాలలో కృషి చేశారన్నారు డా॥ కృష్ణమూర్తికి స్వాగతంపలుకుతూ వారు భారతదేశంలో కెల్లా ప్రఖ్యాతి గాంచిన గన్నవరం బేకన్ ఫ్యాక్టరీ స్థాపన పురోభివృద్ధికి చేసినకృషిని ప్రశంసించారు.

ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ సిబ్బందిపై దాడికి ఖండన

హైదరాబాదు జూలై 5

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఎంప్లాయీస్ యూనియన్ అకౌంట్సు కమిటీ సభ్యులు కార్యదర్శి టి. గోపాలరావుతో సహా తమ యూనియన్ సభ్యులు శ్యామ్‌సుందర్ రెడ్డి, శామ్సన్ దశరథరంగా వద్దనుంచి తమ రుసుంవసూలుచేస్తుండగా నేషనల్ మజ్దూర్ యూనియన్‌కు చెందిన ముఖ్య కార్యకర్తలు బయటి గుండాల సహాయంతో దాడిచేసి టి. గోపాలరావు విద్యాధర్‌ను అకౌంట్సు డిపార్టుమెంటు హాలులోనే కొట్టారు

ఈ సమస్యను కార్పొరేషన్ అధికార్ల, పోలీసుల దృష్టికి కూడా తీసుకెళ్ళామని యూనియన్‌విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపింది. ప్రత్యర్థి యూనియన్ శక్తులు ఒకపక్క తమపైన పనిచేస్తున్నారని చెప్తూనే మరో పక్క మా యూనియన్ సభ్యులపైకి నెట్టి దాడికి పూనుకొని తమగుండాయిజం అజలి కొనసాగిస్తున్నారని యూనియన్ తీవ్రంగా విమర్శించింది

ప్రభుత్వ కళాశాల టీచర్స్ అసోసియేషన్ హర్షం

హైదరాబాద్, జూలై 7

అనుబంధ కళాశాలల్లో ట్యూటర్లు, డిమాన్‌స్ట్రేటర్ల పోస్టులు రద్దుచేయాలన్న ఆంధ్ర, వెంకటేశ్వర ఉస్మానియా యూనివర్శిటీల వైస్‌ఛాన్సలర్ల సూత్రబద్ధమైన అమోదంపట్ల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కళాశాల టీచర్స్ అసోసియేషన్ (ఆంధ్ర) హర్షం ప్రకటించింది

అసోసియేషన్ కార్యదర్శి శ్రీ ఎం. వి. సుబ్బారెడ్డి నిన్న యిక్కడ ఒక ప్రకటనలో ప్రథమ, ద్వితీయ శ్రేణి పోస్టు గ్రాడ్యుయేట్ ట్యూటర్లను డిమాన్‌స్ట్రేటర్లను వెంటనే అర్హతలను లెక్చరర్లుగా తీసుకోవాలని మిగిలిన వారి అర్హతల అభివృద్ధికి తగిన సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

బీహారు శాసనసభలో స్థానాల హెచ్చింపు

పాట్నా, జూలై 6

బీహార్ ఎన్నికల పునర్విభజన కమీషన్ బీహారులోని శాసనసభ నియోజకవర్గాల సంఖ్యను 324 కు పెంచింది. గతంలో బీహారు శాసనసభ స్థానాలు 318 ప్రస్తుతం మరో ఆరింటిని పెంచారు.

లోక్‌సభ స్థానాలని 53 నుండి 54 కి పెంచారు ఇందులో 8 స్థానాలు షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలకై కేటాయించారు

శాసనసభలో 48 స్థానాలను షెడ్యూల్డు కులాల అభ్యర్థులకు, 28 స్థానాలను షెడ్యూల్డు తెగల అభ్యర్థులకు కేటాయించారు గతంలో యివి వరుసగా 30, 24 వుండేవి.

బచ్చన్నపేట యస్.ఐ. దురాగతం

జనగాం, జూలై 4

వరంగల్ జిల్లా జనగామ తాలూకా బచ్చన్నపేటలో జూన్ 30 వ తేదీన 41 మంది హరిజనులను పోలీసులు అరెస్టుచేసి జనగామ మునసబుకోర్టులో జూలై 1 వ తేదీన హాజరుపరచారు

మునసబుకోర్టు వారిని హామీపై విడుదలచేసింది

రాష్ట్ర రైతుసంఘ నాయకులు శ్రీ ఆరుట్ల రామచంద్రారెడ్డిని జూలై 1 వ తేదీన అరెస్టుచేసి, జూలై 2 వ తేదీన కోర్టుకు హాజరుపరచగా, ఆయనను వెంటనే విడుదలచేశారు.

శ్రీ ఆరుట్ల రామచంద్రారెడ్డి కార్మికుల కోర్కెలపై ఆర్ అండ్ బి. చీఫ్ ఇంజనీరు వద్దకు, పంచాయితీరాజ్ చీఫ్ ఇంజనీరు వద్దకు, బచ్చన్నపేట టి. ఎం. కె. రాగా, కార్మికుల కోర్కెలపై రాయబారం వెళ్ళగా. బచ్చన్నపేట పోలీసులు ఆయనను అరెస్టు చేశారు.

పై ఇంజనీర్లను కలుసుకోడానికి తగు అనుమతి సమయం యివ్వవలసిందిగా అధికారులు అనధికారుల సమక్షంలో పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టరును రామచంద్రారెడ్డి కోరగా సబ్‌ఇన్‌స్పెక్టరు అందుకు అనుమతించక పోగా ఆయనను అరెస్టు చేశారు.

తనకు గత రెండు రోజులనుండి విరేచనాలవుతున్నాయని, తనను సాధ్యమైనంత తొందరగా కోర్టు యెదుట హాజరు పరచవలసిందిగా సబ్‌ఇన్‌స్పెక్టరును శ్రీ ఆరుట్ల రామచంద్రారెడ్డి ప్రాధేయపూర్వకంగా కోరినా, అందుకు నిరాకరించి, ఆయనను రాత్రి 9 గంటలవరకు యస్. ఐ లాకప్‌లో పెట్టించారు.

రామచంద్రారెడ్డి తన సహచరులతో మాట్లాడేందుకుకూడా యస్ ఐ నిరాకరించి ఆయనకు మందులుకాని, ఆహారంగాని యివ్వకుండా యస్ ఐ. అతి నిరంకుశంగా వ్యవహరించారు.

బచ్చన్నపేటలో భూస్వామి నర్రా వెంకట్రామ్‌రెడ్డి అనుమతితో 100 మంది పేదలు ఆ భూమిలో సాగుచేసుకోగా చుట్టుప్రక్కల గ్రామాలకు చెందిన భూస్వాములు రెడ్డి చంద్రారెడ్డి, మోహన్ రెడ్డి పత్తిడి చెయ్యగా, శ్రీయుతులు ఆరుట్ల రామచంద్రారెడ్డి ఆర్. మల్లారెడ్డి, బలా నర్సిరెడ్డిల నాయకత్వం క్రింద తన భూమిని పేదలు ఆక్రమించినట్లు నర్రా వెంకట్రాంరెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

దానిపై పోలీసులు భూస్వాములతో కుమ్మక్కై ఆరుట్ల రామచంద్రారెడ్డితోసహా 41 మందిని పోలీసులు అరెస్టు చేసి, వారిపై నర్రా వెంకట్రాంరెడ్డి భూమిని బలవంతంగా ఆక్రమించి, గుడిసెలు వేసుకున్నారని కేసు పెట్టారు

మల్లారెడ్డి నర్సిరెడ్డిల కోసం పోలీసులు వెతుకుతున్నారు. అయితే జనగాంలో వారు ఇద్దరూ బహిరంగంగానే తిరుగుతున్నా భూస్వాములకు సంతృప్తి పరచేందుకు, వారిని బచ్చన్నపేటలో అరెస్టుచేసి, గంటలతరబడి లాకప్‌లో వుంచాలని పోలీసు అధికార్ల అభిలాష

(వి. వి.)

సాగర్ కుడికాల్వ త్రవ్వకం ప్రారంభించాలి : మార్కాపురం తాలూకా రైతు సదస్సు డిమాండ్

మార్కాపురం జూలై 4

ప్రకాశంజిల్లా మార్కాపురం తాలూకా రైతు సదస్సు, ఎరగొండపాలెంలో యీటీవల యం. చంద్రశేఖరరావు అధ్యక్షతన జరిగింది ఈ సదస్సుకు తాలూకాలో 20 గ్రామాలనుండి 105 మంది ప్రతినిధులు వచ్చారు.

రాష్ట్ర రైతుసంఘ కార్యదర్శి పూల సుబ్బయ్య సభ రైతు సమస్యలమీద ప్రసంగించారు రాష్ట్ర మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీమతి గుజ్జుల సరళాదేవి ప్రజా సంఘాల ప్రయోజనాలపై ప్రసంగించారు.

తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి రావులపల్లి చెంచయ్య ఈ క్రింది తీర్మానాలు పెట్టగా సదస్సు ఏకగ్రీవంగా ఆమోదించింది

ప్రకాశం బ్యారేజి యిచ్చే అప్పనుండి నాగార్జునసాగరు కుడి కాల్వ 15 వ బ్రాంచి పని పెద్దదోర్నాల అక్విడక్టు పని వెంటనే ప్రారంభించాలి

వాణిజ్యపు పంటలమీద విధించిన పన్ను నుండి కనీసము 10 ఎకరముల లోపు మెట్ట సాగుదార్లను మినహాయించాలి.

రు. 10,000 లోపు మొత్తం అప్పు భవనం ప్రకారం లెక్కకట్టి సదరు ప్రకారం రైతులన్న యీ సౌకర్యం వెంటనే కలుగ జేయాలి.

ఈ క్రిందివారితో తాలూకా సంఘాన్ని ఎన్నుకున్నారు. టి. చిన్నారెడ్డి అధ్యక్షుడు, శ్రీ యుతులు దేవనేని యోగయ్య, కార్యదర్శి, కంచుపాటి ధనయ్య గుర్రం ఆదినారాయణ, దేవినేని శాతయ్య, గడ్డం శ్రీరాములు, యం. చంద్రశేఖరరావు, బోడా సూర్యనారాయణ షేక్ మౌలాలి, ఇమ్మడిశెట్టి పాపయ్య శాస్త్రి సభ్యులుగా ఎన్నుకున్నారు.

రైళ్ళలో మహారాష్ట్రకు బియ్యం దొంగరవాణా

కాగజ్‌నగర్, జూలై 3

కాజీపేట - బల్లార్షా ప్యాసింజరు రైలు బండిలో జూన్ 30 న మహారాష్ట్రకు తరలించబడుతున్న 250 బస్తాల బియ్యం పు బోగిని మహారాష్ట్ర - ఆంధ్ర ప్రదేశ్ సరిహద్దు స్టేషనైన సిర్పూర్‌లో సిర్పూర్ తహసీల్‌దారు, రెవెన్యూ సిబ్బంది పట్టుకొని బోగినుండి బియ్యం దింపించి జూలై 2 న లారీలలో సిర్పూర్ - కాగజ్‌నగర్‌కు తీసుకవచ్చి ప్రత్యేక గోదాములో నింపి సీలు వేశారు. ఇట్టి బియ్యం బెల్లంపల్లి రైల్వే స్టేషన్‌లో ప్యాసింజర్లు కూర్చుండే బోగీలు నింపి అట్టి బోగిని రైలు బండికి వేసి, ఆ బోగిగేటుకు లోపలినుండి లాక్‌చేసి, బోగికి ఇరుప్రక్కల ప్యాసింజర్లు కూర్చుండుటకు అనుగుణంగాలేదని ప్రతి పెట్టినట్లుగా, ఆ ప్యాసింజరులో వచ్చిన జనం అనుకుంటున్నారు ఇంతవరకు ఈ బియ్యానికి సంబంధించిన వారెవరు రాలేదు. ఎవరిని అరెస్టుచేయలేదు. కాగజ్‌నగర్‌లోని కొంతమంది బడా వ్యాపారస్తులు బెల్లంపల్లి గుంటలో బియ్యం కోటాలు నిల్వలు పెట్టి ఆ స్టేషను అధికారుల సహకారంతో చాలాకాలంనుండి ప్యాసింజరులో గూడ్సుబండ్లలో ఈ విధంగా మహారాష్ట్రకు బియ్యం తరలిస్తున్నట్లుగా తెలుస్తుంది కాగజ్‌నగర్ మహారాష్ట్ర సరిహద్దుకు అంటి ఉన్నందున ప్రతినిత్యం పంపేలారీ బస్తాలుఎద్దు బండ్లలో, లారీలలో, రైలు బండ్లలో స్థానిక అధికారులను రైల్వే చెక్‌పోస్టు సిబ్బందిని కట్టుకొని రవాణా చేస్తున్నారు. గత నెల రోజుల క్రితం 4 ఎద్దు బండ్లలో తరలించబడుతున్న 25 బస్తాల బియ్యాన్ని విజిలెన్సు అధికారులు పట్టుకొన్నారు స్థానిక పోలీస్, రెవెన్యూ, రైల్వే, చెక్ పోస్టు సిబ్బంది యావత్తు అక్రమ బియ్యం రవాణాదారులతో సంబంధాలుండే ఈ రవాణా జరుగుతుంది సిర్పూర్ ప్రక్క రైల్వేస్టేషనైన వీరూర్ మహారాష్ట్రలో కాగజ్‌నగర్‌కు చెందిన కొంత మంది వ్యాపారస్తులకు గోదాములు కూడా ఉన్నట్లుగా తెలుస్తుంది

కావున బెంపెల్లి రైల్వేగేటు సమీపాన గల ఎదురింట్ల త్రోవ, సిర్పూర్ తాలూకా లోని మహారాష్ట్రకు ఆనుకొని వున్న గ్రామాల హద్దులలో, మరియు కాగజ్‌నగర్‌లో రైల్వే స్టేషన్ విజిలెన్సు సిబ్బందితో కట్టుదిట్టమైన ఏర్పాట్లుచేయడం ద్వారా పెద్ద ఎత్తున నిత్యం జరుగుతున్న అక్రమ బియ్యం రవాణాను ఆపాలని బియ్యం రవాణాదారులకు ఉద్దర పద్ధతిపై ఎక్కువ లాభంతో ధాన్యాలు పెట్టి బియ్యం ఇస్తున్న కాగజ్‌నగర్ వ్యాపారులపై గట్టి నిఘావేసి ఉంచాలని కాగజ్‌నగర్ పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ యం. తిరుపతిరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

7 చోరీ కేసులకు సంబంధమున్న యుద్దుని అరెస్టు

కొల్హాపూర్, జూలై 7

ఇళ్ళతాళాలు బద్దలు కొట్టి దొంగరవాణా చేసిన ఏడు కేసులకు సంబంధం వున్న నూర్‌మహ్మద్ దావాలాల్ ఖవాలీ, శ్రీధర్ నాయక్‌లను యిక్కడ అరెస్టుచేసి రు. 10 వేల విలువగల నగలను, బట్టలను, రిస్టువాచీలను స్వాధీనం చేసుకున్నారు.

నూర్ మహ్మద్ గతంలో 18 సార్లు జైలుకెళ్ళాడు.

ఒకే కాన్పులో 31 పిల్లలు

జైపూర్, జూలై 7

జైపూర్ జంతు ప్రదర్శనశాలలోని ఒకే ఒక్క మొసలి జంతుకు హార్మోన్ థెరపీ యిచ్చిన తర్వాత అది మొసలి 31 పిల్లలను కన్నది.

1967 లో యీ మొసళ్ళను యిక్కడికి తెచ్చారు. అప్పటినుండి గుడ్లుపెట్టడం మామూలుగానే సాగింది గానీ గత ఏడాది యివి తెలియా గొడ్డు బోయాయి.

ఇద్దరు వెటర్నరీ డాక్టర్లు వీటి కోసం హార్మోన్ థెరపీ తయారు చేశారు. మగ మొసలి ఆహారానికి హార్మోన్ గుళికలు కలిపారు. దీంతో దానికి పునరుత్పాదక శక్తి వచ్చింది.

ఈసారి ఆడ మొసలి 34 గుడ్లు పెట్టింది ఒకటి గుడ్డులోనే చచ్చిపోయింది రెండు తోలుగుడ్లు లాటి వయ్యాయి అన్నిటి కంటే పెద్ద గుడ్డు 30 సెంటిమీటర్ల పొడుగు 80 గ్రాముల బరువు వుంది.

స్వాతంత్ర్య యోధులకు పింఛన్

న్యూఢిల్లీ, జూలై 7

జూన్ 30 వరకు 1,04,391 మంది స్వాతంత్ర్య యోధులకు పింఛన్ యిచ్చినట్లు అధికార ప్రతినిధి ఒకరు నేడిక్కడ తెలియజేశారు.

ఖమ్మం జిల్లా వార్తలు

సోషలిస్టు ఎడ్యుకేషన్ సొసైటీ హర్షం

ఖమ్మం, జూలై 3

ప్రస్తుత పరిస్థితిలో దేశంలో అరాచక శక్తుల చెలరేగి యింతా ప్రజాస్వామ్య రక్షణకై అత్యవసర పరిస్థితిని ప్రకటించటంపట్ల హర్షం తెలియచేస్తూ ఖమ్మంజిల్లా సోషలిస్టు ఎడ్యుకేషన్ సొసైటీ ఏకగ్రీవంగా తీర్మానించింది.

మతవాద, మితవాద, అభివృద్ధినిరోధక శక్తుల గందరగోళ పరిస్థితిని నెలకొల్పటం ద్వారా అరాచకాన్ని సృష్టిస్తున్న యీతరుణంలో ప్రధానిగా శ్రీమతి ఇందిరాగాంధీ కొనసాగటందాలా అవసరమని తీర్మానంలో పేర్కొన్నారు.

ఖమ్మంజిల్లా సోషలిస్టు ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యాన ఖమ్మం పట్టణంలో జూన్ 29 వ తేదీన వర్తకసంఘభవనంలో జిల్లా కన్వీనరు శ్రీ మహమ్మదు ఇస్మాయిల్ అధ్యక్షతన సమావేశం జరిగింది.

సమావేశ ప్రాముఖ్యత గురించి పట్టాభి రాములు మాట్లాడిన అనంతరం ప్రముఖ అడ్వకేట్, శ్రీయుతులు మాదిరాజు రామకిషన్‌రావు, సర్వనేని కోటేశ్వరరావు, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ సింగరి తిరుమలరావు జాతీయ అంతర్జాతీయ పరిస్థితులు, ఎడ్యుకేషన్ సొసైటీ ధాని కార్యక్రమం గురించి మాట్లాడినారు.

ఈ సమావేశంలో ఖమ్మంజిల్లా నాయీ బ్రాహ్మణ సంఘ అధ్యక్షుడు శ్రీ వడ్లూరి కనకయ్య, జిల్లా మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ నజీర్ అహమ్మద్, కార్పెంటర్సు అధ్యక్ష కార్యదర్శులు శ్రీ పెద్దిరాజు, ధనాలకోటి రాజేశ్వరరావు దిషాప్స్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్ష సహాయ కార్యదర్శులు శ్రీ పంజాల సత్యనారాయణ పండరాయ గాంధీ, హోటల్ వర్కర్సు యూనియన్‌కార్యదర్శిపి.కనక రాజు, జిల్లా భారత్ సోవియట్ మిత్రమండలి అధ్యక్షులు శ్రీ సర్వనేని కోటేశ్వరరావు, ఖమ్మం గాంధీ సంఘ నాయకులు శ్రీ దేవులపల్లి వీరయ్య హరిజన సేవా సంఘ అధ్యక్షులు శ్రీ సి హెచ్. జోగారావు షాప్‌సాగా అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ అబ్దుల్ రహ్మాన్, క్రిస్టియన్ కాంగ్రెస్ నాయకులు శ్రీ టి.ఏ. జాన్ దేవసహం జిల్లా స్వాతంత్ర్య సమర యోధుల సంఘ అధ్యక్షుడు శ్రీ సింగరి తిరుమలరావు స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ బత్తుల వెంకటరామయ్య ఆంధ్రప్రదేశ్ ఆల్ షాప్స్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ సహాయ కార్యదర్శి శ్రీ ఎం. ఈశ్వరలింగం తదితరులు మాటాడినారు.

తదనంతరం శ్రీ మహమ్మద్ ఖాసిం సాహెబ్ ప్రవేశపెట్టిన తీర్మానం శ్రీ కోలా కాంతయ్య బలపర్చగా సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించారు.

వెంటనే లేబర్ యాక్ట్ ప్రవేశపెట్టాలి

భద్రాచలం, జూలై 3

భద్రాచలం పట్టణంలో వెంటనే లేబరు యాక్టును ప్రవేశపెట్టాలని, ప్రతి ఆదివారం సెలవు ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరుతూ పట్టణ కమ్యూనిస్టుపార్టీ ఒక తీర్మానంలో విజ్ఞప్తి చేసింది.

శ్రీ మురహరం బాబు అధ్యక్షతన జూన్ 29 న జరిగిన పార్టీ సమావేశంలో డివిజన్ పార్టీ కార్యదర్శి శ్రీ బి. భూపతిరావు దేశ రాజకీయ పరిస్థితిని వివరించారు.

ఇటీవల గూండాలచేతిలో హత్యగావించ బడిన విజయవాడపట్టణ ట్రేడ్‌యూనియన్ నాయకులు శ్రీ టి. రాధాకృష్ణమూర్తి మృతికి సంతాపం ప్రకటిస్తూ వారి కుటుంబానికి సానుభూతి తెలియజేశారు.

కొత్తూరు నారాయణపురంలో టి. ఏ భూములు కోయలకివ్వాలి

కొత్తూరు నారాయణపురంలోవున్న టి.ఏ భూములను వెంటనే కోయలకు పంచి యివ్వాలని అక్కడి కమ్యూనిస్టుపార్టీ శాఖ ఒక తీర్మానంలో ప్రభుత్వాన్ని కోరింది

ఈశాఖ సమావేశం యిటీవల శ్రీ ఇరసా పోతయ్య అధ్యక్షతన జరిగింది. భద్రాచలం డివిజన్ కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గసభ్యులు శ్రీ ఏలూరి శ్రీనివాసరావు దేశ రాజకీయ పరిస్థితులను వివరించారు.

వ్యవసాయ కార్మిక సంఘం

ఈ సందర్భంగానే యిక్కడ వ్యవసాయ కార్మికసంఘానికి ఉప్పారాములమ్మ, మారం ఈశ్వరమ్మ, గొంది నర్సమ్మ, బోయం లక్ష్మయ్య, కుంజా పద్దయ్య, ఉయికా ముత్తమ్మ మర్సం మారయ్య, ఇరసా పోతయ్య కుంజా లక్ష్మయ్య, కోర్సా రాజు లతో ఒక కమిటీని ఎన్నుకున్నారు.

వ్యవసాయ కార్మిక కూలీ రేట్లు ఆడవారికి రు. 4 మగవారికి రు. 6 యివ్వాలని కోరుతూ తీర్మానించారు.

మధిర పట్టణ శాఖా మహాసభ

మధిర జూలై 6

ఖమ్మంజిల్లా మధిర పట్టణ కమ్యూనిస్టు పార్టీ శాఖా మహాసభ శ్రీ మందడపు సుబ్బారావు అధ్యక్షతన తాలూకా పార్టీ కార్యాలయంలో జరిగింది.

శ్రీ కంభంపాటి రామకోటి కార్యదర్శి నివేదిక ప్రవేశ పెట్టారు. జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ బానిరెడ్డి వెంకటపతి మహాసభకు హాజరై సందేశం యిచ్చారు. పార్టీ ప్రజాసంఘాల నిర్మాణం, భవిష్యత్ కార్యక్రమంపై చర్చించి అనేకమంది నూతన సభ్యులచే ప్రతిన చేయించారు.

అనంతరం శ్రీ కంభంపాటి రామకోటి శాఖా కార్యదర్శిగా, శ్రీ దాచేపల్లి వెంకటేశ్వర్లు సహాయ కార్యదర్శిగా, మరో 9 మందితో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

ఇటీవల విజయవాడలో కిరాయి గూండాలచే హత చేయబడిన విజయవాడపట్టణ ట్రేడ్ యూనియన్ నాయకులు శ్రీ టి. రాధాకృష్ణ మూర్తికి మహాసభ జోహార్లర్పించింది.

మడుపల్లిలో పార్టీ జనరల్ బాడీ

మధిర తాలూకా మడుపల్లి గ్రామంలో జూన్ 30 న కమ్యూనిస్టుపార్టీ జనరల్‌బాడీ శ్రీ కొర్సి పుల్లయ్య అధ్యక్షతన జరిగింది.

జిల్లా కమ్యూనిస్టు సమితి సభ్యులు శ్రీ తిరుపతి వెంకటేశ్వరరావు దేశ రాజకీయ పరిస్థితులపై రిపోర్టిచ్చారు. మధిర పట్టణ యువజన సమాఖ్య నాయకులు శ్రీ మంద సత్య మధు, మడుపల్లి శాఖ కార్యదర్శి శ్రీ యామగండుల వెంకయ్య, శ్రీ కె అంజయ్య కూడా మాట్లాడారు, శ్రీ టి. రాధాకృష్ణ మూర్తి మృతికి సంతాపం వెలిబుచ్చారు.

మధిర పట్టణ యువజన సమాఖ్య సమావేశం

మధిర పట్టణ యువజన సమాఖ్య సమావేశం శ్రీ సవరం సత్యనారాయణ అధ్యక్షతన జూన్ 28 న జరిగింది మధిరలో 100 మంది యువకులు సమాఖ్యలో సభ్యులుగా చేరారు.

శ్రీ ఎం. మధు కన్వీనర్‌గా. శ్రీయుతులు బిక్కి రాజేంద్రకుమార్, రాంశెట్టి వెంకటేశ్వర్లు, మండవ వెంకటేశ్వరరావు, సవరం సత్యనారాయణలతో కమిటీ ఏర్పాటైంది.

ఈ సమావేశంలో శ్రీయుతులు కంభంపాటి రామకోటి, మధు యువజన సమాఖ్య కార్యక్రమాన్ని వివరించారు.

పట్టణంలో బస్ స్టేషన్ త్వరలో ఏర్పాటు చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

మార్క్సిస్టుపార్టీ యువజన సంఘానికి రాజీనామా

మధిర పట్టణంలో మార్క్సిస్టుపార్టీ యువజన సంఘానికి కోశాధికారిగా వున్న శ్రీ శరకర శెట్టి నాగేశ్వరరావు రాజీనామా చేసి, అఖిలభారత యువజన సమాఖ్య, మధిర శాఖలో సభ్యులుగా చేరుటకు నిర్ణయించుకున్నారు.

గతంలో మార్క్సిస్టుపార్టీ సానుభూతి పరులుగావున్న శ్రీ రాములు ఆ పార్టీ అవలంబిస్తున్న అతివాద, అవకాశవాద పద్ధతులతో రాజకీయాలతో విసుగెత్తి యీ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

పరిశ్రమల ఆవరణల్లో చెట్ల పెంపకం

హైదరాబాద్, జూలై 7

పెద్దపరిశ్రమల ఆవరణలో చెట్లనుపెంచేందుకు తగు చర్యలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటోంది.

దీనివల్ల వాతావరణ కాలుష్యం తగ్గడమేకాక, చాలకాలమైన పేడినుండి కార్మికులకు రక్షణ వుంటుందని కార్మికమంత్రి శ్రీ టి అంజయ్య నేడిక్కడ పత్రికల వారితో అన్నారు. ఈ విషయంలో అవసరమైతే రాష్ట్ర లెజిస్లేచర్‌లో బిల్లు ప్రవేశపెడతామన్నారు. ఈ పథకాన్ని చేపట్టగలమని ప్రభుత్వం యాజమాన్యాలతో ఉన్న రామగుండం ఎరువుల కర్మాగారం స్వచ్ఛందంగా ముందు కొచ్చిందని అంజయ్య తెలిపారు.

తంగల్ మృతికి శ్రీ మీనన్ సంతాపం

తిరువనంతపురం జూలై 7

కేరళరాష్ట్ర ముస్లింలీగ్ అధ్యక్షులు శ్రీ పి తంగల్ మృతి ముస్లిం లీగ్‌కేగాక యావత్ రాష్ట్రానికి కూడా నష్టమని ముఖ్యమంత్రి శ్రీ సి అచ్యుతమీనన్ ఒక సంతాప సందేశంలో పేర్కొన్నారు.

క్లిష్టమైన సమస్యల పరిష్కారానికి సరైన నిర్ణయం తీసుకొనే కొద్దిమందిలో తంగల్ ఒకరని ఆయన పేర్కొన్నారు.

శాంతి-స్నేహ సంఘాల కార్యకర్తల అధ్యయన తరగతుల వాయిదా

గుంటూరు, జూలై 8

శాంతి స్నేహ సంఘాల కార్యకర్తలకు ఒంగోలుజిల్లా గిద్దలూరులో యీ నెల 11, 12, 13 తేదీలలో జరగవలసిన అధ్యయన తరగతులు వాయిదా పడినట్లు ప్రభుత్వ శాంతి సంఘ సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ గూడవల్లి నాగేశ్వరరావు ప్రకటించారు. తరగతులు జరుగు తేదీలను త్వరలో ప్రకటించగలమని పేర్కొన్నారు.

విశాలాంధ్ర

1975 జులై 9 బుధవారం

భారత్ - వియత్నాం స్నేహ సంబంధాలు

ఆధునిక యుగంలో ఆసియా ఖండంలో అత్యంత కిరాతకమైన మారణహోమానికి ఒడిగట్టిన అమెరికా సామ్రాజ్యవాదాన్ని చితుకచేసిన విప్లవశక్తి వియత్నాం. జాతీయ స్వాతంత్ర్యం స్వేచ్ఛలకై ముందు ఫ్రెంచి సామ్రాజ్యవాదాన్ని తర్వాత అమెరికా సామ్రాజ్యవాదులను ప్రతిఘటించిన వియత్నాం సాహసోపేతమైన వీరగాథలకు మారుపేరైంది. విప్లవ రథ సారథి మహనీయుడు హోచిమిన్ నేతృత్వాన దాదాపు మూడు దశాబ్దాలు సాగిన వీర వియత్నాం విప్లవ మహా సంగ్రామం జాతీయ విముక్తి ఉద్యమాల ఇతిహాసంలో ప్రముఖంగా, ప్రశస్తంగా ఉగ్గడింపదగిన మహోజ్వల ఘట్టం.

ప్రపంచ వ్యాపంగా సామ్రాజ్యవాద వ్యతిరేక శక్తుల శాంతి, స్వాతంత్ర్య, స్వేచ్ఛలకై పోరాడుతున్న ప్రగతిశీల జాతీయ విముక్తి ఉద్యమాల మన్ననలకు పాత్రమైన ఆ మహా విప్లవ దేశంపట్ల, ప్రజల పట్ల భారత ప్రజలు సంఘీభావాన్ని ప్రకటించారు. సామ్రాజ్యవాద వ్యతిరేకత ఉమ్మడి ఆశయంగా గల భారత్ - వియత్నాం సంబంధాలు స్నేహ పూర్వకంగా వున్నాయి. శక్తివంతమైన అమెరికా సామ్రాజ్యవాదంపై అంతిమ విజయం సాధించిన కొద్ది రోజులలోనే లోక్ సభ స్పీకర్ శ్రీ ఢిల్లాన్ నాయకత్వాన భారత్ పార్లమెంటరీ ప్రతినిధివర్గం యిటీవల ఉత్తర వియత్నాంలో పర్యటించింది. వియత్నాం లావోస్, కాంబోడియాలలో పరాజయం పాలైన అమెరికా సామ్రాజ్యవాదం తిరిగి నయా వలసవాద కుటిలకు దక్షిణాసియా ప్రాంతాన్ని రంగస్థలంగా చేసుకోనున్న తరుణంలో భారతదేశం తరపున అధికార పూర్వకమైన పార్లమెంటరీ ప్రతినిధివర్గం జరిపిన పర్యటనవల్ల యిప్పటికే స్నేహ సంఘీభావ పూర్వకంగా వున్న భారత్ - వియత్నాం సంబంధాలు మరింత దృఢతరమవుతాయనడంలో సందేహం లేదు.

హిందూ మహాసముద్ర ప్రాంతంలో అమెరికా సామ్రాజ్యవాదుల కుట్రలకు అంతరంగికంగా వారి తాబేదారుల కుహకాలకు వ్యతిరేకంగా భారత ప్రజలు జరుపుతున్న పోరాటానికి వీర వియత్నాం ప్రజలు తమ తోడ్పాటును ప్రకటించారు. ఈ సంఘీభావమే భారత పార్లమెంటరీ ప్రతినిధివర్గం హనోయ్ లో అధికారులతో జరిపిన చర్చల సందర్భంలోనూ భారతదేశంపై వివిధ ఉత్తర వియత్నాం పత్రికలు ప్రచురించిన వ్యాఖ్యల్లోనూ వ్యక్తమైంది. సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో భారత్ లోని ప్రగతిశీల శక్తులకు వియత్నాం అండదండలు మహోత్తేజాన్ని కలిగిస్తాయనడం నిర్వివాదాంశం.

అమెరికా సామ్రాజ్యవాదం రెండు దశాబ్దాలు కొనసాగించిన పాశవిక దాడులలో వియత్నాం, లావోస్, కంబోడియాలు అపార నష్టానికి గురైనవి. లక్షలాది ప్రజల ప్రాణనష్టం, అంతకుమించి ఎన్నోరెట్లు ఆర్థిక విధ్వంసం జరిగింది. ఇప్పుడా నష్టాల నుండి కోలుకొని ప్రగతి పథంలో సాగడానికి అవసరమైన మహత్తర పునర్నిర్మాణ కార్యక్రమంలో వియత్నాం ప్రజలు నిమగ్నమైవున్నారు. వారి ఈ కృషి సాధ్యమైనంతటి గొప్ప స్థాయిలో చేయూత నివ్వాల్సిన కర్తవ్యం ప్రపంచ సామ్రాజ్యవాద వ్యతిరేక శక్తులపై వుంది. ఈ కర్తవ్యంలో భారతదేశం తనవంతు పాత్ర నిర్వహించడానికి సంసిద్ధంగా వున్నట్లు మన విదేశాంగ మంత్రి శ్రీ వై. బి. చావన్ యిటీవల ఒక ఇంటర్వ్యూలో స్పష్టం చేశారు. ఈ భావనకు నిర్దిష్ట స్వరూపం యివ్వడం తక్షణమే ఆచరించి చూపడం వల్ల ఉభయ దేశాలమధ్య నెలకొనివున్న స్నేహ సంబంధాలు సామ్రాజ్యవాద వ్యతిరేక సంఘీభావం మరింత బలపడతాయని ఆశిస్తున్నాం.

కడపజిల్లా యువజన సమాఖ్య కార్యవర్గ సమావేశం

కడప, జులై 8

కడపజిల్లా యువజన సమాఖ్య కార్యవర్గ సమావేశం జూన్ 28న అధ్యక్షులు శ్రీ కె. లింగమూర్తి అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర సమాఖ్య నాయకులు శ్రీ వి. కె. ఆదినారాయణరెడ్డి ప్రస్తుత రాజకీయ పరిస్థితిని వివరించారు. శ్రీ లింగమూర్తి యువజన సమాఖ్య రాష్ట్ర కౌన్సిల్ నిర్ణయాలను వివరించారు.

జిల్లాలో జులై 15 నాటికి 7 వేల సభ్యత్వం చేర్పించాలని తీర్మానించారు. ఇప్పటికి 1085 సభ్యత్వం చేర్పించారు.

రాష్ట్ర యువజన సమాఖ్య మహాసభకు 30 మంది ప్రతినిధులను ఎంపికచేయాలని తీర్మానించారు.

రాయలసీమ కృష్ణానదీజలాల సమస్య విషయమై ముఖ్యమంత్రికి సమర్పించే మహజరుపై 40 వేల సంతకాలు సేకరించాలని నిర్ణయించారు. ఇప్పటికి 8 వేల సంతకాలు సేకరించారు.

జిల్లాలో కార్మిక ఆందోళనపై జిల్లా సమాఖ్య కార్యదర్శి శ్రీ బి. వీరారెడ్డి నివేదిక నిచ్చారు. జరిగిన మహాసభ జమా ఖర్చులను శ్రీ చెన్నకేశవరెడ్డి సమర్పించారు.

విజయనగరంలో ప్రజానాట్యమండలి ఉత్సవాలు

విజయనగరం జులై 4

విజయనగరంలో ప్రజా నాట్యమండలి ఉత్సవాలను సెప్టెంబరు 1 నుండి 3 వరకు మూడు రోజులు జరపాలని, చివరి రోజు నాజరు రాజారావు వర్ధంతి జరపాలని జూన్ 26న శ్రీ డి. వి. సంపత్ కుమార్ అధ్యక్షతన సమావేశమైన పట్టణ ప్రజానాట్యమండలి కార్యవర్గం తీర్మానించింది.

విశాఖజిల్లా ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి అధ్యక్షులు శ్రీ వి. నాగభూషణం ప్రధాన కార్యదర్శి శ్రీ నల్లూరి వెంకటేశ్వర్లుతోపాటు అనేకమంది సినీకళాకారులను, ప్రముఖ విద్యావేత్తలను, రచయితలను ఆహ్వానించాలని నిర్ణయించారు.

ప్రతిరోజూ వివిధ రంగాలపై ప్రజా నాట్యమండలి మహత్తర కర్తవ్యంపై సెమినారు ఏర్పాటు చేయాలని, స్థానిక కళారూపాల ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని, చివరి రోజు 'చైర్మన్', 'దేశం కొంచెం మారింది' ప్రదర్శించాలని తీర్మానించారు.

భారతదేశ పరిణామాలపై పశ్చిమదేశాల మొసలికన్నీరు

ప్రావ్దా విమర్శ

మాస్కో, జులై 7

భారతదేశంలో ప్రజాస్వామ్యం అంతరించిపోయిందంటూ మొసలి కన్నీరు కారుస్తున్న పశ్చిమదేశాల వర్గాలను సోవియట్ కమ్యూనిస్టు పత్రిక ప్రావ్దా తీవ్రంగా విమర్శించింది.

అంతర్జాతీయ పరిణామాలపై ఒక వ్యాఖ్యానాన్ని ప్రచురిస్తూ అంతర్జాతీయ దేశీయ మితవాద శక్తులను ఎదుర్కొనేందుకు ఉద్దేశించిన భారత ప్రభుత్వ చర్యలపై పశ్చిమదేశాల వర్గాలు విరుచుకుపడుతున్నాయని ఆ పత్రిక పేర్కొన్నది. భారత పురోగతికి అడ్డుపడుతున్న ఛాందస నిరోధక శక్తులు పూర్తిగా భారతదేశ వ్యవహారాలలో జోక్యం కల్పించుకుంటున్నట్లు, ఎట్టి మినహాయింపు లేకుండా మితవాద శక్తుల కొమ్ము కాస్తున్నాయి. శ్రీమతి ఇందిరాగాంధీ ప్రభుత్వ వ్యతిరేకంగా పోరాటానికి భారతదేశ ప్రగతి నిరోధక శక్తులను ఈ పత్రికలు రెచ్చగొడుతున్నాయి" అని ప్రావ్దా తెలిపింది.

భారతదేశంలోనే ప్రభుత్వం తీసుకున్న దృఢమైన చర్యలను ప్రజలు బలపరుస్తున్నారు.

ఇప్పటివరకు అందిన వార్తల ప్రకారం ప్రభుత్వ చర్యలు సానుకూల ఫలితాలనిస్తున్నాయి. ఇటీవల కొద్ది రోజులుగా నిత్యావసర వస్తువుల ధరలు తగ్గుతున్నట్లు వార్తలు తెలుపుతున్నాయి.

పశ్చిమదేశాల మితవాద వర్గాలతో చేతులు కలుపుతూ శ్రీమతి గాంధీ ప్రభుత్వాన్ని విరుద్ధంగా పెకింగ్ ఆరోపించటాన్ని ప్రావ్దా తీవ్రంగా విమర్శించింది.

"ఇటీవల ప్రభుత్వ చర్యలను సమర్థించుకుంటూ భారత ప్రభుత్వం ప్రాంతీయ దేశాల ప్రధాన సంబంధాలకు పెకింగ్ మంగళం పలికిందు. ఆసియా ప్రజలు అలాగే ప్రపంచ ప్రజల మధ్య శాంతి బంధాలను సంఘటితం చేసుకునేందుకు నయా వలసవాద వ్యతిరేక పోరాటం పెకింగ్ నాయకులకు మనస్కరించదు".

హైదరాబాద సిటి కాంగ్రెస్ కార్యకర్తల హర్షం

హైదరాబాద్ జులై 5

సిటీ కాంగ్రెస్ ఆఫీసు బేరర్లు శాసనసభ్యులు పార్లమెంటు సభ్యులు నిన్న సాయంత్రం సిటీ కాంగ్రెస్ ఆఫీసులో సమావేశమై ప్రధాని ప్రకటించిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమంపట్ల హర్షం ప్రకటించారు.

సమావేశానికి సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ యస్. ఆర్. వెంకటేశం అధ్యక్షత వహించారు.

సమావేశంలో కార్మికమంత్రి శ్రీ టి. అంజయ్య ప్రసంగిస్తూ 20 అంశాల కార్యక్రమ ప్రాధాన్యాన్ని వివరించి, సామాన్య ప్రజల సంక్షేమానికి ప్రభుత్వ నిర్ణయాలను అమలు పరచాల్సిన అవసరం ఉన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తలు నగరంలోని కాలనీలలో నియోజక వర్గాలలో గ్రూపు సమావేశాలు జరపాలని కోరారు.

సింధ్ కాంగ్రెస్ కార్యకర్తల హర్షం

కేరళ, తమిళనాడు, కర్నాటక ఆంధ్రప్రదేశ్ (దక్షిణ మండలం)కు చెందిన సింధ్ కాంగ్రెస్ కార్యకర్తల సమితి సమావేశం దాదా జశానంద్ రాష్ట్రపతి అధ్యక్షతన జరిగింది.

ప్రధాని 20 అంశాల ఆర్థిక కార్యక్రమానికి హర్షం వెలిబుచ్చుతూ సమావేశం తీర్మానించింది.

తమిళనాడులో ప్రదర్శనపై 6 వారాల నిషేధం

భారత రక్షణ నిబంధనల కింద తమిళనాడు 6 వారాలపాటు ప్రదర్శనలు నిర్వహించడాన్ని, బాటలో పాల్గొనడాన్ని నిషేధిస్తూ ప్రభుత్వం నిన్న ఉత్తర్వు చేసింది.

పత్రికల మూసివేత

కొచ్చిన్ నుండి వెలువడే సాయంత్రం దిన పత్రిక "రాష్ట్రవర్తి" కార్యాలయానికి పోలీసులు సీలు వేసి, ఆ పత్రిక ఎడిటర్ ను అరెస్టు చేశారు.

క్విలాన్, కొట్టాయం, తలగేచేరి, కాలికట్లోని ఆర్. ఎస్. ఎస్. కార్యాలయాలను పోలీసులు నిన్న సీల్ చేశారని అధికార వర్గాలు తెలిపాయి.

శ్రీనగర్ లోని జమాతే ఇస్లామి కార్యాలయానికి, జమ్మూలోని ఆర్ ఎస్. ఎస్. ఆనందమార్గ కార్యాలయాలకు, శ్రీనగర్ లోని జమాతే ఇస్లామీ దినపత్రిక 'అజాన్' ముద్రణాలయానికి నిన్న పోలీసులు సీలు వేశారు.

నిషేధాజ్ఞలు

అత్యవసరం ఎదురుబదల దరల జాబితాలు పెట్టె నిబంధనల అమలు దొంగనిల్వలు బ్లాక్ మార్కెటింగ్ పై ప్రతిచర్యలకు "నిఘా దళాలు" ఏర్పరచాలని కేరళ ప్రదేశ్ యూత్ కాంగ్రెస్ నిర్ణయించింది.

తూర్పు జర్మనీలో భారతీయుల ప్రకటన

భారత ప్రగతి, ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ప్రధాని శ్రీమతి గాంధీ అధికారం కొనసాగిస్తున్నట్లు దాడులను ఖండిస్తూ తూర్పు జర్మనీలోని భారతీయులు ప్రధానికి అండగా వుంటారు.

విశాలాంగల దేశభక్తులంతా శ్రీమతి గాంధీ ప్రారంభించిన ప్రజాతంత్ర విధానాల వెనుక సమీకృతులు కావాలని తెలిపారు.

బెంగుళూరులో ఆహార ధాన్యాల ధరల తగ్గుదల

బెంగుళూరు జులై 7

బెంగుళూరులో గత వారం రోజులలో ఆహార ధాన్యాల ధరలు తగ్గుముఖం పట్టాయని యు.ఎన్.ఐ. సర్వేలో వెల్లడయింది.

క్వింటాల్ రు. 280 ఉన్న నాణ్యమైన బియ్యం ధరలో అత్యవసర పరిస్థితి ప్రకటన తర్వాత 4 రూపాయలు తగ్గింది. ముతక ధాన్యం ధర రు. 5 నుండి రు. 10 వరకు తగ్గింది. మధ్యరకం ధాన్యం ధర రు. 2 మాత్రమే తగ్గింది. రాగి గోధుమ జొన్న ధరల్లో ఎలాంటి మార్పు లేదు.

కడలూరులో ధాన్యం స్వాధీనం

రు. 2, 6 000 విలువగల 1547 బస్తాల ధాన్యం, 180 బస్తాల బియ్యం అక్రమ రవాణా చేయకుండా నిన్న అధికార్లు పట్టుకున్నారు. 15 లారీలను స్వాధీనం చేసుకున్నారు.

రాయబరేలిలో 61 మంది అరెస్టు

గోధుమ లెవీ సేకరణకు సంబంధించి 61 మంది రాయబరేలిలో అరెస్టు చేశారు. వారిలో 49 మందికి తిరిగి బెయిలు ఇచ్చారు. రాయబరేలి జిల్లాలో గోధుమ సేకరణ లక్ష్యం 63 555 క్వింటాలు కాగా ఇప్పటికి 60 వేల క్వింటాళ్ళు సేకరణ జరిగింది.

నేపాల్ బియ్యం ధర తగ్గింపు

నేపాల్ బియ్యం టోకు ధరను దర్భే వారం మరింత తగ్గింది క్వింటాల్ రు 410కి అమ్మకాలు చూస్తామని ద్యాకకం వ్యాపారుల యూనియన్ నిన్న కౌన్సిల్ ప్రకటించింది.

ప్రస్తుతం ఈ ధర రు. 435 ఉంది.

35 మంది ఉద్యోగుల డిస్మిస్

కాశ్మీర్ ప్రభుత్వం చర్య

శ్రీనగర్, జులై 7

ప్రభుత్వ సర్వీసు నిబంధనలు ఉల్లంఘించిన 35 మంది ప్రభుత్వోద్యోగుల్ని జమ్మూ కాశ్మీర్ ప్రభుత్వం వెంటనే అంతరంగిక భద్రతా చట్టం క్రింద తొలగించింది.

వారిలో ఒకటి రెండు రోజుల్లో క్రమశిక్షణా చర్య తీసుకోవడం జరిగిందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి యస్ బెనర్జీ విలేకరులతో అన్నారు.

ప్రభుత్వ సర్వీసు నిబంధనలను ఉల్లంఘించిన మీదట రాజకీయ కార్యకలాపాలలో పాల్గొంటూ కొద్దిమంది తిరస్కారభావం ప్రదర్శించడంవల్లనే వీరిని నిర్బంధంలోకి తీసుకోవాలని నిర్ణయించినట్లు ప్రధాన కార్యదర్శి తెలియజేశారు.

ఎవరైనా సరే యిలాంటి చర్యల్లో పాల్గొంటే సహించబోమని, అలాంటి వారిని అవసరమైతే ఉద్యోగాల్లోనుండి తొలగించే లాంటి ప్రముఖ చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు.

బొంబాయిలో 21 మంది అరెస్టు

బొంబాయి, జులై 7

చెడు ప్రవర్తన నేరారోపణపై 15 మంది గూండాలను, పదిమంది ప్రమాదకర కుంభకోణానికి సంబంధించిన నేరస్తులు 6 మందిని అంతరంగిక భద్రతా చట్టం మేరకు నగర పోలీసులు నిన్న నిర్బంధంలోకి తీసుకున్నారు.

దేశీ మారక ద్రవ్య నిబంధనల్ని ఉల్లంఘించిన వారు హాజీ మస్తాన్ సుకుర్ 'యా ఇద్దా ఇసాక్ అబురహాజి, అహ్మద్ ఖన్నాన్, సిద్దిఖీకరీమ్ మహమ్మద్ కాశిమ్ మహమ్మద్ అల్వానీ, ఇస్మాయిల్ గులాబ్ అడీ బోస్.

వ్యాసరచన పోటీ

నుగొంక జూన్ 25

1975 జులై 24 వ తేదీన నుగొంక గ్రామ పంచాయితీ ఆవరణలో శ్రీ ప్రజాకవి జాషువా కవితా వర్ధంతి సందర్భంగా ఆ మహాకవి విరచితమైన "కొత్తలోకం" కావ్యంపై వ్యాస రచన పోటీ నిర్వహించబడును. "కొత్తలోకం" ద్వారా కవి ప్రస్తుత సమాజానికి అందించిన సందేశమేమిటి? అనే అంశంపై అరతావుని కాగితం 10 పేజీలకు తగ్గకుండా 15 పేజీలకు మించకుండా వ్యాసం వ్రాయాలి. రచన ఒక వైపునే వ్రాయాలి. వ్యాసరచనకు చివరి తేదీ జులై 10. ఈ పోటీలో నెగ్గినవారికి ప్రథమ బహుమతి రు. 116 లు, ద్వితీయ బహుమతి రు. 58 లు. (అర్ధనూట పదహారులు)

వ్యాసం ఒక కాపీని ఈ క్రింది చిరునామాకు పంపాలి.

ఎ. నాగారావు (ప్రెసిడెంటు)
జాషువా సాంస్కృతిక సంఘం పెద
వినుకొండతాలూకా, గుంటూరుజిల్లా

కాజలోని సమితి ప్రాథమిక స్కూలు దుస్థితి

కాజ జులై 4

దుగ్గిరాల సమితిలోని కాజ గ్రామ సమితి ప్రాథమిక పాఠశాలకు సంబంధించిన పాకలు వర్షం పడితే కారుతున్నాయి. దూలాలు కూడా కూలిపోవడానికి సిద్ధంగా వున్నాయి.

పిల్లలు అక్కడ కూర్చుండి చదువుకొనే అవకాశం లేకుండాపోయింది. వెంటనే అధికారులు జోక్యం చేసుకొని బాగు చేయించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

రాధాకృష్ణమూర్తి మృతికి సంతాపం

విజయవాడ సిటీ ట్రేడ్ యూనియన్ నాయకుడు శ్రీ జి. రాధాకృష్ణమూర్తి మృతికి కాజ గ్రామ కమ్యూనిస్టు శాఖ సంతాపం తెలియజేసింది.

వారి కుటుంబానికి సానుభూతి ప్రకటిస్తూ, ఆయనను హత్యచేసిన గూండాలను వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరింది.

నెల్లూరుజిల్లా వార్తలు

పర్వేపల్లి కాల్వ నుంచి నేరుగా పెనుబర్తి గ్రామానికి నీటి సరఫరా

నీటి పారుదలశాఖ మంత్రి శ్రీ ఆనం వాగ్దానం

నెల్లూరు, జులై 8

పర్వేపల్లి కాల్వనుండి నేరుగా పెనుబర్తి గ్రామానికి చెందిన చెరువుకు నీరు సరఫరా చేసేందుకు తగినంత సహాయం చేయగలనని, రక్షిత నీటి పథకం ఏర్పాటుకు తగిన ప్రభుత్వ సహకారానికి కృషి చేయగలనని నీటి పారుదలశాఖమంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి పెనుబర్తి గ్రామ ప్రజల నుద్దేశించి ప్రసంగిస్తూ వాగ్దానం చేశారు.

ఈ పథకం గురించి పరిశీలన చేయవలసిందిగా ఆయన సూపరింటెండెంటు ఇంజనీర్ కు చెప్పారు.

శ్రీ జానకూరు మోహన రామిరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాటాడారు.

శ్రీ చింతలపల్లి గోపాలరెడ్డి మంత్రికి మెమోరాండం సమర్పించారు. శ్రీ పి. పి. శేషారెడ్డి (బ్లాక్ పి సి సి కార్యదర్శి) శ్రీ ఎ.వి. కృష్ణారెడ్డి (కలిగిరి సమితి ప్రెసిడెంట్), డి. రాఘవరెడ్డి కూడా ప్రసంగించారు.

స్టేట్ బ్యాంకు నూతన శాఖ ప్రారంభోత్సవం

నెల్లూరు స్టేట్ బ్యాంకు బ్రాంచి ప్రవేశపెట్టిన నూతన పథకం "కిచెన్ గార్డెన్ స్కీమ్" (ఇళ్ళ వద్ద కూరగాయల పెంపకం)ను మంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి ప్రారంభోత్సవం చేస్తూ యీ పథకాన్ని గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరింప చెయ్యాలని, అక్కడే దీని ప్రయోజనం ఎక్కువగా వుంటుందని సూచించారు.

ఈ పథకం క్రింద రు. 500 మొదలు రు. 1000 వరకు రుణాలు మంజూరు చేయడానికి యీ పథకం నెల్లూరు పట్టణానికి పరిమితం చేయబడింది.

ఈ ప్రారంభోత్సవ సభకు నెల్లూరు వ్యవసాయశాఖ డైరెక్టరు టి. కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. మాజీ పార్లమెంటు సభ్యులు శ్రీ ఆర్ ఎల్ రెడ్డి టెక్నికల్ ఆఫీసర్ శ్రీ ఎన్. రామారావు మాట్లాడారు. ముందుగా బ్యాంకు బ్రాంచి మేనేజర్ శ్రీ ఎం. శ్రీనివాసులు స్వాగతం చెప్పారు. శ్రీ ఎ. పద్మనాభయ్య వందన సమర్పణ చేశారు.

గ్రంథాలయము ప్రారంభం

కావలి తాలూకా చెన్నాయపాలెం మోదె పెంచలయ్య శాఖా గ్రంథాలయాన్ని చిన్న నీటిపారుదలశాఖ మంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు శ్రీ నాగిరెడ్డి హరిశ్చంద్రారెడ్డి మోదెపు కమలారెడ్డి, శ్రీ రేబాల దశరథరామిరెడ్డి, మంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి ప్రసంగించారు.

ఇస్కపల్లి సముద్రతీరం వెళ్లేవారు మంత్రికి వినతిపత్రం యిచ్చారు.

చెన్నారాయునిపాలెంనకు రోడ్డు వేయాలని ఈ సందర్భంగా శ్రీ మేనకూరు గోపాలకృష్ణారెడ్డి, వాగ్దానం చేశారు.

హార్టీ మోపూరు అప్పర్ ప్రైమరీ స్కూలు భవన ప్రారంభం

నెల్లూరుజిల్లా ఇబ్బిరెడ్డి సమితి హార్టీ మోపూరులో నామరెడ్డి మెమోరియల్ అప్పర్ ప్రైమరీ స్కూలు భవనాన్ని శాసనసభ స్పీకరు శ్రీ ఆర్. దశరథరామిరెడ్డి ప్రారంభోత్సవం చేస్తూ దాన భవనంలో ఉన్నత పాఠశాల విద్యార్థులకు 60 వేల విలువగల భవనం దానం చేసిన శ్రీ కాకాని వేణుగోపాలరెడ్డి కుటుంబాన్ని ప్రశంసించారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు సాంఘిక సంక్షేమశాఖ మంత్రి శ్రీ కాకం రామమూర్తి అధ్యక్షత వహిస్తూ ప్రభుత్వ సహాయంమీదనే ఆధారపడకుండా ప్రజలే గ్రామాల అభివృద్ధికి కృషి జరగాలని కోరారు.

ఈ సందర్భంగా మంత్రి హరిజనులకు 60 యిళ్ల స్థలాల పట్టాలు ప్రదానం చేశారు. ఈ స్కూలుకు హైస్కూలు వసతి గుర్తింపు యీ సంవత్సరమే పరిశీలిస్తామని కూడా ఆయన వాగ్దానం చేశారు.

గ్రామ పంచాయతీ తరపున సర్పంచ్ శ్రీ రేబాల వెంకటరెడ్డి సమితి తరపున శ్రీ ఎం. బాలకృష్ణారెడ్డి ఆహ్వానితులకు స్వాగతం చెప్పారు. మాజీపార్లమెంటు సభ్యులు శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డి దాతను కొనియాడారు. ఈ సందర్భంగా మిమిక్రి కళాకారుడు శ్రీ వేణుమాధవ్ ను కూడా సన్మానించారు. ఆయన మిమిక్రీ ప్రదర్శనకూడా యిచ్చారు.

శ్రీ వెంకట్రామానాయుడు జన్మదినోత్సవం

"జమీన్ రైతు" పత్రిక తొలి సంపాదకుడు కీ.శే. వెంకట్రామానాయుడు జన్మదినోత్సవం జూన్ 28న ఎస్. జి. రంగా అధ్యక్షతన నెల్లూరుటౌన్ హాలులో జరిగింది.

శ్రీయుతులు గోరాశాస్త్రి, రామానాయుడు జర్నలిజం స్థానం గురించి మాటాడారు.

ఈ సందర్భంగా శ్రీ గోరాశాస్త్రికి శ్రీ టి. పార్థసారథి శాలువ, మొమెంటోను యిచ్చి సత్కరించారు.

శ్రీ నాగినేని వెంకయ్య, శ్రీ వెంకట్రామానాయుడు కృషిని కొనియాడారు. ప్రారంభంలో జమీన్ రైతు సబ్ ఎడిటర్ శ్రీ పి. గోపాలకృష్ణ స్వాగతం పలికారు.

షెడ్యూల్డు కులాల ఉద్యోగులకు చౌక డిపో

నెల్లూరులోని షెడ్యూల్డు కులాల ఉద్యోగుల సంక్షేమ సంఘం సభ్యులకు జూన్ 28న ఒక చౌక డిపోను జిల్లా రెవిన్యూ అధికారి శ్రీ హెచ్. కె బాబు ప్రారంభోత్సవం చేశారు.

దర్గామిట్ట విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో హిమ్మత్ బిల్డింగ్ కొరకు రెండు ఎకరాలు కేటాయించాలని కోరిన ప్రతిపాదన త్వరలో పూర్తిచేయబడుతుందని ఆయన అన్నారు. ఈ అసోసియేషన్ సభ్యులకు పంపిణీకై నెలకు 20 క్వింటాళ్ళ బియ్యం మంజూరు చేయబడింది.

ఈ సందర్భంగా జరిగిన సభకు సబ్ కలెక్టర్ శ్రీ బి దానం అధ్యక్షత వహించారు. అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ పి. పెంచలయ్య మాటాడారు. ముందుగా కార్యదర్శి శ్రీ పిచ్చయ్య స్వాగతం చెప్పారు.

లారీ డ్రైవరు, యజమాని అరెస్టు

మంతూరు, జులై 7

5,000 రూపాయల విలువచేసే రైల్వే ఇనుప సరుకును దొంగిలించి అక్రమంగా రవాణా చేస్తున్న ఒక లారీ డ్రైవరును, అతని యజమానిని గత రాత్రి రైల్వే రక్షణ దళం పాడిల్ వద్ద అరెస్టు చేసింది.

ప్రదేశ్ గీత పనివారల సంఘం రెండవ మహాసభ

సూర్యాపేటలో ఆగస్టు 9, 10 తేదీలలో ; ఆహ్వాన సంఘం ఏర్పాటు

నల్గొండ జులై 3

ఆంధ్రప్రదేశ్ గీత పనివారల సంఘ రెండవ మహాసభ సూర్యాపేటలో ఆగస్టు 9, 10 తేదీలలో జరపాలని నల్గొండజిల్లా నకిరేకల్లులో జరిగిన గీత పనివారల సంఘ కార్యకర్తల విస్తృత సమావేశం నిర్ణయించింది.

గ్రామ సర్పంచ్ శ్రీ కొండ్రగంటి అధ్యక్షతన జూన్ 24వ తేదీన జరిగిన యీ సమావేశానికి సూర్యాపేట రామన్నపేట నల్గొండ, మిర్యాలగూడెం తాలూకాలనుండి కార్యకర్తలు హాజరయ్యారు. ప్రదేశ్ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ బి. నర్సింహ పాల్గొన్నారు. సమావేశంలో పై మేరకు జరిగిన తీర్మానాన్ని యీ సమావేశం ఏకగ్రీవంగా ఆమోదిస్తూ, ఆహ్వాన సంఘాన్ని ఎన్నుకొన్నది.

శ్రీ చెరుకు ఐలయ్యగౌడ్ అధ్యక్షులుగా, శ్రీయుతులు అనంతుల మల్లిరాములు, బూరుగుపాటి, కొండ నాగులు, దామ ప్రకాశం, మెసాగౌడు బోగు రంగారాయ ఉపాధ్యక్షులుగా, శ్రీ చన్నమాని ప్రధాన కార్యదర్శిగా, హర్షవర్ధన్ విజ్ఞాన కార్యదర్శిగా, శ్రీ సంగాల శంకరిగౌడ్ కోశాధికారిగా, శ్రీయుతులు పి. నర్సింహారావు, అక్కయ్య, మరో 42 మంది సభ్యులతో ఆహ్వాన సంఘం ఎన్నుకోబడింది.

నక్కపల్లి గీత కార్మికుల సభ

నక్కపల్లి, జూన్ 29

విశాఖజిల్లా యలమంచిలి తాలూకా పాయకరావుపేట రేంజి గీత కార్మికుల సభ జూన్ 18వ తేదీన నక్కపల్లిలో శ్రీ గాడి వరహాలయ్య అధ్యక్షతన జరిగింది. పలు గ్రామాలనుండి 400 మంది ప్రతినిధులు సమావేశానికి హాజరయ్యారు. కార్యదర్శి సిటీ బిన అప్పారావు ప్రస్తుతం గీత పనివారు ఎదుర్కొంటున్న సమస్యలపై వివరించారు.

ఇజారా పద్ధతిని రద్దుచేయాలని, వేలము పాట రద్దుచేయాలని, అన్ని గ్రామాలలో కల్లుగీత కార్మికుల సొసైటీలను ఏర్పాటు చేయాలని, ఈ సొసైటీలకే కల్లు దుకాణాలు ఇవ్వాలని కోరుతూ సభ ఒక తీర్మానంలో డిమాండ్ చేసింది.

యలమంచిలి, అనకాపల్లి తాలూకాల గీత కార్మికుల సదస్సు యలమంచిలిలో జరపాలని సమావేశం తీర్మానించింది.

చిన్న పరిశ్రమల రవాణాకు కూడా "కంటెయినర్ సర్వీసు"

హైదరాబాదు, జులై 6

దక్షిణ మధ్య రైల్వే సికిందరాబాద్ బొంబాయిల మధ్య ఇంతకుముందు ప్రవేశపెట్టిన "కంటెయినర్ సర్వీసు" విస్తృత పరచడంతో పాటు, ఈ "కంటెయినర్ల" ద్వారా చిన్న పరిశ్రమల రవాణా సౌకర్యాన్ని కూడా ప్రవేశపెట్టింది.

ఈ కంటెయినర్లను తీసుకువెళ్ళే సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ గూడ్సు రైళ్లను ప్రత్యేకంగా వ్యవస్థీకరించడంద్వారా వీటి రవాణా కాలం తగ్గింది.

ఈ కంటెయినర్ల రవాణాకు నిబంధనల సడలింపు వుంటుంది.

పశ్చిమ జర్మనీ మంత్రి రాక

న్యూఢిల్లీ జులై 7

భారతదేశంలో రెండురోజుల పాటు పర్యటించేందుకు పశ్చిమ జర్మనీ విదేశ వ్యవహారాల మంత్రి హాన్స్ జర్గన్ విష్‌న్యూస్కీ నిన్న సాయంత్రం వచ్చారు.

ఆయన భారత అధికారులతో రెండు దేశాలమధ్య ఆర్థిక సహకారాన్ని పెంపొందించేందుకు చర్చలు జరుపుతారు.

విమానాశ్రయంలో ప్రణాళిక విధాన నిర్ణాయక కమిటీ అధ్యక్షుడు శ్రీ జి. పార్థసారథి, విదేశ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ వి కె సవ్యాల్ ఆయనకు స్వాగతం చెప్పారు.

శతకోటి సంవత్సరాలనాడే ఏకకణ జీవరాశి ఉనికి

మాస్కో, జులై 6

శాస్త్రజ్ఞానానికి తెలిసినదాని కంటే 100 కోట్ల సంవత్సరాల క్రితంవున్న ఏకకణ మొక్కను కనుగొన్నానని సోవియట్ శాస్త్రజ్ఞుడు లెనిన్ గ్రాడ్ ప్రపంచ సృష్టి శాస్త్ర మహాసభలో ప్రకటించి గొప్ప సంచలనం సృష్టించారు.

లెనిన్‌గ్రాడ్ కు చెందిన పేలియంటాలజిస్టు బోరిస్ తిమోఫియేవ్ ఈ విషయం తెలుపుతూ ఆరు కిలో మీటర్ల లోతున బోరు హోలు తవ్వగా రాతి పొరలో ఏకకణ మొక్కల అవశేషాలున్నాయని, తన పరిశోధన ఏకకణజీవం యొక్క ఉనికికి చెందినదని, అది 100 కోట్ల ఏళ్ళనాటిదని తెలిపారు. శాస్త్రజ్ఞానానికి ఇంతవరకూ తెలిసిన మేరకు 60-70 కోట్ల సంవత్సరాల క్రితంజీవరాశిలేదు. తిమోఫియేవ్ కనుగొన్న సూక్ష్మజీవుల వల్ల పురాతన శిలలవయస్సు కూడా కనుగొనవచ్చు. ఇంతవరకూ ఈ విషయము శాస్త్రజ్ఞులకు అందుబాటులోలేదు. ఖనిజాలను వెలికితీసే యత్నంలో ఈ పరిశోధన ఎంతో ఉపయోగపడుతుందని టాస్ వార్తాసంస్థ తెలిపింది.

మందుల ఫ్యాక్టరీలో అగ్నిప్రమాదం

బొంబాయి జులై 8

ఉత్తర బొంబాయిలోని విక్రోలి వద్ద ఒక మందుల ఫాక్టరీలో సంభవించిన అగ్ని ప్రమాదంలో 15 లక్షల రూపాయల విలువ గల ఆస్తి దగ్ధమైపోయింది.

ఫ్యాక్టరీ గొడౌన్లో మంటలను అదుపు చేసేందుకు 4 ఫైరింజన్లకు రెండు గంటలు పట్టిందని అగ్నిమాపకదళ ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఈ ప్రమాదంలో స్వల్పంగా గాయపడ్డ ఒక వ్యక్తిని ఫ్యాక్టరీవద్దనే చికిత్సచేసి పంపివేశారు.

దుష్టశక్తులకు వ్యతిరేకంగా కార్మిక వర్గ సమీకరణ

నర్సరావుపేట జులై 3

దేశంలో ప్రస్తుతమేర్పడిన క్లిష్ట పరిస్థితిలో కార్మికవర్గం బాధ్యతను గుర్తించి దుష్టశక్తులకు వ్యతిరేకంగా సమీకృతం కావాలని కార్మిక సంఘాలకు, కార్మికులకు, సామాన్య ప్రజానీకానికి లింగంగుంట్ల పి. డబ్ల్యు. డి. వర్క్ షాప్స్ అండ్ కెనాల్స్ వర్కర్స్ యూనియన్ విజ్ఞప్తిచేసింది.

యూనియన్ కార్యవర్గం అధ్యక్షులు శ్రీ వి హెచ్. కాంతారావు అధ్యక్షతన గత నెల 28 న సమావేశమయి ప్రస్తుత పరిస్థితులపై ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

ఎన్నికల్లో ప్రజల కిచ్చిన హామీలను అధికార్లు అమలు పరచాలని కార్యవర్గం డిమాండ్ చేసింది.

వుయ్యూరు పంచాయతీ సమితి తీర్మానం

కృష్ణాజిల్లా ఉయ్యూరు పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ కాకాని రామ్మోహనరావు అధ్యక్షతన గత నెల 30న జరిగిన సమావేశము ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, ముఖ్యమంత్రి వెంగళరావులకు తోడ్పాటును ప్రకటించింది.

ఇందుకు సంబంధించి కాంగ్రెస్ సభ్యులు శ్రీ సూర్యప్రకాశరావు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సమితి ఆమోదించింది. సకాలంలో దేశ భద్రతను సమైక్యతను కాపాడేందుకు శ్రీమతి గాంధీ తీసుకున్న చర్యను సమావేశం అభినందించింది.

స్వాతంత్ర్య యోధులు శ్రీ అన్నే అంజయ్య, ముదునూరులో శ్రీ కొల్లి వర నారయ్య (కపిలేశ్వరపురం) మృతిపట్ల సంతాపాన్ని తెలిపే తీర్మానాన్ని కూడా సమావేశం ఆమోదించింది.

రేడియో

గురువారం జులై 10
శక 1897 ఆషాఢ 19

హైదరాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కి.హె.)

6.00 వందేమాతరం; 6.10 భక్తిరంజని: అన్నమాచార్య, త్యాగరాజ, పురందరదాసు రామదాసు, నారాయణాచార్యుల కృతులు; 7.15 సంస్కృత పరిచయం; 7.30 లలిత సంగీతం. బాలమురళి, రత్నం, బాలసరస్వతి, 7.45 ఎంగిలి ముద్ర; 11.45 మాధ్యమిక పాఠశాలలకు; 12.05 టి. బి. సీ; 12.30 హిందీ పాఠం; 1.10 చిత్రసీమ. అప్పు చేసి పప్పుకూడు, పూలరంగడు, మూడెకర్ల బంగారం, మంచి మనసులు; 5.30 టి. ఆర్. సుబ్రహ్మణ్యం - గాత్రం; 6.30 గ్రామసీమలు, బుర్రకథ - కె. సరోజినీదేవి బృందం; 7.45 చిత్రసీమ - రాముడు - భీముడు, కోడలు దిద్దిన కాపురం, ఏకవీర, చెల్లెలి కాపురం; 8.15 లలిత సంగీతం - ఆర్. సరోజినీదేవి; 8.30 గీతా పబ్లిక్; 8.45 జానపద గేయాలు; 9.15 కర్ణాటక సంగీతం; 9.30 ధనుంజయ; 10.00 జాతీయ రూపక కార్యక్రమం - ఎ. రిలే; 10.30 వాతావరణ సూచన. సమాప్తి.

విజయవాడ

357.1 మీ. (840 కి. హె.)

6.00 వందేమాతరం, శుభోదయం, ప్రసార విశేషాలు; 6.05 భక్తిరంజని - దేశభక్తిగేయం, తూము నరసింహదాసు కీర్తనలు; 7.15 సంస్కృత పరిచయము; 7.30 ఫిల్మ్ సంగీతం. భీష్మ, భక్తపోతన, బండరాముడు; 7.45 సంగీత శిక్షణ. జావళి యల్లకు; 8.20 షేక్ అలీసాహెబ్ - నాదస్వరం; 11.45 మాధ్యమిక పాఠశాలలకు; 12.05 దేశం - గాత్రం; 1.20 చిత్రసంగీతం - బాలమిత్రుల కథ, జీవన తరంగాలు; 2.10 నాదస్వరం; 6.30 యువవాణి; 7.45 జానపద గేయాలు; 9.30 సమయం; 10.00 జాతీయ రూపక కార్యక్రమం; 10.30 ప్రసార సమాప్తి.

హెబ్బాక్తో కొచ్చిన్ రాక

కొచ్చిన్ జులై 8

ఇండోనేషియా నౌకా దళాధిపతి అడ్మిరల్ సుద్యాక్తో నేడు కొచ్చిన్ చేరుకున్నారు.

అవనిగడ్డ గ్రామ పంచాయితి

టెండరు నోటీసు

కృష్ణాజిల్లా అవనిగడ్డ గ్రామ పంచాయితీకి 1975-76 సంవత్సరమునకు కావలసిన ట్యూబులైట్సు సప్లయి చేయుటకు సీల్డు టెండరులు 22-7-75 వ తేదీ సాయంకాలము 3 గంటల వరకు యీ క్రింది సంతకము చేసినవారిచేగాని లేక వారివలన అధికారము పొందినవారిచే గాని స్వీకరించబడి అదేరోజు గం|| 3.30 ని. లకు తెరువబడును. రు 100.00 లు డిపాజిట్టు చెల్లించి టెండరు దాఖలు చేయవలెను. ఇతర వివరములు ఆఫీసు పని వేళలలో తెలిసికొనవచ్చును.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు

భారత ప్రభుత్వము
డిపార్టుమెంట్ ఆఫ్ స్పేస్
మద్రాసు 600006

టెండరు నోటీసు

నెం. CED/CNE/18 Of 75-76, ఆంధ్రప్రదేశ్, నెల్లూరుజిల్లా [illegible] సూళ్ళూరుపేట, శ్రీహరికోట, శ్రీహరికోట రేంజి వద్ద డాక్యుమెంటరి బిల్డింగ్ II పక్క పాలిమరీ బోర్డుపైన స్టీల్ రాక్ సపోర్టులతో పార్శ్వ ఫోరింగు ఏర్పాటు చేయుటకు సీలు వేసిన ఐటెంరేటు కన్‌స్ట్రక్షన్ ఇంజనీర్సు, ఎ. ఇ. డి, డి. ఓ. ఎస్. 6 వ అంతస్తు, శాస్త్రి భవనం 35 హాడోస్ రోడ్డు, మద్రాసు 6 006 వారిచే తేది. 24 7.75 మ 2.30 గంటల వరకు కోరబడుచున్నవి. టెండరు అంచనా విలువ రు. 1 580 0/- ఎర్నెస్టు సొమ్ము రు. 3 9 0/. షరతులు మరియు టెండరు డాక్యుమెంటులు పై అఫీసు మరియు సూపరింటెండింగు ఇంజనీరు సి.టి ఇంజనీరింగు డి. ఇ, డిపార్టు మెంటు ఆఫ్ స్పేస్, శ్రీహరికోట, నెల్లూరుజిల్లా, ఆం. ప్ర. వారి నుండియు రు 10 లు తిరిగి చెల్లించని సొమ్ముతో చెల్లించి పైతే దరఖాస్తు చేయుటకు తీసుకుని సాంకేతిక మరియు నిర్మాణ నోమతను తెలుపు యిచ్చు వ్యక్తిముగా దాఖలు చేసి. తేదీ 7.7.1975 నుండి 14.7 975 వరకు ఉ॥ 10 గంటల నుండి సా॥ 4 గంటల వరకు పొందవచ్చును.

Davp 643 (30) 75

విశాఖపట్నం పోర్టుట్రస్ట్
టెండరు నోటీసు

1 [illegible] 3 ప్రక్కల గొటింగ్ మరియు ప్లాస్టరింగ్ చేయుట. సీలువేసిన టెండరు నిర్ణీత ఫారములో అనుభవము గల కాంట్రాక్టరుల నుండి కోరబడుచున్నవి. ఎస్టిమేటు మొత్తం రు 41,167/- చీఫ్ ఇంజనీరు విశాఖపట్నంపోర్టు ట్రస్టు వారిచే 16.7.1975 సాయంకాలం 3 గంటలవరకు స్వీకరించబడును టెండరు అదే రోజు సాయంకాలం 3.05 ని. లకు టెండరు దారుల సమక్షంలో తెరవబడును.

2 టెండరు ఫారములు, స్పెసిఫికేషన్లు పొందుటకొరకు టెండరు ఫారముకు ఒకటికి రు 10/- చొప్పున రూపాయలు మాత్రం, పంపిన ఫైనాన్షియల్ అడ్వైజరు అండ్ చీఫ్ ఎకౌంట్సు ఆఫీసర్, విశాఖపట్నం పోర్టు ట్రస్ట్ (రెమ్యూనరేటింగ్ సెక్షన్, వారికి అఫీసు పనిరోజులలో చెల్లించి పొందవచ్చును. ఫైనాన్షియల్ అడ్వైజరు అండ్ చీఫ్ ఎకౌంట్సు ఆఫీసర్ నుండి పొందిన రశీదు ఒకదాని టెండరు ఫారములు మొదలగు వాటికొరకు చీఫ్ ఇంజనీరు, విశాఖపట్నం పోర్టు ట్రస్టు వారికి పెట్టుకొను దరఖాస్తుకు జతపరచి పంపాలి. దరఖాస్తులో i. డబ్బుకట్టిన పని పేరు (ii) టెండరు పెట్టుటకు అర్హత గల కాంట్రాక్టరు పేరు (iii చిరునామా స్పష్టంగా వ్రాయాలి.

3. టెండరు ఫారములు తపాలు ద్వారా పంపబడినచో టెండరు ఫారములు పొందుటకు ఫీజు మరియు రిజిస్టరు తపాలు ఖర్చు ద్వారా పంపాలి. స్పష్టమైన వివరాలు ఇవ్వబడకపోయిన నష్టమైతే పేపర్లు జారీ చేయకుండ పిరిపిన పోర్టు ట్రస్టు వారు బాధ్యులు కారు.

4. టెండర్లు తెరచుటకు నిర్ణయించిన తేదీన టెండరు పేపర్లు జారీ చేయబడవు.

5. అభిలాష గల టెండరుదారులు గత మూడు సంవత్సరాలలో ఇలాంటి పనిచేసే రు. 42,000/-లకు తక్కువ లేకుండా చేసిన పనుల రుజువు పత్రము నకలును దాఖలు చేయాలి. ఈ సమాచారమును టెండరు ఫారముల కొరకు పెట్టుకొను దరఖాస్తుతో కూడ జతపరచి పంపాలి అట్లు పంపనిచో టెండరు పేపర్లు జారీ చేయబడవు. కట్టిన మొత్తం తిరిగి ఇవ్వబడదు.

6. పై దానితో సంబంధం లేకుండానే ఏదైనా కారణము తెలుపకనే ఏ పార్టీకైనా టెండరు పేపర్లు జారీ చేయకుండా నిలిపి వేయు అధికారము యీ క్రింది సంతకం దారునికి కలదు.

చీఫ్ ఇంజనీరు.

పట్టణ ఆస్తులపై పరిమితి శాసనానికి రంగం సిద్ధం

ముసాయిదా బిల్లుకు కేంద్ర మంత్రివర్గ రాజకీయ వ్యవహారాల కమిటీ ఆమోదం

న్యూఢిల్లీ జులై 7

పట్టణ ప్రాంతాలలోని ఖాళీ స్థలాలపై పరిమితి విధింపునకు నూతన భవనాల ముందు ఖాళీ స్థలం [illegible] విధింపుకు సంబంధించిన శాసనం చేయటానికి రంగం సిద్ధం చేయబడింది.

ఇందుకు సంబంధించి కేంద్ర గృహ నిర్మాణ మంత్రిత్వశాఖ తయారు చేసిన ముసాయిదా బిల్లును కేంద్ర మంత్రివర్గ రాజకీయ వ్యవహారాల కమిటీ ఆమోదించినట్లు తెలుస్తున్నది.

ఇందుకు ముందే నిర్మాణం పూర్తి చేయబడిన పట్టణ ఆస్తులకు వర్తింపచేసే ఈ చట్టం వర్తించదు. ఈ శాసనాన్ని తేవాలని కాంగ్రెస్‌పార్టీ, ప్రభుత్వము ఇంతకుముందే తలపెట్టారు. అయితే తమ వారి ప్రభుత్వం వెనకడుగు వేసింది. పట్టణ ఆస్తులపై పరిమితి విధింపు గురించి పత్రికలలో చెల్లించటాన్ని ఎగవేసే దు పట్టణ ఆస్తులకు పూర్వకంగా తక్కువ వేసేట్టు చూడకుండా వుండేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది.

పట్టణాలలో భూములను కొనుగోలు చేసి వాటిని అభివృద్ధి పరచి తిరిగి అమ్మటం ద్వారా పెద్దపెద్ద లాభాలు గడించటాన్ని నివారించేందుకు భూముల సమాజ పరంచేసే ఏర్పాటు శాసనంలో చేయబడుతుందని భావించబడుతుంది.

బొగ్గు ధరల పెంపు

బొగ్గు ధరను పెంచే ప్రతిపాదనను కూడా ఈ కమిటీ ఆమోదించినట్లు తెలుస్తున్నది. ప్రస్తుతం టన్ను రు 50 లు వున్న బొగ్గు ధరను మరో రు 22 లు పెంచాలని ఇంధన మంత్రిత్వశాఖ ప్రతిపాదించింది. బొగ్గు గనుల అభివృద్ధికి దీర్ఘకాలిక పెట్టుబడుల అవసరాలను ఈ పెరుగుదల కూడా తీర్చలేదని ఈ మంత్రిత్వ శాఖ భావిస్తున్నది.

ఈ సంవత్సరం బొగ్గు గనుల అభివృద్ధికి రు. 216 కోట్లు పెట్టుబడి కేటాయించింది.

జనతా ఫ్రంట్‌లో కుమ్ములాట?

అహమ్మదాబాద్ జులై 7

గుజరాత్ జనతా ఫ్రంట్‌లో కుమ్ములాటలు ప్రారంభమయ్యాయి గత కొద్ది రోజుల్నుండి ఈ పరస్పర చీలికలు ప్రభుత్వం పడిపోవడానికి దారితీయగలవని భావిస్తున్నారు

ఆర్. యస్. యస్. నిషేధం జనసంఘ్ లోని ఒక వర్గానికి [illegible] నవుతుంది.

కొందరు జనసంఘీయులు కేంద్ర ప్రభుత్వ చర్యలు సమర్థించాలనీ, దీన్ని ప్రతిఘటించరాదనీ జనతా ఫ్రంట్‌పై ఒత్తిడి తెస్తున్నారు

జనతా ఫ్రంటు ఎంతో కాంగ్రెసుతో కొన్ని విషయాలపై ప్రవర్తన పట్ల వ్యతిరేకతను ప్రకటిస్తున్నారు అందులో కొందరు అప్పుడే జనసంఘ్ పోరాటాన్ని నిలిపి పోరాడా స్థానంలో దాన్ని వుంచాలన్న భావ వెల్లి వ్యక్తపరుస్తున్నారు.

రాష్ట్ర మంత్రి వర్గంలో కూడా ఇప్పటికే కుమ్ములాటలు ప్రారంభమయ్యాయి. హడావిడిగా చర్చలు చేసిన మంత్రి వర్గ సమావేశంలో కేంద్ర ప్రభుత్వ నిర్ణయ వ్యతిరేకంగా సత్యాగ్రహం ప్రారంభించాలని జనసంఘ్ సూచించింది. అయితే ముఖ్యమంత్రి శ్రీ బాబూభాయ్ పటేల్ ఈ యోచనను తిరస్కరించారు.

జనసంఘ్‌తో పాటు జనతా ఫ్రంటుకు మద్దతు ఇస్తున్న కె. ఎం. ఎల్ పి. సభ్యుల మంత్రివర్గం పని చేస్తున్న తీరుపట్ల ముఖ్యంగా శాస్త్రీయ ప్రభుత్వం తీసుకున్న కొన్ని కాంగ్రెసుపట్ల అసంతృప్తితో వుంది.

కె.ఎం.ఎల్.పి: బి.ఎల్.డి చర్చలు

ఇది ఇలా వుండగా బి. ఎల్. డి జాతీయ నాయకుల కొందరు కె. ఎం. ఎల్. పి. బి. ఎల్. డి. లో విలీనంపై కె. ఎం. ఎల్. పి నాయకులతో చర్చలు జరిపినట్లు తెలుస్తున్నది. అయితే జనతా ఫ్రంట్ భాగస్వామ్య పార్టీలలో కొన్నింటికి ఇది మింగుడు పడలేదు. ఈ పార్టీలు ఈ ప్రతిపాదనపట్ల విముఖతను వ్యక్తం చేస్తున్నాయి.

అయితే నాయకత్వాన్ని తమకు కట్టబెట్టినట్లయితే బి. ఎల్. డి. లో విలీనానికి కె. ఎం. ఎల్. పి నాయకులు శ్రీ చిమన్ భాయ్ పటేల్ విముఖంగా లేరు

ఏదో ఒక ప్రతిపక్షం లేనిదే జనతా ఫ్రంటుకు మద్దతును కొనసాగించటంపట్ల కొంతమంది కె. ఎం. ఎల్. పి. నాయకులు వ్యతిరేకంగా వున్నారు. అయితే ప్రస్తుతానికి జనతా ఫ్రంట్‌లో ముఖ్యమంత్రికి పెద్దగా ప్రతిఘటన ఎదురవటంలేదు.

అయితే నిన్న జరిగిన మంత్రివర్గ సమావేశం జనసంఘ్ అవలంబిస్తున్న వైఖరి కె. ఎం. ఎల్ పి బి. ఎల్. డి. ల చర్చలు మంత్రివర్గంలో అంతరంగిక కలహాలను సూచిస్తున్నాయి.

తమిళనాడు ఆరోపణను కర్నాటక తిరస్కృతి

కావేరి జలాల సమస్యపై

బెంగుళూరు జులై 8

తమిళనాడుకు హాని కలిగేలా కావేరి జలాలను అడ్డుకుంటున్నట్లు తమిళనాడు చేసిన ఆరోపణను కర్నాటక ప్రభుత్వం తిరస్కరించింది

ఈ ఆరోపణ సత్యదూరమైనదని అధికార ప్రతినిధి ఒకరు తెలిపారు.

తమిళనాడు న్యాయమైన అవసరాలను కాలదన్నాలన్న ఉద్దేశం కర్నాటకకు లేదని అయితే, [illegible] అధార పడిన తమ సాగుదార్ల న్యాయమైన సమస్యలను కర్నాటక రక్షించాల్సి వుందని అన్నారు.

నీరు లభ్యం చేయటం, నీటి స్థాయి నీటి పారుదల క్రింది ప్రాంతం, ఏ సమయానికి నీరు ఎంత అవసరం అన్న అంశాలపై సమాచారం, వివరాలు గురించి చర్చించుకొనేందుకు సంప్రదింపులకు తమ రాష్ట్రం సుముఖతను వ్యక్తం చేసిందని ఆయన వివరించారు.

చేనేత వస్త్రాలకన్నా దుస్తులకు గిరాకీ

మద్రాసు, జులై 7

చేనేత వస్త్రాలకన్నా చేనేత రడీమేడ్ దుస్తులకు ఎగుమతి అవకాశాలు బాగా వున్నాయి చేనేత రడీమేడ్ దుస్తుల గుడ్డలకు గిరాకీ పెరిగినా చేనేత వస్త్రాల గుడ్డలు తగ్గిపోయాయి

దేశంలో వ్యవసాయం తరువాత చేనేత పరిశ్రమ లక్షలాది ప్రజలకు వృత్తిగా వున్నది. ఈ పరిశ్రమల్లో కళ్ళెల పేరు పొందడం వలన తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. ఈ కళ్ళెలు దుర్దశ గావడానికి ఎగుమతి మార్కెట్‌ను త్వరిత గతిని విస్తృతం చేయాల్సి వుందని చేనేత వస్త్రాల ఎగుమతి అభివృద్ధి మండలి కార్యదర్శి శ్రీ మదురై నాయగం తెల్పారు

కిందటి సంవత్సరం రు 98 కోట్ల విలువైన చేనేత వస్త్రాలు ఎగుమతి కాగా ఈ సంవత్సరం రు 105 కోట్లు విలువైన చేనేత వస్త్రాలు ఎగుమతి లక్ష్యంగా నిర్ణయించబడిందని ఆయన తెలిపారు

చేనేత వస్త్రాలకు గిరాకీ తగ్గడంతో దాదాపు 30 నుండి 40 శాతం వరకు ఎగుమతులు దెబ్బ తినవచ్చునని ఆయన అన్నారు.

తప్పుడు తూనికలకు జరిమానా
ఒంగోలులో 20 మంది వ్యాపారులకు

ఒంగోలు జులై 8

దొంగ తూనికలు కొలతలు యిచ్చిన నేరానికి కొంతమంది చిల్లర వ్యాపారులకు ఒంగోలు సెకండ్ క్లాస్ మేజిస్ట్రేటు శ్రీ ఎ. [illegible] సుబ్రహ్మణ్యం రు 15 ల చొప్పున జరిమానా విధించారు.

కూరగాయల మార్కెట్ మాంసం మార్కెట్‌లో తప్పుడు తూనికరాళ్ళు ఉపయోగిస్తున్నారని 20 మందిపై కేసులు పెట్టడం జరిగింది

పట్టణంలో నీటి వసతి వద్ద పెటిన బిందెలు, ముంతలు దొంగిలించిన అన్నంగి సుబ్బారావు అనే వ్యక్తికి న్యాయమూర్తి మూడు నెలలు శిక్షను విధించారు.

అలాగే యూరు చిక్కాలు దొంగతనంగా తినుకుపోయిన నేరం మీద పల్లపు కోటేశ్వరరావు అనే వ్యక్తికి జూన్ 30 వ తేదిన ఆరు నెలల జైలు శిక్షను శ్రీ సుబ్రహ్మణ్యం విధించారు

రు: 1 లక్ష విలువచేసే విదేశీ వస్త్రాల స్వాధీనం

మద్రాసు జులై [illegible]

సింగపూర్ నుండి ఇక్కడకు వచ్చిన ఒక నౌకనుండి లక్ష రూపాయల విలువచేసే సింథటిక్ వస్త్రాలు, చేతి గడియారాలు సౌందర్యపోషక పదార్థాలను గత ఆదివారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

నౌకలో ఉపయోగించే ఒక టాయ్‌లెట్ రూం పైభాగాన వీటిని దాచిపెట్టినట్లు పోలీసులు తెలిపారు

ఈ విషయమై కొంతమంది నౌకా సిబ్బందిని పోలీసులు ప్రశ్నిస్తున్నారు.

విమానంలో కొలంబోనుండి గత ఆదివారం ఇక్కడకు వచ్చిన ఇద్దరు మహిళా ప్రయాణికులనుండి బంగారం ముక్కలను స్వాధీనం చేసుకొని వారిని నిర్బంధంలోకి తీసుకొన్నారు

అందులో ఒక మహిళ రు 6 వేల విలువచేసే బంగారం ముద్దలు, 13 వేల విలువైన వజ్రాలు చీరకుచ్చిళ్ళలో దాచి తెస్తున్నట్లు పోలీసువర్గాలు తెలిపాయి.



కృష్ణాజిల్లా కనిమెర్ల, పర్వతాపురం అటవీ బంజరు ఆక్రమణ సందర్భంగా మైలవరంలో 1500 మందితో జరిగిన పూరేగింపు దృశ్యం

గండిరామవరంలో 84 ఎకరాల ఆక్రమణ

అనగాను జులై 7

అనగాను తాలూకా గండిరామవరం గ్రామంలో ఈనెల 4 వ తేదీన 150 మంది వ్యవసాయ కార్మికులు, పేద రైతులు 70 ఎకరాల మెట్ట భూమిని, 14 ఎకరాల మాగాణి భూమిని ఆక్రమించి ఎర్ర జండాలను ఎగురవేశారు

ఈ భూములు భూస్వాములు శ్రీ పింగళి లక్ష్మణరెడ్డి శ్రీ మాన్‌పాటి మాన్‌పింగుల అక్రమ ఆక్రమణలో కాలిజోతాల క్రింద వున్నవి.

శ్రీయుతులు కె మల్లారెడ్డి. సారథి పేరక్ మాండయా, శ్రీ గడ్డం సామ్యూల్, శ్రీ రాపాల గోపాలరెడ్డి ఈ భూ ఆక్రమణ కార్యక్రమానికి నాయకత్వం వహించారు.

బోధన్ కమ్యూనిస్టు నాయకుని అరెస్టు

మిగులు భూముల ఆక్రమణ ఉద్యమాన్ని పునః ప్రారంభించుకొని ఈ నెల 6 వ తేదీ రాత్రి నిజామాబాద్ జిల్లా బోధన్ కమ్యూనిస్టు నాయకులు శ్రీ వేమూరి బాలయ్యను పోలీసులు అరెస్టు చేశారు.

పశ్చిమ బెంగాల్‌లో భూ ఆక్రమణోద్యమం
కాంగ్రెసు, మార్క్సిస్టు పార్టీల కార్యకర్తలు చేరిక

కలకత్తా జులై 7

బర్ద్వాన్ జిల్లా ఆరాంబాగ్ ప్రాంతంలో సంయుక్త వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యాన ప్రారంభమైన బినామి మిగులు భూముల ఆక్రమణ ఉద్యమంలో కాంగ్రెసు రైతులు, అలాగే ఈ ఉద్యమంలో పనిచేస్తున్న మార్క్సిస్టుపార్టీ క్యాడర్లలో కొన్ని సెక్షన్లు చేరారు.

ఇప్పటివరకు ఒక పెద్ద జోతేదారుకు చెందిన 80 ఎకరాల బినామి భూమి ఆక్రమణ జరిగింది

ఈ ఉద్యమంలో 5000 మంది భూమిలేని పేద రైతులు పాల్గొన్నారు

ఆలి భారత కిసాన్ సభ ఆదేశానుసారం ఉద్యమం జూలై ఒకటవ తేదీ నుండి ప్రారంభం అవుతుందని ప్రకటించినప్పటికి జూన్ 20 వ తేదీ నుండే ఉద్యమం ప్రారంభమైంది. కమ్యూనిస్టు కిసాన్ సభ్యులు శ్రీ [illegible] సర్కార్ తదితరుల నాయకత్వాన పేద రైతులు హుగ్లీ జిల్లాలోని ఆరంబాగ్ బినామీ భూముల ఆక్రమించారు

పాందూర్ మున్సిపల్ కౌన్సిల్ ఎన్నికలలో కాంగ్రెసు గెలుపు

బెల్గాం జులై 6

పాందూర్ మున్సిపల్ కౌన్సిల్ ఎన్నికల్లో మొత్తం [illegible] సీట్లను కాంగ్రెస్‌పార్టీ గెల్చుకున్నది

ఎన్నికలు మొన్న జరిగాయి.

అనివార్య చర్య: అఫ్జల్ బేగ్ వ్యాఖ్య

శ్రీనగర్, జులై 8

దేశంలో మతతత్వ పార్టీల నిషేధం అనివార్యమైందని నేషనల్ కాన్ఫరెన్సు అధ్యక్షులు శ్రీ మీర్జా అఫ్జల్ బేగ్ విలేకర్లతో చెప్పారు

ఈ పార్టీల కార్యకలాపాలు, ఆలోచనలు శృతిమించి చేరుకున్న తర్వాతనే ప్రభుత్వం యీ చర్య తీసుకోవలసి వచ్చిందని అన్నారు.

జమాయతే ఇస్లామి అనుసరిస్తున్న విధానాలను ప్రస్తావిస్తూ ఆ సంస్థలోకి ప్రవేశించటాన్ని అనుమతించడం జరిగిందని అని ప్రశ్నించారు.

పాక్ ఆక్రమిత ప్రాంతంలో వున్న కాశ్మీర్ తమ స్వంత ప్రాంతాలకు రావా లనుకుంటే పునరావాస సౌకర్యాలు కల్పించే సమస్యను కేంద్రప్రభుత్వం స్వీకరించిందన్నారు.

ముస్లింలీగ్ తోడ్పాటు

ఆంధ్రప్రదేశ్ ముస్లింలీగ్ అధ్యక్షుడు శ్రీ సయ్యద్ గులాం గౌసిఖాముషి హైదరాబాద్‌లో ఒక ప్రకటన చేస్తూ మతతత్వ శక్తుల వాని సంస్థలను నిషేధించటం పట్ల హర్షం ప్రకటించారు.

భారత ప్రభుత్వం తీసుకున్న యీ చర్య బలహీన వర్గాలలో ఆత్మవిశ్వాసాన్ని కలిగిస్తుందన్నారు.

ఆంధ్రప్రదేశ్ మైనారిటీల అసోసియేషన్ కార్యదర్శి అయిన శ్రీ మీర్ మహ్మద్ అలీ మరో ప్రకటనలో మతతత్వ సంస్థల నిషేధాన్ని హర్షించారు.

నెల్లూరు వద్ద కళ్ళజోళ్ళ పంపిణీ

నెల్లూరు, జులై 7

నెల్లూరు జిల్లా అనంతపురం గ్రామంలో నేత్ర చికిత్స శిబిరం సందర్భంగా ఆపరేషన్ చేయబడిన 12 మందికి కళ్ళజోళ్ళను జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ ఎన్ ఎన్ రెడ్డి పంపిణీ చేశారు

ఈ సందర్భంగా జరిగిన సభకు గ్రామ [illegible] సమితి అధ్యక్షుడు శ్రీ ఆనం భక్తవత్సలరెడ్డి అధ్యక్షత వహించారు. నెల్లూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యాన సభ జరిగింది

1. [illegible] అధ్యక్ష పదవిలో వుండగా ఈ గ్రామాన్ని తాను దత్తత తీసుకొని గ్రామాభివృద్ధికి అవసరమైన రోడ్డు వేయించేందుకు కృషిచేస్తానని శ్రీ భక్తవత్సలరెడ్డి చెప్పారు

నేత్ర శిబిరాన్ని నిర్వహించిన డాక్టర్ కె ఎస్. జి హిప్పార్గి, డాక్టర్ సి రఘురామిరెడ్డి తదితర యువ వైద్యులను ఆయన అభినందించారు.

ఆకస్మికంగా వచ్చిన బుకింగ్ క్లర్కు సస్పెన్షన్
ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో

న్యూఢిల్లీ జులై 8

ఢిల్లీ మెయిన్ స్టేషన్‌లో డ్యూటీకి ఆలస్యంగా వచ్చిన ఒక బుకింగ్ క్లర్కును సస్పెండ్ చేసి, అతని సూపర్‌వైజర్‌పై చర్యకు ఉత్తర్వు లిచ్చినట్లు నార్తర్న్ రైల్వే పత్రికా ప్రకటన తెలిపింది.

ఒక ప్రయాణికుని నుండి ఎక్కువ డబ్బు వసూలు చేయ ప్రయత్నించిన ఒక పోర్టర్ లైసెన్సును రద్దు చేశారు. లైసెన్సు లేకుండా స్టేషన్‌లో పనిచేస్తున్న కొందరిని పోలీసుల కప్పగించారు

నార్తర్న్ రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ పి. సి. స్వామి ఆకస్మిక తనిఖీ సమయంలో యీ చర్యలు తీసుకోబడ్డాయి.

అంతేకాకుండా టిక్కెట్లు లేకుండా ప్రయాణం చేస్తున్నవారిని పట్టుకునే కార్యక్రమం విస్తృతం చేయబడింది. రేవార్క్ సెక్షన్‌పై పాలం స్టేషన్ ప్లాటర్ సిగ్నల్ సమీపంలో 278 మందిని పట్టుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పబ్లిక్ హెల్తు మరియు మునిసిపల్ ఇంజనీరింగ్
డిపార్టుమెంటు టెండరు కాలపరిమితి పొడగింపు నోటీసు

వ. నెం	పని పేరు	టెండరు షెడ్యూలు కొరకు దరఖాస్తు చేరుటకు కడపటి తేది	టెండరు తెరచు తేది
1	కావలి నీటి సరఫరా పథకము ఒక లక్ష గ్యాలను ఆర్. సి సి రిజర్వాయర్ కట్టుట ముడి టెండరు నోటీసులోని మిగతా అన్ని షరతులలో మార్పు లేదు	14—7—1975	18—7—1975

(సం.) సి. రాధాకృష్ణ,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు,
పబ్లిక్ హెల్తు, తిరుపతి

DIPR 794/75.

ముచ్చటైన అచ్చు పనులకు
★ స్వతంత్ర ఆర్టు ప్రింటర్స్ ★



SISTA'S-MICO-3071 TL
మైకో ఫ్యూయల్ పంపు విడిభాగాలు
ఒక్క మైకో విడిభాగాలు మాత్రమే మైకో ఫ్యూయల్ ఇంజక్షన్ పంపుల అత్యంత సున్నితమైన అవసరాలకు తగినవి.
అన్నిరకాల డీజల్ ఇంజన్లకు అమర్చబడినవి
MICO
LICENCE BOSCH
అనుమతింపబడిన విక్రేత:
శ్రీ దుర్గా డీజిల్ హౌస్
గోపాల రెడ్డి రోడ్, గవర్నర్‌పేట,
విజయవాడ 520 002
8

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ప్రజాపనుల శాఖ
సూపరింటెండింగ్ ఇంజనీరు పి. డబ్ల్యు. డి. టి బి. పి హెచ్. ఎల్. సి సర్కిల్, అనంతపూర్ వారి కార్యాలయము

టెండరు నోటీసు నెం. 2336 M తేది 23.6.75

ఈ క్రింద వివరించిన పనులకు ఆయా పనికి యెదురుగా తెలుపబడిన కేటగిరీల యందు జి. ఓ. ఎం యస్ నెం 1077 10—7—1967 ప్రకారం రిజిష్టరైనట్టి కంట్రాక్టర్ల నుండి 12—8—75 తేదీలోపు భారత కాలమాన ప్రకారము మధ్యాహ్నము 3 గంటలకు ఒక్కొక్క పనికి, విడిగా లంప్ సమ్ ఫారమునందు సూపరింటెండింగు ఇంజనీరు, పి. డబ్ల్యు. డి. టి బి పి. హెచ్. ఎల్. సి. సర్కిల్ అనంతపూర్ వారిచే సీలు వేసిన టెండర్లు అందుకొనబడును.

1	2	3	4	5	6	7	8	9
1.	ఉంపెరకట్టు కి. మీ. 0.10 నుండి కి మీ 1 900 వరకు తవ్వకము మరియు లైనింగ్ వేయుట	రు 21000/-	రూ. ప్ర. 62.12	ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి డబ్ల్యు డి హెచ్ ఎల్ సి బ్లాక్ డివిజన్ అనంతపూర్.	25-7-75	1-8-75 నుండి 7-8-75 వరకు	12-8-75	[illegible]
2	ఎం. పి. దక్షిణ కాలువను 63 000 కి మీ నుండి 66 000 కి మీ వరకు వెడల్పు చేయుట మరియు లైనింగ్ చేయుట	[illegible]0500/-	104 25	ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హెచ్ ఎల్ సి డివిజన్, కనేకల్.	డిటో	డిటో	[illegible]	డిటో
3	ఎం పి దక్షిణ కాలువను కి మీ 66 000 నుండి 68.700 కిమీ వరకు వెడల్పు చేయుట మరియు లైనింగ్ వేయుట	20000/-	104.25	డిటో	డిటో	డిటో	డిటో	డిటో

1. టెండరు లేక వారి అనుమతి పొందినవారు హాజరై వుండగా టెండరు 12—8—75 వ తేదీన సా॥ 3.15 గంటలకు తెరవబడును.
3. పైన తెలిపిన గడువులో సూపరింటెండింగ్ ఇంజనీర్, టి. బి పి. హెచ్. ఎల్. సి సర్కిల్, అనంతపూర్ వారి కార్యాలయమునకు దరఖాస్తు చేయగా నిర్ణీత ఫారంతో టెండర్లను దాఖలు చేయవలెను.
4. టెండరు షెడ్యూళ్ళ ఖరీదును క్యాష్ రెమిటెన్స్—882—[illegible] డబ్ల్యు ఓ క్రింద రొఖము లేక డిమాండ్ డ్రాఫ్టు కాలం నెం. 5 న ఎదురుగా వ్రాసియున్న ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి డబ్ల్యు డి వారికి చెల్లించి ఆ చలాను టెండరు షెడ్యూళ్ళకై చేయు దరఖాస్తుకు జతపరచి పంపవలెను.
5. టెండరు డాక్యుమెంట్ల ఖరీదును ఏ పరిస్థితులలోను తిరిగి వాపసు ఇవ్వబడదు
6. టెండరుదారు తమ దరఖాస్తులో కోరిన టెండరు షెడ్యూళ్ళ ఖరీదు క్రింద రు. [illegible] (రూపాయలు ఒకటి మాత్రం) అదనంగా చెల్లించి ఉండని యెడల టెండరు డాక్యుమెంట్లు పోస్టుగా పంపబడవు. టెండరు షెడ్యూళ్ళు పోస్టుగా పంపినప్పుడు జరిగే ఆలస్యానికి ఈ క్రింది సంతకందారు బాధ్యులు కారు. పోస్టు ఖర్చుల మొత్తం ఖరీదుతో చేర్చి పంపవలెను
7. "డిపాజిట్టు" అనే ఖాతా క్రింద, ప్రభుత్వ ఖజానాలో ధరావతు చెల్లించి, ఆ చలానాను టెండర్లతో జతపరచవలెను. కాలం. 5 లో గల ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పి డబ్ల్యు డి పేర ఒక డిమాండు డ్రాఫ్టు కూడా టెండర్లతో జతపరచవచ్చును.
8. టెండరును ఏ విధమైన కారణములు తెలుపక పూర్తిగా లేక పాక్షికంగా తిరస్కరించే అధికారం సూపరింటెండింగ్ ఇంజనీరుకు గలదు
9. గవర్నమెంట్ ఆర్డరు ఎం. ఎస్. నెం 1077 తేది 10-6-67 ప్రకారం కంట్రాక్టరుగా రిజిష్టరు చేయించుకొన్నట్లు రుజువు పత్రమును టెండరు షెడ్యూళ్ళకై పంపే దరఖాస్తు టెండరు జతపరచవలెను.

(సం) ఎ. ఎం. కె. లోడి,
సూపరింటెండింగ్ ఇంజనీరు, పి డబ్ల్యు డి.
టి బి పి. హెచ్. ఎల్. సి. సర్కిల్, అనంతపూర్.

DIPR 878/75

బోటుపై [illegible] ప్రయాణ్యన [illegible]

[illegible] జూలై [illegible] [illegible] నరేంద్రనాథ్ [illegible] అనే వ్యక్తులు [illegible] [illegible] దాడి [illegible] [illegible] [illegible] నవరయ్యారు. [illegible] [illegible] [illegible] రోజు ఎరారయినట్లు తెలియ [illegible] వచ్చింది.

దక్షిణ - మధ్య రైల్వే
నోటీసు

ఇందుమూలముగా ప్రజలకు తెలియజేయునది ఏమనగా 57/58 మద్రాస్-హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ బండ్లలో ప్రస్తుతం [illegible] ఫస్ట్ క్లాస్ కోచ్, [illegible] పోస్టల్ వ్యాన్, కం. ప్యాసింజర్ కోచ్ తప్ప, మిగిలిన అన్ని కోచ్‌లలోను అలారం చైను మద్రాసు - హైదరాబాదుల మధ్య పని చేయదు. ఈ అలారం చైను యాంటి సోషల్ ఎలిమెంట్లు కారణం లేకుండానే ఉపయోగించుచున్నందున [illegible] యీ సంగతి తెలుసుకోవలసినదిగా [illegible]

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్.

PUB 160/75-76

భాగ్యలక్ష్మి
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లాటరీ

ఏడవ డ్రా 13-7-1975

సాయంకాలము 6 గంటలకు
తిరుపతిలో
శ్రీ త్యాగరాజస్వామివారి దేవాలయ ఆవరణలో
మీ అభిమాన తారలు
చంద్రకళ ✿ కాంచన
లక్కీ నంబర్లు తీయుదురు.

ప్రతి సీరీసులో మొదటి బహుమతి రు. 1,00,000

మరియు వేలాది బహుమతులు
టిక్కెట్టు విలువ రూపాయి మాత్రమే
టిక్కెట్టు నేడే కొనండి.

డైరెక్టర్ ఆఫ్ స్టేట్ లాటరీ హైదరాబాద్
బహుమతులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే గ్యారంటీ చేయబడినవి.

Kalpa/apsl/14/75 to

ముమ్మిడివరంలో భూమి తనఖా బ్యాంకు [illegible]

ముమ్మిడివరం, జూలై 3

తూర్పు గోదావరిజిల్లా ముమ్మిడివరం తాలూకా సహకార భూమి తనఖా బ్యాంకు ప్రారంభించిన తరువాత మొట్టమొదటి సారిగా రైతాంగమునకు లక్షన్నర [illegible] ఋణాలను [illegible] ప్రదేశ్ కేంద్ర సహకార భూమి తనఖా బ్యాంకు పర్సన్ ఇన్‌ఛార్జి శ్రీ వి. రత్నా సభాపతి జూన్ 15 వ తేదీన బ్యాంకు ఆవరణలో జరిగిన సభలో అందచేశారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు స్వాతంత్ర్య సమరయోధుడు, వృద్ధ కాంగ్రెస్‌వాది, అనాతవరం గ్రామసర్పంచ్ శ్రీ నూకల చినవెంకటరత్నం అధ్యక్షత వహించారు. అమలాపురం భూమి తనఖా బ్యాంకు అధ్యక్షులు శ్రీ వాసుదేవు అగ్గిరాజా, శ్రీ అకొండి చిట్టిరాజు, శ్రీ [illegible], జిల్లా రైతు సంఘ కార్యదర్శి శ్రీ రెడ్డి కొండలరావు బ్యాంకు అభివృద్ధిని కాంక్షిస్తూ రైతాంగానికి యీ బ్యాంకు మరింత ఎక్కువ ఋణములను తక్కువ వ్యవధిలో యిచ్చి తోడ్పడాలని కోరుతూ ప్రసంగించారు.

బ్యాంకు అధ్యక్షులు శ్రీ [illegible] బ్యాంకు ప్రారంభించి [illegible] కావస్తుందని, 5 లక్షల రూపాయలు [illegible] దరఖాస్తులు వచ్చినవని యీ రోజున సుమారు 2 లక్షల రూపాయలు ఋణములను రైతాంగమునకు యివ్వటం జరుగుతుందని యీ సంవత్సరం కనీసం ఐదు లక్షల రూపాయలు అయినా యిచ్చేటట్లు కేంద్ర బ్యాంకువారు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ రత్నసభాపతి మాట్లాడుతూ కొత్తగా ప్రారంభించబడిన యీ బ్యాంకు రైతాంగానికి అన్నివిధాలా అందుబాటులో ఉంటుందనే సంకల్పంతో ఏర్పాటుకు అంగీకరించామని దీనికి కావలసిన మొత్తం సొమ్ము ఎంత అవసరమైతే అంతా యివ్వగలమని వాగ్దానం చేశారు. ఎటి హామీలు లేకపోయినా పరిశ్రమలకు కోట్ల రూపాయలు యిస్తున్న ప్రభుత్వం రైతాంగమునకు ఋణములు యిచ్చుటలో అనేక షరతులు విధించుట జరుగుతున్నదని, వాటిని సవరించి వెనువెంటనే అప్పు శాంక్షన్ అయ్యే చర్యలు తీసుకొంటున్నామని చెప్పారు. బ్యాంకు కోశాధికారి తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి అయిన శ్రీ విట్టా భరతరావు వందన సమర్పణతో సభ ముగిసింది.

శ్రీ వెంకటప్పయ్య నియామకం

గుంటూరు, జూలై 2

గుంటూరుజిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘ కార్యవర్గ సమావేశం స్థానిక జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిన్న జరిగింది. ఈ సమావేశంలో శ్రీ వెలగా వెంకటప్పయ్య స్టేట్ లైబ్రరీ సభ్యులుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే నామినేట్ చేయబడిన సందర్భమున అభినందనలు తెలియచేశారు. ఇందుకొరకు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన సభకు జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ శ్రీ యన్నం వెంకట నర్సిరెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు [illegible] ఆళ్ళ [illegible] శ్రీ వెంకటప్పయ్య రెండు దశాబ్దాలుగా పౌర గ్రంథాలయాల రంగంలో చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ ఉపన్యసించారు.

శ్రీ కె. జగన్నాథరెడ్డి వందన సమర్పణ చేశారు.

ఇటీవల గణనీయమైన సంఖ్యతో గ్రంథాలయ ఉద్యోగులకు ప్రమోషన్ అవకాశాలు కలుగచేసినందుకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌కు, పౌర గ్రంథాలయాల డైరెక్టరుకు, గ్రంథాలయ సంస్థ మాజీ కార్యదర్శికి కృతజ్ఞతలు తెలుపుతూ తీర్మానించారు

ప్రకాశం జిల్లాలో 28071 ఎకరాల మిగులు భూమి

ఒంగోలు, జూలై 4

ప్రకాశంజిల్లాలో యింతవరకు 18220 డిక్లరేషన్లు అందాయి. వీటిని ఎ, బి, సి, అని 3 రకాల గ్రూపులుగా విభజించారు. ఏ గ్రూపులో మిగులు భూమిలేనివారు, బి గ్రూపు మార్జినల్‌గా వున్నవారు, సి. గ్రూపు మిగులు భూములు వున్నవారు. సి. గ్రూపునుండి తేల్చిన వారి లెక్కల ప్రకారం 28071.75 ఎకరాలు మిగులు భూమి తేలినది. ఇంకా డిక్లరేషన్లు వస్తూనే యున్నవి. వీటిని పై లెక్కలలో చేర్చలేదు.

బి. సి. గ్రూపులకు సంబంధించిన డిక్లరేషన్లలో మిగులు భూములు చూపకుండ తప్పుకొనుటకు అనేక రకాల అక్రమ [illegible] తేల్చిన మిగులు భూమి తేలినది. అనేక అక్షేపణలు ట్రిబ్యునల్స్ ముందు పెట్టుతున్నారు.

వివరములు

మొత్తం డిక్లరేషన్స్ 18220 యింకా కొన్ని వసూలు వున్నవి.
ఎ. గ్రూపు 14491
బి. గ్రూపు 2400
సి. గ్రూపు 1329

(1) ఒంగోలు 3116.53 సెంట్లు (2) చీరాల 9824.83 (3) అద్దంకి 7780.34 (4) కందుకూరు 2742.00 (5) కనిగిరి 2067.00 (6) పొదిలి, 390.00 (7) దర్శి 241.00 (8) గిద్దలూరు, 150.00 (9) మార్కాపురం 1500.00 మొత్తం 28071.75

మిరపల వెంకటసుబ్బయ్య డిమాండ్

మొత్తం జిల్లాలో 3 రివెన్యూ డివిజనులు వున్నవి. ల్యాండ్ సీలింగ్ ట్రిబ్యునల్సు 4 వున్నవి. వస్తున్న అక్షేపణలు విచారించి యింతా సక్రమంగా డిక్లరేషన్స్ యిచ్చిన వారిని విచారించి లెక్కలు పూర్తిచేసి వచ్చే మిగులుభూములు ఎక్కువ మేర పేదలకు పంచే ఏర్పాట్లుచేయాలంటే, ప్రస్తుతమున్న యంత్రాంగంవల్ల తేల్చే వీలుగాదు.

వెంటనే పంపకం జరుగకపోతే ఈ చట్టం నిర్వీర్యం చేయుటకు భూస్వాములు స్వార్థపర వర్గాలు అవినీతి అంత గొంది అంతర్లు ప్రయత్నాలు చేస్తారు, పేదలకు ప్రభుత్వ చట్టాలపై విశ్వాసం వుండదు. వెంటనే తగిన యంత్రాంగాన్ని ఏర్పరచి త్వరితగతిని విచారణ జరిపి పేదలకు వెంటనే భూములు దక్కేలా తగిన చర్యలు తీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి శ్రీ మిరపల వెంకటసుబ్బయ్య ఒక ప్రకటన యిచ్చారు.

నర్సరావుపేటలో నవ్యకళా వాహిని నూతన కార్యవర్గం

నరసరావుపేట, జూలై 4

ఇటీవల జరిగిన వార్షిక సమావేశంలో నవ్యకళా వాహినివారు 1975-76 వ సంవత్సరమునకు తమ నూతన కార్యవర్గమును ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. వారు గౌరవాధ్యక్షులుగా డాక్టరు బొప్పన పూర్ణచంద్రరావు - అధ్యక్షులుగా శ్రీ అగస్త్యరాజు రాధాకృష్ణమూర్తి కార్యదర్శిగా శ్రీ మద్దూరి లక్ష్మీనరసింహం సంయుక్త కార్యదర్శిగా శ్రీ ఎ. యస్. ఆర్. అవధాని కోశాధికారిగా శ్రీ వి. రాధాకృష్ణ ఇదితర కార్యవర్గ సభ్యులు ఎన్నుకొనబడిరి. భవిష్యత్ కార్యక్రమం గురించి చర్చించి రూపొందించిరి.

రైల్వే ఎంప్లాయీస్ కోఆపరేటివ్ స్టోర్సు ఎన్నికలు

విజయవాడ, జూలై 7

దక్షిణమధ్య రైల్వే ఎంప్లాయీస్ కన్స్యూమర్స్ కోఆపరేటివ్ స్టోర్సు లిమిటెడ్ జనరల్ బాడీ యిటీవల సమావేశమై నూతన మేనేజింగ్ కమిటీని ఎన్నుకొన్నది.

అధ్యక్షులుగా శ్రీ కె. డార్లిన్ సుందరరావు, కార్యదర్శిగా శ్రీ బి. ఉమామహేశ్వరరావు, సహాయ కార్యదర్శిగా శ్రీ ఎస్. సాంబరావు, డైరక్టర్లుగా శ్రీ వి. సత్యనారాయణ, శ్రీ కె. జగన్నాథరాయుడు, శ్రీ ఇ. నాగభూషణరావు, శ్రీ డి. సత్యనారాయణమూర్తి ఎన్నికయ్యారు.

యు.జి.సి. వేతనాల అమలుకు విజ్ఞప్తి

శ్రీ రాజగోపాలరావు హర్షం

విజయవాడ, జూలై 6

కాలేజీ, యూనివర్సిటీ అధ్యాపకులకు యు.జి.సి. వేతనాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని అర్థిస్తూ ఆంధ్రప్రదేశ్‌లోని మూడు విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులు చేసిన నిర్ణయానికి హర్షాన్ని తెలియచేస్తూ ఆంధ్రా యూనివర్సిటీ సెనేట్ సభ్యుడు, శ్రీ వెంకటేశ్వరా, ఆంధ్ర విశ్వవిద్యాలయాల అనుబంధ కళాశాలల అధ్యాపకసంఘ కార్యదర్శి శ్రీ యార్లగడ్డ రాజగోపాలరావు ఒక ప్రకటన చేశారు.

అనుబంధ కళాశాలల్లో యాజమాన్యాల డిమాన్‌స్ట్రేటర్, ట్యూటర్ పదవులు రద్దు చేయడానికి ముగ్గురు వైస్ ఛాన్సలర్లు అంగీకరించినందుకు వారిని శ్రీ రాజగోపాలరావు అభినందించారు. ఈ పదవుల రద్దు 1971 మార్చిలోనే ఆంధ్ర యూనివర్సిటీ సెనేట్ ఏకగ్రీవంగా ఆమోదించింది కాని. దాని అమలు జరపలేదు. తీసుకోలేదని, కనీసం ఆ పదవులలోకి క్రొత్తవారిని ఏ కాలేజీలోను కూడా చేర్చరాదని ఏదో వృత్తరూపంగాని చేయలేదని వారు విచారాన్ని వ్యక్తం చేశారు. కాగా ఆంధ్ర యూనివర్సిటీ క్యాంపస్ కాలేజీలో అటువంటి పదవులను రద్దు చేయాలని ఆయన కోరారు.



నీకు నాకు బంధమేమో ఎరుగరయ్యా!
నిన్ను నన్ను వేరు చేసేదెవ్వరయ్యా!!
ఎవరూ వేరు చెయ్యలేని అనుబంధం ఏది?
కుటుంబంలో తుఫాన్ రేపిన వీరిద్దరి అనుబంధం ఏమిటో మీరే చూడండి!
అమ్మాయిల శపథం

ఈ రోజే ప్రారంభం!

జనతా ఎమ్యూజ్‌మెంట్ పార్కు

భవానీపురం - (గట్టు వెనుక)

ప్రతిరోజు 2 ఆటలు మ్యూజికల్ డాన్సు
మొదటి ఆట గం. 8-30 నుండి 10 గం.
రెండవ ఆట గం. 11-00 ,, 12-30 గం.

రేట్లు:		
	మొదటి తరగతి	రు. 1-00
	రెండవ తరగతి	రు. 0-50

డాన్స్ టిక్కెట్లపై రెండు ఆటలను కలిపి ఉచిత బహుమతి ఇవ్వబడును

మొదటి బహుమతి	రెండవ బహుమతి	మూడవ బహుమతి
స్టీలు బిందె	స్టీలు ప్లేటు	సీలు గ్లాసు

ప్రయిజు వచ్చినవారు మరునటి రోజున పొందవచ్చును

12-7-75 శ్రీ కృష్ణ తులాభారం

శ్రీకృష్ణ : శ్రీమతి పీసపాటి సత్యవతి
నారదుడు : ,, టి కనకం (సినీతార)
సత్యభామ : ,, సహీదా ,,

19-7-75 చింతామణి

బిల్వమంగళ : శ్రీమతి అబ్బూరి కమలాదేవి
భవానీ శంకర్ : ,, టి. కనకం (సినీతార)
చింతామణి : ,, సహీదా ,, తదితరులు

ప్రపంచం మొత్తంలో..........
కంటికి నిండుగా కనిపించే మంచుతో కప్పబడిన పర్వతశ్రేణి పంక్తులు,
అందాల సరస్సులు, ఆ సరస్సుల అందాలను ఇనుమడింపచేసే పడవ ఇళ్ళు మనసుకు ఆహ్లాదం కలిగిస్తూ రంగు రంగుల పూలతో విలసిల్లే సుందర ఉద్యానవనాలు కాశ్మీర్‌లో ఉన్నాయి. ఇవన్నీ అంతకంటే అందంగా చీకటి వెలుగులు చిత్రంలో చూడండి!

మధురమైన సంగీతానికి, సరసశృంగారగీతాలకు తెలుగు చిత్రాలకు పెట్టిందిపేరు. ఇవన్నీ అన్నిటికన్నా మిన్నగా ఉన్న చిత్రం! చీకటి వెలుగులు

కంటికి ఇంపు కలిగించే వింత వింత రంగులతో మనసుల్ని ఆనందడోలికల్లో ఊగిసలాడించే మనోహరదృశ్యాలు ప్రకృతి మనకు ప్రసాదించింది. ఇవన్నీ అంతకన్నా మిన్నగా చీకటి వెలుగులు రంగుల చిత్రంలో చూడండి!

జూలై 11 విడుదల! ఉదయం ఆటతో!
రంజిత్ మూవీస్
చీకటి వెలుగులు
ఈస్ట్‌మన్ కలర్
కథ-దర్శకత్వం: కె.ఎస్.ప్రకాశరావు
నిర్మాత: కొమ్మూరి రంజిత్‌కుమార్
లక్ష్మీ ఫిలింస్ రిలీజ్

---

* కట్టుకున్న భర్త గౌరవం కోసం కన్నతండ్రిని ఆస్తిని వదులుకున్న కూతురుగా....
* తప్పు చేసిన భర్తను ఎదిరించి మంచిమార్గంలో నడిపిన ఇల్లాలుగా....
* భర్త దూరమైనా ధైర్యంగా నిలబడి పిల్లలను మంచిముత్యాలుగా పెంచిన తల్లిగా....
* సంసారంలో మహిళా స్వాతంత్ర్యాన్ని నిలిపిన ఆదర్శస్త్రీమూర్తిగాథ!

7 వ వారం

అనితా ప్రొడక్షన్స్

సంసారం

ఈస్ట్‌మన్ కలర్

నిర్మాత-దర్శకుడు: తాతినేని ప్రకాశరావు

ఆప్తుతారకరామ
సైజం: శ్రీతారకరామ
కిడెడ్: నవభారత్

THARAKARAMA

విశాలాంధ్ర విజ్ఞానసమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ : టి. వెంకటేశ్వరరావు: ఎడిటర్ : సి. రాఘవాచారి, ముద్రణ : స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ-520004 1138/57